


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అనంతపురం
శ్రీ సత్యసాయి

శుక్రవారం, 30 జనవరి 2026

పేజీలు 18


**అవినీతి.. అక్రమాలు.. నిర్లక్ష్యం.. కేరాఫ్ అనంత నగరపాలక సంస్థ**

టేబుల్ ప్రాఫిట్ ఉంటే తప్ప కదలని కాంట్రాక్టర్ల ఫైల్స్...

పనుల నిర్వహణపై కనీస పర్యవేక్షణ చేయని ఎస్ ఈ..

దొంగ సర్టిఫికెట్ల మయమైన మెప్మా..

# నారాయణ.. ఇటు చూడవా?




‘స్వప్రయోజనాల కోసం సంస్థ ఆదాయానికి గండి కొడుతున్న టౌన్ ప్లానింగ్..’

అనంతపురం కార్పొరేషన్ మేజర్ న్యూస్

అవినీతి... అక్రమాలు.. నిర్లక్ష్యం.. కేరాఫ్ గా అనంత నగరపాలక సంస్థ ఖ్యాతికెక్కింది. ఔను.. ఇది నిష్ఠూర సత్యం. వేలకు వేలు వేతనాలు తీసుకునే నగరపాలక సంస్థ ఉన్నతాధికారులు అత్యాశతో అక్రమ మార్గం పడుతున్నారు. ఈ కార్యాలయంలో ఏ పని జరగాలన్న కాసులు కురవాల్సిందే.. చేతులు తడపాల్సిందే. పత్రికలు.. మీడియా ఆధారాలతో కోడై కూస్తున్నా.. నవ్విపోదురు గాక మాకేంటి సిగ్గు అన్నట్టుగా ఉంది ఇక్కడి అధికారుల వ్యవహారం.

04



**తిరుమల కల్తీ లడ్డు దోషులను**

# కఠినంగా శిక్షించాలి

**మీడియా సమావేశంలో ఎమ్మెల్యే కాలవ**

రాయదుర్గం, మేజర్ న్యూస్: ప్రపంచ వ్యాప్తంగా అత్యంత ప్రాముఖ్యత కలిగిన తిరుమల లడ్డును కల్తీ చేసి, కోట్లాది మంది భక్తుల మనోభావాలను దెబ్బతీసిన వైసీపీ దొంగలను కఠినంగా శిక్షించాలని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు డిమాండ్ చేశారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వేంకటేశ్వర స్వామి పవిత్రతను వైసీపీ ప్రభుత్వం భ్రష్టు పట్టించిందని ధ్వజమెత్తారు. స్వామి పాదాల చెంత వైసీపీ నాయకులు అనేక పాపాలకు ఒడిగట్టారని ఆరోపించారు. స్వామి పై భక్తి , విశ్వాసం లేని భూమన కరుణాకర్ రెడ్డి, వైవీ సుబ్బారెడ్డిలను చేర్మెన్లుగా నియమించి

మిగతా 2లో

**ఆరోగ్యమే మహాభాగ్యం..**

# డ్రైవర్ల కోసం ఉచిత వైద్య శిబిరం

అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే లక్ష్యంగా, డ్రైవర్ల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తూ జిల్లా పోలీసు యంత్రాంగం కీలక కార్యక్రమాన్ని నిర్వహించింది. రోడ్డు భద్రతా మిషన్‌లో భాగంగా ఆటో, ట్యాక్సీ, లారీ డ్రైవర్ల కోసం ఉచిత వైద్య శిబిరాన్ని జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లోని పోలీసు ఆసుపత్రి ప్రాంగణంలో ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో సుమారు 200 మంది డ్రైవర్లకు ఈసిజి,

02



**ఆరోగ్య సమస్యలున్నా**

# మూడు ప్రభుత్వ ఉద్యోగాలు!



**పట్టు విడవని విక్రమార్కుడిలా ప్రభుత్వ ఉద్యోగాలు సాధిస్తున్న కవి “రాజు”**

**ఉపాధ్యాయుడుగా... ఎంపీడీవోగా... ఇప్పుడేమో సబ్ రిజిస్ట్రార్‌గా ప్రభుత్వ పదవులు**

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** చిన్నప్పటి నుంచి ఆరోగ్యం సహకరించకపోయిన, కుటుంబ ఆర్థిక ఇబ్బందులు కళ్లారా చూసి బాగా చదువుకోవాలని పట్టదలతో చదివి, అంగవైకల్యం చదువుకోవడానికి అడ్డంకి కాదని, తన మేధ సంపత్తితో గ్రూప్ 2 పరీక్షల్లో సబ్ రిజిస్టర్ పోస్ట్‌కు అర్హత సాధించాడు. ఇంతకు ముందు గ్రూప్ వన్ ఫలితాలు ఎంపీడీవో ఉద్యోగం రావడం జరిగిందని, కొన్ని సమస్యల వల్ల ఉద్యోగానికి పోలేకపోయాడని, మొదటి ఉపాధ్యాయ ఉద్యోగంలోనే కొనసాగాడు. మొన్న గ్రూప్2 ఫలితాలలో విజయం సాధించి సబ్‌రిజిస్టర్ గా ఉద్యోగాన్ని సంపాదించాడు. ప్రభుత్వ ఉద్యోగాలు మూడు సంపాదించడంతో గ్రామ ప్రజలు పలువురు సంతోషం వ్యక్తపరిచారు. బెలుగుప్ప గ్రామానికి చెందిన కెవి శ్రీనివాసు లు, కెవి సుధమ్మ భార్యాభర్తలకు ఇద్దరు సంతానం, మొదటి సంతానం కుమారుడు కవి రాజు ఇతని


మిగతా 4లో

**ఆసుపత్రిలో డ్రైవర్‌పై**

# సెక్యూరిటీ సిబ్బంది దౌర్జన్యం

**నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో అత్యంత దారుణమైన ఘటన చోటుచేసుకుంది. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న సెక్యూరిటీ సిబ్బంది తన కుటుంబ సభ్యులతో కలిసి ఏపీఎంఎస్ఐడిసి వాహనానికి సంబంధించిన డ్రైవర్ హరీష్ పై విచక్షణారహితంగా రాళ్లతో దాడి చేసి గాయపరిచిన ఘటన పెద్ద ఎత్తున దుమారం రేపింది.**

- కుటుంబ సభ్యులతో కలిసి విచక్షణారహితంగా దాడి
- రోజురోజుకు పెరిగిపోతున్న సెక్యూరిటీ సిబ్బంది ఆగడాలు
- సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో ప్రియుడి మోజులో ప్రియురాలు ఘటన మరువకముందే
- ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో మరో ఘటన
- చోద్యం చూస్తున్న ఉన్నతాధికారులు



**అనంతపురం, మేజర్ న్యూస్:** చిన్నపాటి విషయానికి సంబంధించి ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో సెక్యూరిటీ సిబ్బంది డ్రైవర్ మధ్య వాగ్ వివాదం చోటుచేసుకుంది. దీంతో అక్కడ ఉన్న తోటి సెక్యూరిటీ సిబ్బంది వారి ఇద్దరినీ అక్కడి నుంచి పంపించారు. అనంతరం సెక్యూరిటీ సిబ్బంది తన కుటుంబ సభ్యులను ఫోన్ ద్వారా సమాచారం అందించి ఆసుపత్రి వెనుక భాగంలో డ్రగ్ స్టోర్ వద్ద ఆసుపత్రికి చేరిన మందులను అన్లోడ్ చేస్తుండగా ఒక్కసారిగా అతనిపై విచక్షణారహితంగా రాళ్లతో దాడికి పాల్పడ్డారు. దీంతో తీవ్ర రక్తపు గాయాలైన అతనిని అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని అత్యవసర వైద్య విభాగానికి చేర్చారు. ఇతరులు ఎంత వారించినా వినకుండా అతనిపై వారు ముగ్గురు కలిసి విచక్షణారహితంగా దాడికి పాల్పడ్డారు. దీంతో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో గందరగోళమైన పరిస్థితి నెలకొంది. అనంతరం అక్కడికి చేరుకున్న టూ టౌన్ పోలీసులు

మిగతా 2లో

## సర్వసభ్య సమావేశంను జయప్రదం చేయండి..
### ఎంపీడీవో జయరాములు



గుమ్మగట్ట,మేజర్ న్యూస్: గుమ్మగట్ట మండల కేంద్రం లోని ప్రజా పరిషత్ కార్యాలయంలో శనివారం జరిగే సర్వసభ్య సమావేశానికి ప్రజా ప్రతినిధులు అధికారులు హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీవో జయరాములు తెలిపారు. మండలంలోని ఎంపీటీసీలు సర్పంచులు కోఆప్షన్స్ మెంబర్లు వివిధ శాఖల అధికారులు హాజరై సమావేశంలో ఎదురయ్యే సమస్యలకు పరిష్కారం చూపించే దిశగా బాధ్యత వహించాలని ఆయన తెలిపారు. ఆయా శాఖ అధికారులు సకాలంలో హాజరై తమ విధి బాధ్యతలను చేపట్టాలని హెచ్చరించారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను సర్వసభ్య సమావేశంలో వెల్లడించాలని సంబంధించిన అధికారులు ప్రజలకు ఎదురయ్యే సమస్యలపై పరిష్కరించేందుకు అధికారులు సమన్వయంతో బాధ్యత వహించాల్సిన ఉందని కోరారు.

## వేగం వద్దు.. ప్రాణం ముద్దు : సీఐ కౌలుట్లయ్య

నార్పల మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లా ఎస్పీ ఉత్తర్వుల మేరకు గురువారం స్థానిక బాలుర ఉన్నత పాఠశాల ఆట స్థలము యందు వాహనాల ప్రమాదాలపై సీఐ కౌలుట్లయ్య ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లకు మరియు వాహన చోదకులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా వాహన చోదకులకు పలు సూచనలతో పాటు జాగ్రత్తలను వివరించారు. మద్యం మత్తులో వాహనాలను నడపరాదని, మత్తులో డ్రైవింగ్ చేస్తే ప్రమాదాలు జరిగే అవకాశం చాలా ఎక్కువగా ఉంటుందని, ముఖ్యంగా డ్రైవింగ్ చేసేటప్పుడు మన మీద ఒక కుటుంబం ఆధారపడి ఉంటుందనేది గుర్తు పెట్టుకుని జాగ్రత్తగా డ్రైవింగ్ చేయాలని సూచించారు. మోటారు వాహనాల చోదకులు తప్పనిసరిగా హెల్మెట్ ను పెట్టుకొని డ్రైవింగ్ చేయాలని, నాలుగు చక్రాల వాహనాలను డ్రైవింగ్ చేసే చోదకులు తప్పనిసరిగా సీటు బెల్ట్ ధరించాలని, వాహనాలను అతి వేగంగా నడపరాదనీ డ్రైవర్లకు సీఐ సూచించారు. రోడ్డు ప్రమాదాలను నివారించడం



కోసమే ఇలాంటి కార్యక్రమాలను చేపడుతున్నామని తెలిపారు. ప్రతి ఒక్క వాహన చోదకుడు రోడ్డు నీ అమ్మ నిబంధనలను తప్పనిసరిగా పాటిస్తూ ప్రాణాలను కాపాడుకోవాలని సూచించారు. ఏ డ్రైవరు కూడా ట్రాఫిక్ ఆంక్షలను ఉల్లంఘించరాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐ కౌలుట్లయ్య, మండల ఏఎస్ఐ భీమ్లా నాయక్, హెడ్ కానిస్టేబుల్ చలపతి, పోలీసులు అనీల్ కుమార్, అమర్, ఆటో డ్రైవర్లు, మోటారు సైకిళ్ల వాహన చోదకులు తదితరులు పాల్గొన్నారు.

## తిరుమల కల్తీ లడ్డు దోషులను కఠినంగా శిక్షించాలి

▸▸ మొదటి పేజీ తరువాయి

వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సామాన్యుల భక్తి భావాలను తీవ్రంగా గాయపరిచారని విమర్శించారు. 1.61 లక్షల కిలోల నెయ్యి సరఫరా కాగా, అందులో 60 లక్షల కిలోలు కల్తీ జరిగినట్లు సిట్ స్పష్టం చేసిందన్నారు. అందులో దాదాపు 20 కోట్ల లడ్డూలు తయారైనట్లు ఓ అంచనా అన్నారు. కల్తీ నెయ్యితో నాసిరకం, తక్కువ తూకం లడ్డూలను తయారు చేయించినట్లు ధర్మాప్ప సంస్థ విచారణలో తేలిందన్నారు. ఇన్ని విషయాలు బహిర్గతం అయినా జగన్ పార్టీ నేతలు ఇంకా బుకాయిస్తుండడం సిగ్గుచేటన్నారు. కల్తీ వ్యవహారాన్ని నిఘా సంస్థ నిగ్గు తెల్చినా, ఏ తప్పు జరగలేదన్నట్లు వారు సమర్థించుకోవడం సిగ్గుచేటన్నారు. రూ.12.55 కోట్లు హవాలా రూపంలో వైసీపీ పెద్దలకు అందాయని సిట్ నివేదిక పేర్కొనిందని తెలిపారు. కావున వైసీపీ దోషులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాయదుర్గం మండలకన్వీనర్ కురుబహనుమంతు పాల్గొన్నారు.

## సమాజ సేవలో సిఐ రామసుబ్బయ్య




పెద్దవడుగూరు మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన పెద్దవడుగూరులో గురువారం ఖాకీ దుస్తులు పంపిణీ చేసి పోలీసులు మరోసారి తమ గొప్ప మనసును చాటుకున్నారు. రహదారి భద్రత వారోత్సవాల సందర్భంగా సిఐ రామసుబ్బయ్య ఆటో డ్రైవర్లకు ఖాకీ దుస్తులను అందజేసి రహదారి భద్రత పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ రామసుబ్బయ్య మాట్లాడుతూ ఆటో డ్రైవర్ల అందరూ పరిమితి మించి ప్రయాణికులను ఎక్కించుకోకుండా రహదారి నిబంధనలను పాటిస్తూ ప్రమాదాల నివారణకు సహకరించాలని ప్రమాదాలకు ముఖ్య కారణం అతివేగం మద్యం సేవించి వాహనం నడపడం మొబైల్ ఫోన్ వినియోగం వీటిని ఆటో డ్రైవర్లు పూర్తిగా పాటించాలని రహదారి భద్రత బాధ్యతగా భావించకుండా కర్తవ్యం గా భావిస్తేనే ప్రమాదాలు నివారించగలమని ఇందుకు ప్రతి ఒక్కరు సహకరిస్తేనే ప్రమాదాల నివారణ సాధ్యమని పేర్కొన్నారు ఈ కార్యక్రమానికి మండల ఆటో డ్రైవర్లు పెద్ద ఎత్తున తరలివచ్చారు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతకు ఆరోగ్యమే పునాది.. డ్రైవర్ల కోసం ఉచిత వైద్య శిబిరం

▸▸ మొదటి పేజీ తరువాయి

గుండె పరీక్ష లు, కంటి పరీక్షలు, పంటి పరీక్షలు నిర్వహించారు. పరీక్షల అనంతరం ప్రతి డ్రైవర్‌కు అవసరమైన వైద్య సూచనలు అందించి, ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. డ్రైవర్లు ఆరోగ్యంగా ఉంటేనే రోడ్డు ప్రమాదాలు తగ్గుతాయని పోలీసులు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం, మొబైల్ ఫోన్ వినియోగం రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణాలని హెచ్చరించారు. ట్రాఫిక్ నిబంధనలు జరిమానాల కోసం కాదని, ప్రాణాలను కాపాడేందుకే రూపొందించబడినవని వివరించారు. రోడ్డు భద్రత ఒక బాధ్యత కాదని, ప్రతి ఒక్కరి కర్తవ్యం అని తెలిపారు. శిబిరంలో భాగంగా డ్రైవర్లకు ఖాకీ దుస్తులు పంపిణీ చేసి, రోడ్డు భద్రతపై అవగాహన కల్పించే పోస్టర్లు, స్టిక్కర్లు ఆవిష్కరించారు. ఆటో వాహనాలపై రోడ్డు భద్రతా సందేశాలతో కూడిన స్టిక్కర్లు అతికించారు. ఈ కార్యక్రమానికి ఆటో డ్రైవర్ల నుంచి అనూహ్య స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో ట్రైనీ పోలీసు అధికారి అశ్విని మణిదీప్, అదనపు ఎస్పీ ఇలియాస్ బాషా, అనంతపురం డీఎస్పీ శ్రీనివాసరావు, సీఐలు వెంకటేష్ నాయక్, జాకీర్, వెంకటేశ్వర్లు, శ్రీకాంత్, రాజేంద్రనాథ్ యాదవ్, శేఖర్, జయపాల్ రెడ్డి, శేషగిరి, ఎస్సైలు త్రిలోక్ నాథ్, లక్ష్మీనారాయణ, పోలీసు ఆసుపత్రి వైద్యులు కౌసర్ బేగం, నవీన ఆసుపత్రి వైద్యులు ఆదిశేషు, షేక్ చాందిని, ఇర్ఫాన్, మేనేజర్ ఆరిఫ్, కీర్తి మెడికల్ స్టోర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అరుణాచలేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



బొమ్మనహాల్, మేజర్ న్యూస్ : రాయదుర్గం శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు కుమారుడు కాలువ భరత్ కుమారుడైన కాలువ టకేష్ శ్రీనివాస్ పుట్టినరోజు సందర్భంగా అరుణాచలంలోని దేవాలయంలో పేరు మీద అర్చన పూజలు చేయించినట్లు గోవిందవాడ ఐ టిడిపి నాయకుడు కుమార్ తెలిపారు.

## ఆసుపత్రిలో డ్రైవర్‌పై సెక్యూరిటీ సిబ్బంది దౌర్జన్యం

▸▸ మొదటి పేజీ తరువాయి

అతనిని టూ టౌన్ పోలీస్ స్టేషన్ కు తరలించారు.

**రోజురోజుకు మితిమీరిపోతున్న ఆగడాలు**

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి తో పాటుగా సూపర్ స్పెషాలిటీలో విధులు నిర్వహిస్తున్న సెక్యూరిటీ సిబ్బంది ఆగడాలు రోజురోజుకు మితిమీరిపోతున్నాయి. ఇటీవల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో ఓ మహిళా సెక్యూరిటీ కోసం బయటి వ్యక్తి వచ్చి ఏకంగా ఆసుపత్రి ప్రాంగణంలోని కంప్యూటర్ ధ్వంసం చేశారు. ఆ ఘటన మరువకముందే ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని డ్రైవర్ పై విచక్షణ రహితంగా దాడికి పాల్పడిన ఘటన చోటు చేసుకోవడంతో వారి ఆగడాలు రోజురోజుకు మితిమీరిపోతున్నాయని తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గతంలోనూ ఇలాంటి ఘటనలు చోటు చేసుకుంటున్న అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు.

**చోద్యం చూస్తున్న ఉన్నతాధికారులు :** ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో రోజుకు ఒక ఘటన చోటు చేసుకుంటున్న నేపథ్యంలో ఎప్పటికప్పుడు వారిపై చర్యలు తీసుకోవాల్సిన అధికార యంత్రాంగం తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నారు. వారికి ప్రోటోకాల్ అందించడమే వీరి ప్రధాన లక్ష్యంగా వీరు విధులు నిర్వహించకుండా కేవలం నామమాత్రపు వ్యవహారంతో ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని అనేక ఆరోపణలు వినిపిస్తున్నాయి. వీరిలో ఆర్ ఎం ఓ కు ఎలాంటి ప్రోటోకాల్ లేకపోయినా ఆమెకు జెడ్ ప్లస్ కేటగిరి తో ప్రోటోకాల్ అందిస్తూ లేని నిబంధనలను సృష్టిస్తూ ఇక్కడికి వచ్చే రోగులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఆమె కూడా వారికి వత్తాసు పలుకుతూ వారు చేస్తున్న దౌర్భాగ్యమైన పనులకు ఆమె అండగా నిలుస్తోందని తీవ్రమైన విమర్శలు వెలువెత్తుతున్నాయి. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని దౌర్భాగ్యమైన పనులకు ఇక్కడి ఉన్నతాధికారులే ప్రధాన కారణం అని విమర్శిస్తున్నారు.

## ఎంపీడీఓ కార్యాలయం వద్ద అభివృద్ధి పనులను పరిశీలించిన అధికారులు



శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం చుట్టూ యువ కాంట్రాక్టర్ దండు సతీష్ చేపడుతున్న ప్రహరీ గోడ నిర్మాణం,చుట్టూ సీసీ రోడ్డు అలకడం వంటి పనులను ఎంపీడీఓ భాస్కర్ ,డీఈ కృష్ణజ్యోతి,ఏఈ నాగభూషణ రెడ్డి ఆధ్వర్యంలో పనులను పరిశీలించడం జరిగింది.ఈ సందర్భంగా పనులను చకచకా పూర్తి చేయడంతో పాటు అనతి కాలంలోనే మంచి కాంట్రాక్టర్ గా పేరు తెచ్చుకుంటున్న దండు సతీష్ ని వారు అభినందించడం జరిగింది. ఇలాగే మంచి కాంట్రాక్టు పనులు చేస్తూ మంచి క్లాస్ 1 కాంట్రాక్టర్ ఎదగాలని దండు సతీష్ కు వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్స్పెక్టర్, టెక్నికల్ అసిస్టెంట్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల ఆధ్వర్యంలో డ్రైవర్లకు కంటి పరీక్షలు



కనేకల్లు, మేజర్ న్యూస్ : కనేకల్లు పోలీసుల ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లకు స్థానిక సచివాలయం నందు కంటి పరీక్షలు నిర్వహించారు. రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా ఆటో డ్రైవర్లకు కంటి చూపు కచ్చితంగా ఉంటేనే గమ్యాన్ని చేరుకోవచ్చని కంటిచూపు తక్కువైనచో ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున కంటి పరీక్షలు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ నాగ మధు మాట్లాడుతూ డ్రైవర్లు తప్పనిసరిగా లైసెన్సులు తీసుకోవాలని యూనిఫామ్ ధరించాలని సూచించారు. డ్రైవర్లు ఆటోలలో ప్యాసింజర్ లో గాని ఇతర సామాగ్రి గాని ఎక్కువ లోడ్ వేయకుండా చూసుకోవాలని సూచించారు. అలాగే ఇది చెప్పిన వాహనదారులు తప్పక హెల్మెట్ ధరించాలని తెలిపారు.

## జగన్‌రెడ్డి గ్యాంగ్ చివరకు
## తిరుమల లడ్డూను కూడా వదల్లేదు!!

**లడ్డూ కల్తీ చేసి కోట్లాది మంది భక్తుల మనోభావాలు దెబ్బతీశారు!!**

**వైసీపీ నాయకులపై ఎమ్మెల్యే పరిటాల సునీత ఆగ్రహం..**

**తిరుమల దేవర ఆలయంలో ఆలయ శుద్ధి చేపట్టిన ఎమ్మెల్యే సునీత..**

రామగిరి మేజర్ న్యూస్: గత ఐదేళ్ల వైసీపీ పాలనలో జగన్ రెడ్డి అతని గ్యాంగ్ చివరకు తిరుమల లడ్డూని కూడా వదలకుండా కల్తీ చేసి కోట్లు గడించారని రాప్తాడు ఎమ్మెల్యే పరటాల సునీత ఆగ్రహం వ్యక్తం చేశారు. తిరుమల లడ్డూ కల్తీపై సిట్ సుప్రీం కోర్టుకు నివేదిక ఇచ్చిన నేపథ్యంలో ఆమె రామగిరి మండలం తిరుమల దేవర ఆలయంలో గురువారం ఆలయ శుద్ధి కార్యక్రమం చేపట్టారు. టీడీపీ నాయకులతో కలిసి ఆలయాన్ని శుద్ధి చేసిన అనంతర ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతపురం రూరల్ మండల పరిధిలో టీడీపీ నాయకులు కూడా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానికంగా ఉన్న నరిగమ్మ దేవాలయంలో ఆలయ శుద్ధి చేశారు. జగన్ రెడ్డికి ఇప్పటికైనా మంచి బుద్ధినివ్వాలని వారు అమ్మవారిని కోరుకున్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ గతంలో మేము ప్రతిపక్షంలో ఉన్నప్పుడే




తిరుపతిలో జరిగే కల్తీ లడ్డు వ్యవహారంపై అనుమానం వ్యక్తం చేశామని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చాక... సుప్రీం కోర్టు ఆధ్వర్యంలోని సిట్ దర్యాప్తు చేసి నిగ్గు తేల్చిందన్నారు. నెయ్యిలో కల్తీ జరిగిందని, ఆ కల్తీ నెయ్యితోనే స్వామివారికి ప్రసాదాలు తయారు చేశారని సిట్ ఇచ్చిన ఛార్జ్ షీట్ లో పేర్కొందన్నారు. అయినప్పటికీ లడ్డూ కల్తీ జరగలేదన్నట్టుగా వైసీపీ నాయకులు ప్రచారం చేసుకుంటున్నారన్నారు. అసలు ఆవులే లేకుండా 60లక్షల లీటర్లు ఎలా సరఫరా చేస్తారని నిలదీశారు. అవకాశం ఉంటే తల్లిపాలు కూడా కల్తీ చెయ్యగల దుర్మార్గులు వైసీపీ నాయకులన్నారు.?? నెయ్యి కల్తీ చేయలేదు, స్వామివారికి ద్రోహం చేయలేదని ప్రమాణం చేయగలరా అని ఎమ్మెల్యే సునీత సవాల్ విసిరారు. !! ఇప్పటికైనా ఆ వెంకటేశ్వరస్వామిని క్షమాపణ కోరి పాప విముక్తి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రామగిరి మండల టిడిపి సీనియర్ నాయకులు రామ్మూర్తి నాయుడు, శ్రీధర్ నాయుడు, చిత్తరంజన్, వడ్డే సుబ్బు, పేరూరు శ్రీనివాసులు తదితర టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైల్వే జీఎం నుండి ఉత్తమ ప్రతిభ పురస్కారాన్ని అందుకున్న టిఆర్ఎస్ఓ డిఇఇ..

**-మరో 4 పురస్కారాలు...03 సంయుక్త పురస్కారాలు..**

**-జోనల్ స్థాయి 70వ, వారోత్సవ వేడుకలు..**

గుంతకల్లు రైల్వే,మేజర్ న్యూస్: దక్షిణ మధ్య రైల్వే జోన్ లోనే అత్యుత్తమ ప్రతిభా సామర్థ్యాలను కనబరిచిన విభాగంగా గుంతకల్లు రైల్వే డివిజన్ లోని టిఆర్ ఎస్ ఓ ఆపరేషన్స్, విభాగం, గుంతకల్లు రన్నింగ్ రూమ్ పురస్కారాన్ని జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాత్సవ గుంతకల్లు డి ఆర్ ఎం సిఎస్ గుప్తా,టి ఆర్ ఎస్ ఓ డిఇఇ ఆర్ నాగేశ్వరరావులకు అందజేశారు. భారతీయ రైల్వే 70వ వారోత్సవాలను పురస్కరించుకుని గురువారం సికింద్రాబాద్ లోని బోయిగూడ రైల్ కళారంగ్ లో ఆనందోత్సాహాల నడుమ జరిగిన 2025 లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిబ్బందికి, విభాగాలకు జీఎం శ్రీవాత్సవ జోనల్ స్థాయి విశిష్ట్ రైల్ సేవ వ్యక్తిగత పురస్కారాలను, జోన్ పరిధిలో ఎంపికైన 36 జోనల్ ప్రతిభా షీల్డుల పురస్కారాలను విజేతలకు ప్రధానం చేశారు. వీరితోపాటు మరో 35 విభాగాలకు సంబంధించి జోనల్ స్థాయి ఉత్తమ ప్రతిభ పురస్కారాలను జీఎం శ్రీవాత్సవ ఆయా విభాగాలకు చెందిన సంబంధిత ఉన్నతాధికారులకు అందజేశారు. గుంతకల్లు డివిజన్ పరిధిలో కీలక



విభాగామైన టి ఆర్ ఎస్ ఎస్ ఓ తోపాటు డివిజన్ పరిధిలోని మొత్తం తొమ్మిది రన్నింగ్ రూములలో, గుంతకల్లు రన్నింగ్ రూమ్ జీ ఎం పురస్కారానికి ఎంపిక అయ్యింది. అదేవిధంగా ఉత్తమ సరుకు రవాణా షీల్డును, ఉత్తమ పాఠశాలగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే గల ఏకైక రైల్వే ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల, ఫిర్యాదుల పరిష్కార యంత్రాంగం షీల్డును, సెక్యూరిటీ విభాగం షీల్డులతోపాటు ఉత్తమ ట్రాక్ నిర్వహణ షీల్డును సికింద్రాబాద్,గుంతకల్లు డివిజన్లు షేరింగ్ పద్ధతిలో షీల్డును కైవసం చేసుకున్నాయి. మెకానికల్ విభాగానికి సంబంధించిన ఉత్తమ వర్క్ షాప్ షీల్డును తిరుపతిలోని క్యారేజీ రిపేర్ షాప్ (సి ఆర్ ఎస్) ఎంపికైంది. మొత్తం మీద జోన్ వ్యాప్తంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన డివిజన్లుగా హైదరాబాద్, గుంతకల్లు రైల్వే డివిజన్ లు సంయుక్తంగా ఎంపికైన విషయం " నేటి దినపత్రిక సూర్య" పాఠకులకు తెలిసిందే.

## ఉత్తమ అవార్డు గ్రహీతకు ఘన సన్మానం చేసిన ఎమ్మార్పీఎస్ నాయకులు

**ఆర్డీవో వసంత బాబు అంకితభావంతో పని చేస్తారు - ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి**



కళ్యాణదుర్గం రూరల్, మేజర్ న్యూస్ : ఉత్తమ అవార్డు గ్రహీత కళ్యాణదుర్గం డివిజన్ ఆర్డిఓ వసంత బాబుకు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుళ్లాయప్ప, చిన్ని కృష్ణయ్య, రఘు ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శి కుల్లాయప్ప మాట్లాడుతూ కళ్యాణదుర్గం ఆర్డీవో వసంత బాబు ప్రజలకు ప్రజా ప్రతినిధులకు, వారిదిగా ఉంటూ, అంకిత భావంతో తన వృత్తి పట్ల ప్రజలకు సేవలు అందించడంతో ప్రభుత్వం గుర్తించి ఉత్తమ అవార్డు ఇవ్వడం గర్వకారణమన్నారు. ప్రతి సోమవారం జిల్లా కలెక్టర్ ఆదేశాలను తూచా తప్పకుండా ఆర్డీవో వసంత్ బాబు గ్రీవెన్స్ డే ను నిర్వహించి, ఎన్నో సమస్యలతో వచ్చిన ప్రజలకు ప్రతి సమస్యను అధికారుల ద్వారా పరిష్కరించేందుకు ఆర్డిఓ వసంత బాబు కృషి చేశారని ఎమ్మార్పీఎస్ నాయకులు కొనియాడారు. అనంతరం ఆర్డీవో కార్యాలయంలో వసంత బాబుకు ఘన సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు.

## గ్రామీణులకు మెరుగైన వైద్య సేవలు అందించండి..

**ఉరవకొండ ఎంపీపీ వెలిగొండ నరసింహులు**



ఉరవకొండ, మేజర్ న్యూస్ : రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఉరవకొండ ఎంపీపీ వెలిగొండ నరసింహులు వైద్యులకు సూచించారు. గురువారం వైద్యాధికారి డాక్టర్ పావని ఆధ్వర్యంలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించగా ఎంపీపీ వెలిగొండ నరసింహులు అధ్యక్షత వహించారు. డాక్టర్ వెంకటేష్ నాయక్ అజెండాలోని అంశాలను సమావేశానికి చదివి వినిపించగా సభ్యులు వాటిని ఏకగ్రీవంగా ఆమోదించారు. డిప్యూటీ ఎంపీడీవో సతీష్ కుమార్ మాట్లాడుతూ రోగుల పట్ల ఎలాంటి నిర్లక్ష్యం ప్రదర్శించకుండా వారికి మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించారు. వైద్యులు, వైద్య ఆరోగ్య సిబ్బంది మాట్లాడుతూ శిథిలావస్థలో ఉన్న ప్రస్తుత ఆసుపత్రి భవనంలో రోగులకు వైద్య సేవలు అందించడం ఇబ్బందిగా ఉందని గుర్తు చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పాముల బెడద అధికమైందని, దీంతో వైద్య ఆరోగ్య సిబ్బంది తీవ్రమైన భయాందోళన వ్యక్తం చేస్తున్నట్లు వాపోయారు. నూతన ఆసుపత్రి భవనంలో ప్రహరీతోపాటు కొద్దిపాటి పెండింగ్ పనులు నిలిచిపోయాయని, వాటిని పూర్తిచేసి నూతన భవనం అందుబాటులోకి తెచ్చేందుకు రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ చొరవ చూపాలని విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ నూతన ఆసుపత్రి భవనాన్ని ప్రారంభించేందుకు సత్వర చర్యలు చేపట్టాలని గ్రామ సర్పంచ్ శివమ్మ సమావేశం దృష్టికి తీసుకొచ్చారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ నాగ రంగయ్య, సూపర్వైజర్లు శేఖర్, స్వర్ణలత, ఆరోగ్య సిబ్బంది ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## గంజికుంట శ్రీ ముది మల్లేశ్వర స్వామి దేవాలయంలో భీష్మ ఏకాదశి పూజలు



వజ్రకరూరు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని గంజికుంట గ్రామంలో వెలిసిన శ్రీ ముదిమల్లేశ్వర స్వామి దేవాలయంలో గురువారం భీష్మ ఏకాదశి పూజలు ఘనంగా నిర్వహించారు. వరాల విజయ భాస్కర్ రెడ్డి శివదీక్షను స్వీకరించి 31సంవత్స రాలు పూర్తయిన సందర్భంగా శివాలయంలో అభిషేకాలు, ప్రవచన కార్యక్రమాలు జరిపారు. ఉదయాన్నే ఆలయ అర్చకులు మహంతయ్య స్వామి శ్రీ ముదిమల్లేశ్వర స్వామి మూలవిరాట్ కు రుద్రాభిషేకం, ఆకు పూజ, అష్టోత్తర శతనామావళి విశిష్ట పూజలు నిర్వహించారు. అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉరవకొండ గవి మఠం ఉత్తరాధికారి శ్రీ డాక్టర్ కరిబసవ రాజేంద్ర స్వామి, శాంతా నందా ఆశ్రమం శ్రీ గురుదేవానంద స్వామి, కొక్కర చేడు మఠం శరణమ్మ అవ్వ హాజరై భక్తులను ఉద్దేశించి ప్రసంగించారు. ఉత్తరాధికారి డాక్టర్ కరిబసవ రాజేంద్ర స్వామి మాట్లాడుతూ మాఘ మాసంలో భగవంతుని చేరుకునే మార్గాలు, శివపురాణం గురించి క్లుప్తంగా వివరించారు. సనాతన ధర్మాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి హిందువులపై ఉందన్నారు. ప్రతిరోజు భగవద్గీతను పారాయణం చేయాల న్నారు. అనంతరం మధ్యాహ్నం భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వరాల మల్లికార్జున రెడ్డి, వరాల నీలమ్మ, వరాల విజయ భాస్కర్ రెడ్డి, వరాల ద్రాక్షాయిని, స్థానికులు పాల్గొన్నారు.

## గ్రూప్ 2 ఉద్యోగం సాధించిన సోమేశ్వర్ కు సత్కారం

**మాజీ సర్పంచ్ బోధపాటి గోవిందప్ప ఆధ్వర్యంలో ఘన సన్మానం**



ఉరవకొండ, మేజర్ న్యూస్: ఇటీవల విడుదలైన గ్రూప్ 2 పరీక్షలో విజయం సాధించి ఇండియన్ రైల్వే శాఖలో ఉద్యోగం సాధించిన లత్తవరం సచివాలయం గ్రామ వెల్ఫేర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న సోమేశ్వర్ ను మాజీ సర్పంచ్ బోధపాటి గోవిందప్ప ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. మాజీ సర్పంచ్ బోధపాటి గోవిందప్ప సచివాలయ సిబ్బందితో కలిసి గ్రామ సచివాలయంలో వెల్ఫేర్ అసిస్టెంట్ సోమేశ్వర్ ను శాలువతో పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ మాట్లాడుతూ సోమేశ్వర్ కష్టపడి చదివి ఉద్యోగం సాధించడం గొప్ప విషయం అని కొనియాడారు. గ్రూప్ 2 ఉద్యోగానికి ఎంపికైన సోమేశ్వర్ మాట్లాడుతూ తన తల్లిదండ్రుల ప్రోత్సాహంతోనే తనకు అవకాశం దక్కిందని భావోద్వేగం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ వంకలపాటి మోహన్, మాజీ ఎంపీటీసీ ఈ చంద్రశేఖర్, పంచాయతీ అభివృద్ధి అధికారులు రాఘవేంద్ర, శోభన్ బాబు, ఆశీరు బాబు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : బెలుగుప్ప గ్రామంలో స్థానిక శ్రీ ఎర్రితాత దేవాలయ ఆవరణము నందు ఐసిడిఎస్, సిడిపిఓ డాక్టర్ ఎన్ శ్రీదేవి, ఐసిడిఎస్ సూపర్వైజర్ రమాదేవి ఆధ్వర్యంలో ఎంపీడీవో లక్ష్మీనారాయణ, డిప్యూటీ ఎంపీడీవో ఏకాంబరేశ్వరయ్య, ఏపీవో మురళీకృష్ణ, విఆర్ఓ ప్రదీప్ ముఖ్య అతిథులుగా పాల్గొని అంగన్వాడి కార్యకర్తలకు బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అధికారులు మాట్లాడుతూ వయసు తగ్గ బరువు, ఎత్తు లేని పిల్లలకు జిజిఎస్, ఎన్ఆర్సి అనంతపురంలో 14రోజుల పోషకాహారం పై అవగాహన కల్పించారు. అలాగే బాల్య వివాహాలు చేసుకోకూడదని బాల్య వివాహాలను అరికట్టాలని, బాల్యవివాహాలు పై అవగాహన కల్పించి, అంగన్వాడి కార్యకర్తలు చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

## పరిశుభ్రతపై హాస్టల్ పరిశీలన



బొమ్మనహాల్, మేజర్ న్యూస్ : బొమ్మనహాళ్ మండల కేంద్రంలో డా చల్లా శ్రీలక్ష్మి తన సిబ్బందితో కలిసి స్థానిక బొమ్మనహాల్ బీసీ హాస్టల్ నీ సందర్శించి హాస్టల్ పరిసరాల పరిశుభ్రతను, వంట గది శుభ్రతను, టాయిలెట్స్ పరిశుభ్రతను, నీటి పురిఫికేషన్ ను, వంట సామాగ్రిని పరిశీలించి వార్డెన్ కుళ్ళయి స్వామికి తగు సూచనలు, సలహాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మలేరియా అధికారి భీమా, ఏఎన్ఎం భాగ్యశ్రీ ఆశలు మధులత, రంగవేని, శివమ్మ పాల్గొన్నారు.

## హరినామ స్వరంతో పులకించిన ఆలయాలు



పెద్దవడుగూరు మేజర్ న్యూస్ మండల పరిధిలోని ప్రముఖ పురాతన వైష్ణవ ఆలయాల లో భీష్మ ఏకాదశి సందర్భంగా ప్రత్యేక పూజలతో పాటు స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి భగవద్గీత పారాయణం సహస్రనామా వళి అభిషేకాలు నిర్వహించారు. మాఘ మాసం శుక్లపక్క ఏకాదశి ఉత్తరాయన పుణ్య కాలమున వచ్చే భీష్మ ఏకాదశి పర్వదినాన్ని భక్తులు ఎంతో విశిష్టంగా భావించి పూజాది కార్యక్రమాల్లో పెద్ద ఎత్తున పాల్గొన్నారు ఈ సందర్భంగా మండల కేంద్రమైన పెద్దవడుగూరు చెన్నకేశవ ఆలయంలో స్వామివారికి తులసి అర్చన విష్ణు సహస్రార్చన తోపాటు పూల అలంకరణ కార్యక్రమం నిర్వహించారు హాజరైన భక్తులకు ఆలయ అర్చకులు జయరామరావు తీర్థప్రసాదారులు మహా మంగళహారతి నివేదన అందజేశారు. ఈ కార్యక్రమానికి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

## ఎన్టీఆర్ మార్గ్‌కు మోక్షం ఎప్పుడు..?

**అధికారుల నిర్లక్ష్యానికి మూల్యం చెల్లించుకుంటున్న బాధితులు...**

**మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ అయిన సమస్యను పరిష్కరిస్తారా..?**



ఎన్టీఆర్ మార్గ్

అనంతపురం కార్పొరేషన్ మేజర్ న్యూస్ : రోజురోజుకి విస్తరిస్తున్న అనంతనగరంలో ట్రాఫిక్ సమస్య జటిలంగా మారుతోంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఎన్టీఆర్ మార్గ్ ద్వారా ఆ సమస్యకు చెక్ పెట్టాలని భావించినప్పటికీ.. నగర పాలక సంస్థ అధికారుల నిర్లక్ష్యం వల్ల నగర ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎన్టీఆర్ మార్గ్ కు సంబంధించి ల్యాండ్ అక్విజేషన్ పూర్తయి ఆరు సంవత్సరాలు గడిచినా.. ఇంతవరకు నగరపాలక సంస్థ అధికారులు పరిహారం చెల్లించలేదు. ఫలితంగా బాధితులు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ రహదారి అనుభవంలోకి వస్తే ట్రాఫిక్ జామ్ సమస్యకు పరిష్కారం దొరుకుతుందని అందరూ భావిస్తున్నప్పటికీ.. నగరపాలక సంస్థ అధికారులు మాత్రం ఏదో ఆశిస్తున్నట్టుగా తెలుస్తోంది. ఇప్పటికైనా.. మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ ఎన్టీఆర్ మార్గ్ సమస్యకు పరిష్కారం చూపాలని పరిహారం కోసం ఎదురుచూస్తున్న బాధితులే కాదు.. అనంత వాసులు కూడా కోరుతున్నారు.


# నారాయణ.. ఇటు చూడవా..?



గుల్జార్ పేట్‌లో వేస్తున్న కాలువ, కల్వర్టు

▸▸ మొదటి పేజీ తరువాయి

## స్వప్రయోజనాల కోసం సంస్థ ఆదాయానికి గండి కొడుతున్న టౌన్ ప్లానింగ్ విభాగం..

దినదిన అభివృద్ధి చెందుతున్న అనంతపురం నగరంలో బహుళ అంతస్తుల భవనాల నిర్మాణం లెక్కకు మించి జరుగుతుంది. అయితే.. ఏ భవనానికి సరైన అనుమతులు ఉండవు. అయినా యదేచ్ఛగా నిర్మాణాలు సాగుతున్నాయి. నియమ నిబంధనలు ప్రకారం టౌన్ ప్లానింగ్ విభాగానికి కోట్లాది రూపాయల ఆదాయం చేకూర్చాల్సిన అధికారులు.. తమ స్వప్రయోజనాల కోసం సంస్థ ఆదాయానికే గండి కొడుతున్నారు. నగరంలోని అరవింద్ నగర్, కమలానగర్, సాయి నగర్, బళ్లారి బైపాస్ తదితర ప్రాంతాల్లోనే బహుళ అంతస్తుల భవనాల కు ఎలాంటి అనుమతులు లేవని నేటి దినపత్రిక సూర్య ఇప్పటికే పలు కథనాలు కూడా ప్రచురించింది.


ఏ సంఘంలో లేరని సంఘం సభ్యులు ఇచ్చిన లెటర్


EXPERIENCE CERTIFICATE

This is to Certified that Sri S.Rathnamma W/o S.Kistappa working as CLRP in our Ananthapuram Municipal Corporation in Ushodaya Mutuval Aided Co-Oprative saving and society LTD. Bhavani Nagar Ananthapuram from Dt:05-06-2014 to till today.


Project Director MEPMA Urban ANANTAPUR.

## దొంగ సర్టిఫికెట్ల మయమైన మెప్మా..

అనంతపురం నగర పాలక సంస్థ పరిధిలోని మెప్మా కార్యాలయం నిండా దొంగ సర్టిఫికెట్లతో కొలువులు తెచ్చుకున్న వారే అధికంగా ఉన్నారు. ఎలాంటి అనుభవం అర్హత లేకపోయినా.. సర్టిఫికెట్లను సృష్టించి, మెప్మా కార్యాలయం అడ్డాగా అవినీతి ని వ్యాపింపజేస్తున్నారు.

## పాపం అధికారులది.. మూల్యం కూటమి ప్రభుత్వానికా.. మంత్రి నారాయణ ఇటు చూడవా?

ఎవరి కర్మకు ఎవరు బాధ్యుడు అవుతారో తెలియనట్టుగా.. నగర పాలక సంస్థలో అవినీతికి అలవాటుపడ్డ కొందరు అధికారులు చేసే పాపానికి.. ప్రజాక్షేత్రంలో కూటమి ప్రభుత్వం మూల్యం చెల్లించుకునే దుస్థితి దాపరించింది. మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ అనంత నగర పాలక సంస్థకు క్యాన్సర్ల పట్టిపీడిస్తున్న అవినీతికి కఠిన చర్య అన్న వ్యాక్సిన్ వేయకపోతే ప్రజాక్షేత్రంలో నిజంగానే కూటమి ప్రభుత్వం మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందనడంలో సందేహమే లేదు.


CONTROLLING AUTHORITY

(If you are presently working in any office)

1. Certified that Sri/ Smt/ Ms. G. Vaijayanthi is presently working as ... (Contract / Out Sourcing) in this office from ...

2. It is certified that no Vigilance/ Disciplinary case is pending or contemplated or initiated Against the applicant. The integrity of the official is certified.

Date 18.04.2017

Name & signature of the Controlling Authority
Designation Project Director MEPMA-I.K.P-Urban ANANTAPUR

ఫేక్ ఎక్స్పీరియన్ సర్టిఫికెట్


## టేబుల్ ప్రాఫిట్ ఉంటే తప్ప కదలని కాంట్రాక్టర్ల ఫైల్స్..

నగర పాలక సంస్థ కార్యాలయంలో టేబుల్ ప్రాఫిట్ ఉంటే తప్ప కాంట్రాక్టర్ల ఫైల్స్ కదలడం లేదని పలువురు గుత్తేదారులు బాహటంగానే వాపోతున్నారు. అధిక వడ్డీలకు అప్పులు చేసి కాంట్రాక్టులు దక్కించుకొని పనులు పూర్తి చేసిన తర్వాత కూడా కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించేందుకు అధికారులు డైరెక్ట్ డీల్ కు దిగడం వారి బరితెగింపునకు తార్కాణం.




## పనుల నిర్వహణపై కనీస పర్యవేక్షణ చేయని ఎస్ఈ..

వైసిపి ప్రభుత్వం లో రహదారులు శిథిలావస్థకు చేరాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నగరంలో నూతన రహదారులు డ్రైనేజీల నిర్మాణానికి పచ్చ జెండా ఊపడంతో విస్తృతంగా ఈ పనులు జరుగుతున్నాయి. అయితే.. నగర పాలక సంస్థ సూపరింటెండెంట్ ఇంజనీర్ మాత్రం క్షేత్రస్థాయి పర్యవేక్షణ చేయకపోవడం గమనార్హం. కొంతమంది పలుకుబడి కలిగిన గుత్తేదారులు ఏం చెబితే అది వింటూ పనులు మందకోడిగా సాగుతున్న పట్టించుకోవడం లేదు. ముఖ్యంగా హౌసింగ్ బోర్డ్ రామ్ నగర్ ఫంక్షన్ హాల్ సమీపంలోని దాదాపు రెండు కిలోమీటర్ల రహదారి నిర్మాణానికి రోడ్డు చెక్కేసి, కుప్పలు కుప్పలుగా కంకర వేసి నెలలు గడుస్తోంది. నిత్యం వేలాదిమంది ఈ రహదారి మీదుగా రాకపోకలు సాగిస్తారు.. అయినప్పటికీ ఇక్కడ పనులు మాత్రం చేయడం లేదు. ఇదే విషయాన్ని ఎస్ ఈ దృష్టికి తీసుకెళ్తే.. కర్నూల్ లో తంతే ఇక్కడికి వచ్చి పడ్డ.. ఇక్కడ తంతే శ్రీకాకుళంలో పడతా.. ఇదంతా నాకు అవసరమా.. నగర ప్రజలు ఇబ్బంది పడతారని నేను ఇబ్బంది పడాలా.. అంటూ ఆయన ఇచ్చిన బాధ్యతారహిత సమాధానం దేనికి సంకేతం..?



EXPERIENCE CERTIFICATE

This is to Certified that Sri S.Rathnamma W/o S.Kistappa working as CLRP in our Ananthapuram Municipal Corporation in Ushodaya Mutuval Aided Co-Oprative saving and society LTD. Bhavani Nagar Ananthapuram from Dt:05-06-2014 to till today.

Project Director MEPMA Urban ANANTAPUR.

## ఏ రహదారి డ్రైనేజ్ చూసిన కనిపిస్తున్న ఇంజనీరింగ్ ప్రతిభ

అనంతనగరంలో కూటమి ప్రభుత్వంలో కొత్తగా నిర్మిస్తున్న ఏ రహదారి, డ్రైనేజీ చూసిన ఇంజనీరింగ్ ప్రతిభ స్పష్టంగా కనిపిస్తుంది. కాంట్రాక్టర్లకు డబ్బులు చేకూర్చేందుకో లేక వీరికి ఉన్న అవగాహన లోపమో తెలియదు కానీ.. క్లాక్ టవర్ సమీపంలో నిర్మిస్తున్న డ్రైనేజీ, శ్రీకంఠం సర్కిల్ జొన్న ఐరన్ మార్ట్ వద్ద నిర్మిస్తున్న కల్వర్టు ఇంజనీరింగ్ ప్రతిభకు, క్వాలిటీ కంట్రోలర్ నిబద్ధతకు ప్రతీకగా నిలుస్తున్నాయి.



## నెట్టికంటి ఆంజనేయ స్వామి హుండీ లెక్కింపు



గుంతకల్ అర్బన్, మేజర్ న్యూస్ : గుంతకల్ మండలంలోని కసాపురం నెట్టికంటి ఆంజనేయస్వామి ఆలయంలో గురువారం హుండీ లెక్కింపు జరిగింది. హుండీలు తెరిచి లెక్కింపు చేయగా, గడిచిన 51 రోజులకు గాను రూ.44,91,833/-లు, అన్నదాన శాల హుండీ ద్వారా రూ.1,46,732/-లు ఆదాయం వచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు. ఆదేవిధముగా రెండు గ్రాముల బంగారం, వెండి 0-450 గ్రాములు, విదేశ కరెన్సీ నేపాల్-1, యు ఎస్ ఏ డాలర్స్ 7, లిబియా దినామ్స్ 4(50) హుండీ ద్వారా వచ్చినట్లు పేర్కొన్నారు. ఇట్టి హుండీ లెక్కింపు కార్యక్రమంలో దేవస్థాన డిప్యూటీ కమీషనరు కార్యనిర్వాహణధికారి మేడేపల్లి విజయరాజు, ఆలయ అనువంశిక ధర్మకర్త శ్రీమతి కె. సుగుణమ్మ, ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ కె. రాఘవా చార్యులు, ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి ఓ. వెంకటేశ్వరుడు, పర్యవేక్షకులు బి.రామ్మోహన్ రావు, పి.వెంకటేసులు, ఆలయ సిబ్బంది, ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్, మండి బజార్ బ్రాంచ్ సిబ్బంది, గుంతకల్, పోలీసులు, గ్రామ ప్రజలు, హనుమాన్ సేవాసమతి, గుంతకల్, బాలాజి సేవా సమితి, కర్నూల్, శ్రీరామ సేవాసమితి, నంద్యాల, శ్రీ వీరభద్ర సేవాసమితి, బళ్లారి వారు ఈ హుండీ లెక్కింపు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించడమే ప్రభుత్వ లక్ష్యం

### పల్లెపల్లి రైతులతో ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు.

రాయదుర్గం రూరల్ మేజర్ న్యూస్: అంతరాలు, అవాంతరాలు లేని నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయడమే ప్రభుత్వ లక్ష్యమని స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు స్పష్టం చేశారు. రాయదుర్గం రూరల్ పరిధిలోని పల్లేపల్లి విద్యుత్ సబ్ స్టేషన్లో గురువారం 5 మెగావాట్ల సామర్థ్యం కలిగిన అదనపు ట్రాన్స్ఫార్మర్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అదనపు ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటుతో రాబోయే మూడేళ్ల వరకు ఈ ప్రాంతంలో అవసరమైన అదనపు విద్యుత్తు సర్వీసులు ఇచ్చుకోవడానికి అవకాశం ఏర్పడిందన్నారు. పల్లెపల్లి, మల్లాపురం ఫీడర్లను వేరు చేసినందున వ్యవసాయానికి, ఇంటికి ఎటువంటి ఇబ్బంది లేకుండా 3 ఫేజ్ విద్యుత్తు సరఫరా అవుతుందన్నారు. ముఖ్యంగా వ్యవసాయానికి ఉదయం పూట కరెంటు ఉండడంవల్ల రాత్రి వేళల్లో రైతులు ఇబ్బందులు పడాల్సిన అవసరం ఉండదన్నారు. ఆగిపోయిన సుమారు రూ.60కోట్ల విలువైన ఆర్డిఎస్ఎస్ పనులను పునః ప్రారంభించీ 40శాతం పూర్తి చేసామన్నారు. అదనపు ట్రాన్స్ఫార్మర్ల కోసం అసెంబ్లీలో ప్రస్తావించడంతో పాటు రాష్ట్ర ముఖ్యమంత్రి



చంద్రబాబు నాయుడు, విద్యుత్ శాఖ మంత్రి రవికుమార్, విద్యుత్ శాఖ ఉన్నతాధికారులను పలుమార్లు కలిసి వినతులు అందజేయడం జరిగిందన్నారు. తన అభ్యర్థన మేరకు గత ఏడాది రాయదుర్గం నియోజకవర్గానికి రెగ్యులర్ గా ఇచ్చే వాటితోపాటు 550 అదనపు ట్రాన్స్ఫార్మర్లు మంజూరు చేశానన్నారు. దాంతో డిసెంబర్ వరకు దరఖాస్తు చేసిన వారందరికీ వ్యవసాయ విద్యుత్ సర్వీసులు ఇచ్చామన్నారు. తాజాగా మరికొందరు రైతులు దరఖాస్తుచేసి వ్యవసాయ సర్వీసుల కోసం విన్నవిస్తున్నారని, ప్రాధాన్యత క్రమంలో ఇప్పించే ప్రయత్నం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కురుబ హనుమంతు, సదాశివ ,జనసేన మంజునాథ గౌడ్, పాటిల్ అజయ్, మల్లెషప్ప, రాజశేఖర్ రెడ్డి, వీరేశ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య సమస్యలున్నా మూడు ప్రభుత్వ ఉద్యోగాలు!

▸▸ మొదటి పేజీ తరువాయి

విద్యాభ్యాసం బెలుగుప్ప గ్రామంలోని శ్రీనివాస విద్యానికేతన్ పాఠశాలలో 1వ తరగతి నుండి 8వ తరగతి వరకు కరస్పాండెంట్ శ్రీనివాసులు ఉచితంగా చదువు చెప్పారని, అలాగే 9, 10వ తరగతిలో మండల టాపర్ గా రాణించడంతో స్వచ్ఛంద సంస్థ అయిన ఆర్డిటి అండగా నిలిచింది. కవి రాజకు నాలుగవ తరగతిలో ఎముకలతో కూడిన జబ్బు రావడంతో విద్యతో పాటు, వైద్యానికి ఆర్డిటి సహాయ సహకారాలు అందించింది. 2023లో డిఎస్పి రామచంద్ర సూచనలతో గ్రూప్ వన్ సాధించారు. ఇటీవల జరిగిన గ్రూప్-2 ఎగ్జామ్ కు లేబర్ అధికారి సత్యనారాయణ సూచనలు ఇవ్వడంతో గ్రూప్ టూ లో సబ్ రిజిస్టర్ గా ఎంపిక అయ్యాడు. ప్రస్తుతం అతను ఎస్జిటి ఉపాధ్యాయునిగా హనకన హాల్ గ్రామంలో విధులు నిర్వహిస్తూ, గ్రూప్ పరీక్షలకు రాత్రి పగలు కష్టపడి చది ఉద్యోగాలు సాధించడం జరిగింది. జోన్ 4, చిత్తూరు, కడప, అనంతపురం, కర్నూల్ లో 9 సబ్ రిజిస్టర్ పోస్టులు ఉండగా కవిరాజు కుసబ్ రిజిస్టర్ పోస్ట్ దక్కడం హర్షించదగ్గ విషయమని పలువురు అభినందించారు. ఆర్డిటి సంస్థ, తల్లితండ్రులు గ్రామస్థులకు ఎప్పుడు రుణపడి ఉంటానని, దృఢ సంకల్పంతో ముందుకు వెళితే దేన్నైనా





సంపాదించవచ్చునన్నారు. నేను నిరుపేద కుటుంబంలో వచ్చిన వ్యక్తిని కాబట్టి ప్రజలకు సేవ చేయడం నా ముందు ఉన్న ప్రథమ లక్ష్యం అన్నారు. నిద్రాహారాలు మాని ఎంతో కష్టపడి చదువుకున్నం దుకు ఫలితం దక్కిందని, సబ్ రిజిస్టర్ గా ఉద్యోగం రావడం నాకు సంతోషంగా ఉందని తన అభిప్రాయం వ్యక్తపరిచారు.

## నెయ్యి కల్తీపై సిట్ స్పష్టమైన నివేదిక ఇచ్చినా

# ఇంకా బుకాయిస్తారా..?

### వైసీపీ నాయకులపై ధర్మవరం తెదేపా ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ ఆగ్రహం

### విజయ చౌడేశ్వరిదేవి ఆలయ పుష్కర కుంభాబిషేక, మహా సంప్రోక్షణలో పాల్గొన్న శ్రీరామ్

శ్రీసత్యసాయిజిల్లాప్రతినిధి మేజర్ న్యూస్: కోట్లాది మంది ఆరాధ్య దైవమైన తిరుమల శ్రీ వెంకటేశ్వరస్వామి లడ్డూ కల్తీ జరిగిందని సిట్ నివేదిక ఇచ్చినా.. వైసీపీ నాయకులు ఇంకా బుకాయిస్తున్నారని ధర్మవరం నియోజకవర్గ తెదేపా ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ధర్మవరం పట్టణంలోని శివానగర్ లోని విజయ చౌడేశ్వరిదేవి ఆలయ పుష్కర కుంభాబిషేక, మహా సంప్రోక్షణ మహోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. నిర్వాహకులు, అర్చకులు శ్రీరామ్ కు ఘన స్వాగతం పలికారు. అనంతరం చౌడమ్మతల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు శ్రీరామ్ కు ప్రత్యేక ఆశీర్వచనాలు, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈసందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ తొగటవీర క్షత్రియులు, చేనేతల ఆరాధ్య దైవమైన చౌడమ్మ అమ్మవారి ఆశీస్సులు ధర్మవరం ప్రజలపై ఉండాలని ఆకాంక్షించారు. హిందూవుల పూజా కార్యక్రమాలు, ఆచార వ్యవహారాలు చాలా పవిత్రంగా ఉంటాయన్నారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో హిందువుల మనోభావాలు దెబ్బతినేలా అనేక చర్యలకు పాల్పడ్డారన్నారు. అందులో తిరుమల లడ్డూ కల్తీ అన్నది ప్రధానమైందన్నారు.



లడ్డూ కల్తీ జరిగిందని ఆ రోజు ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చెబితే వైసీపీ నాయకులు విమర్శలు చేశారన్నారు. ఇప్పుడు సిట్ అధికారులు అత్యంత పకడ్బందీగా విచారణ చేపట్టి సుమారు 60లక్షల లీటర్ల లడ్డూ కల్తీ జరిగిందని సుప్రీంకోర్టుకు నివేదిక ఇచ్చారన్నారు. ఈ నివేదిక వచ్చిన తర్వాత క్షమాపణ చెప్పాల్సిన వైసీపీ నాయకులు ఇంకా బుకాయిస్తున్నారని శ్రీరామ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏ మాత్రం పలుకుబడి లేని ఓ సామాన్య వ్యక్తి డెయిరీలను బెదిరించి కమిషన్ వసూలు చేసి.. నకిలీ నెయ్యి సరఫరా చేసినా దాన్ని ప్రసాదం వరకూ ఎలా పంపగలడన్నారు. అసలు ఆవులే లేని చోట నెయ్యి ఎలా వస్తుందని నిలదీశారు. వైసీపీ చేసిన ఈ పాపానికి తగిన శిక్ష తప్పదని శ్రీరామ్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ సీడ్స్, దూదేకుల రాష్ట్ర కార్పోరేషన్ డైరెక్టర్ కమతం కాటమయ్య, రాళ్లపల్లి షరీఫ్, పట్టణ చేనేత ప్రముఖులు టిడిపి నాయకులు సందా రాఘవ,గంగారపు రవి, ధనుంజయ నాయుడు ఇతరులు పాల్గొన్నారు.

## రూ .5 కోట్లతో విద్యుత్ లైన్ల పునరుద్ధరణకు భూమి పూజ



హిందూపురం మేజర్ న్యూస్:– స్థానిక పట్టణంలోని ముదిరెడ్డి పల్లి లో శుక్రవారం విద్యుత్ లైన్ల పునరుద్ధరణ కోసం మున్సిపల్ చైర్ పర్సన్ డి.ఈ.రమేష్ కుమార్ భూమి పూజ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పట్టణం లో విద్యుతీకరణ కోసం రూ.5 కోట్ల విడుదల చేశారు. పట్టణం లో ముదిరెడ్డిపల్లి, సింగరెడ్డి పల్లి, మేళాపురం, కొట్నూరు, కొల్లకుంట ప్రాంతాలలో విద్యుతీకరణ ఏర్పాటు చేస్తున్నామని, పాత విద్యుత్ స్తంభాలు, వైర్లను తొలగించి వాటి స్థానంలో క్రొత్త విద్యుత్ స్తంభాలు, వైర్లను ఏర్పాటు చేయుటకు నేడు భూమి పూజ చేయడం జరిగినది. త్వరితగతిన పనులు ప్రారంభించి, పూర్తి చేస్తామని, హిందూపురం విద్యుత్ కాంతులతో వెలిగిపోతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు బండారు బాలాజీ, హరీష్ కుమార్, నాగేంద్ర, మంచాల మారుతి, నారాయణ రెడ్డి, బాబు, ఎలక్ట్రికల్ ఏడి నాగన్న, ఏ.ఈ. లు మహేష్, లక్ష్మీ కాంత్ రెడ్డి , లైన్ మెన్లు గోవిందప్ప, శ్రీకాంత్, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడపరాదు : ఆర్టీవో



ఎన్.పికుంట, మేజర్ న్యూస్ : ద్విచక్ర వాహనదారులు తప్పక హెల్మెట్ ధరించాలని కదిరి మోటార్ వాహనాధికారి వర ప్రసాద్ అన్నారు. గురువారం మండల కేంద్రం లోని ఇంగ్లీష్ మీడియం స్కూల్లో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాంకేతికత ద్వారా పరివర్తనకు మద్యం సేవించి వాహనాలు నడపరాదని అలాంటివారు పట్టుబడితే ఆరు నెలలు జైలు శిక్ష పడుతుందని పేర్కొ న్నారు. హెల్మెట్ ధరించిన వారు ప్రాణం పోకుండా కాపాడుకోవచ్చని తెలిపారు. సెల్ఫోన్లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయ రాదని నడపరాదని పేర్కొన్నారు. పాటించి వాహనాలు నడుపు కోవాలని సూచించారు. నాగార్జున స్కూల్ ప్రధానోపాధ్యాయులు వెంకట రమణ, జ్యోతి, రూబీ, ఆటో శ్రీనివాసులు, ధర్మారెడ్డి, సురేష్ రహీం తదితరులు పాల్గొన్నారు.

## ముత్తుకూరు జిల్లా పరిషత్ పాఠశాలను తనిఖీ చేసిన ఎంపీడీవో కేశవరెడ్డి



గుడిబండ మేజర్ న్యూస్: గుడిబండ మండలం కేంద్రంలో ముత్తుకూరు జిల్లా పరిషత్ పాఠశాలలో గుడి బండ ఎంపీడీవో కేశవరెడ్డి తనిఖీ నిర్వహించారు అందులో భాగంగా పాఠశాల విద్యార్థులు మధ్యాహ్న భోజనం లోని నాణ్యత పై ఆరా తీసి విద్యార్థులతో కలిసి ఎంపీడీవో కేశవరెడ్డి స్కూల్ హెడ్మాస్టర్ గోవిందప్ప మధ్యాహ్న భోజనం చేశారు మధ్యాహ్న భోజనంలో ముత్తుకూరు జిల్లా పరిషత్ పాఠశాల హెడ్మాస్టర్ కోడిగుడ్డు స్టాక్ లేదని తెలియజేస్తూ అందువల్ల పిల్లలకు భోజనం తో పాటు గుడ్డును వెయ్యలేదని హెడ్మాస్టర్ గోవిందప్ప తెలిపారు ఎంపీడీవో కేశవరెడ్డి పదవ తరగతి విద్యార్థులకు పరీక్షలు దగ్గర పడుతున్న సమయంలో విద్యార్థులకు సమయం వృధా చేయకుండా మంచి మార్కులతో ఉద్దేశంతో సాధించాలని సూచించారు మీరు టైం టేబుల్ వేసుకొని విద్యార్థ చదువుకోవాలి మీకు కావలసిన సౌకర్యాలను మేము కల్పిస్తాం అని సూచించారు. అలాగే ముత్తుకూరు సచివాలయం 2 సందర్శించారు ప్రజా సమస్యల పైన ప్రత్యేక దృష్టి పెట్టండి అని సూచించారు.

## శ్రీ సత్యసాయి జిల్లా విజన్ డాక్యుమెంట్ విడుదల




పుట్టపర్తి. మేజర్ న్యూస్: శ్రీ సత్యసాయి జిల్లా సమాఖ్య శిక్షణ కేంద్రం నందు జిల్లా విజన్ డాక్యుమెంట్ ను అధికారులు విడుదల చేశారు. జిల్లాలోని ఎన్ ఆర్ ఎల్ ఎం – ఎంసీఏఎఫ్ 9 మండలాలకు చెందిన ఏపీఎం లు, సీసీ లు, ఎంఎస్ఏ లు, ఎల్సి – సీసీ విజన్ బిల్డింగ్ – 3 పై శిక్షణలు జరిగాయి. ఈనెల 27 నుంచి 30వ తేదీ వరకు నాలుగు రోజులపాటు జరిగే శిక్షణ కార్యక్రమంలో భాగంగా గురువారం డిఆర్డిఏ పిడి నర్సయ్య శిక్షణలో పాల్గొని విజన్ బిల్డింగ్ – 3 పై దిశా నిర్దేశం చేశారు. విజన్ 1, విజన్ 2 లో వచ్చిన ప్రధాన అంశాలు విజన్ 3 లో క్రోడీకరణ చేసి డాక్యుమెంట్ తయారు చేయడం జరిగిందని డిపిఎం ఎంకే సత్యనారాయణ పేర్కొన్నారు. కార్యక్రమంలో డిపిఎం ఎల్ హెచ్ రామ్మోహన్, డిపిఎం సిపిఓ అరుణ కుమారి, డిపిఎం హెచ్ఆర్ రామిరెడ్డి, జిల్లాస్థాయి టీఓటి భారతమ్మ, ఏటీఎం ముత్యాలప్ప తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ మోసాలు, పోక్సో కేసులపై విద్యార్థులకు అవగాహన కల్పించిన సీఐ జనార్ధన్



లేపాక్షి మేజర్ న్యూస్ : లేపాక్షి పోలీస్ స్టేషన్ పరిధిలో గల చోళ సముద్రం గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాల నందు హిందూపురం రూరల్ సీఐ జనార్ధన్ ఆధ్వర్యంలో సైబర్ మోసాలపై అవగాహన కల్పించారు , ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో మాట్లాడుతూ సైబర్ మోసాలు, ఫోక్సో కేసులు, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన శక్తి యాప్ , గుడ్ టచ్, బ్యాడ్ టచ్ వంటి అంశాలపై కూడా అవగాహన కల్పించారు, విద్యార్థులు చట్టాల పట్ల అవగాహన కలిగి ఉంటేనే ఆత్మరక్షణతో పాటు సామాజిక నేరాలను అరికట్ట వచ్చని తెలిపారు అత్యవసర సమయంలో 100,112 నంబర్లకు ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చని ఆయన విద్యార్థులకు అవగాహన కల్పించారు,ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై నరేంద్ర కానిస్టేబుల్ పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు జామెట్రీ బాక్సలను అందజేసిన లెక్చరర్ సునీల్..



మడకశిర రూరల్ న్యూస్: సత్యసాయి జిల్లా మడకశిర మండలం గౌడనహళ్లి గ్రామ పంచాయితీలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు జమ్మానిపల్లి తిమ్మారెడ్డి మరియు లెక్చరర్ సునీల్ కుమార్ లు 48 మంది విద్యార్థులకు తమ వంతు సాయంగా జామెట్రీ బాక్సులు అందించడం జరిగినది అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులకు పలు విషయాలపై సూచనలు సలహాలిచ్చి మంచి ఉత్తీర్ణత సాధించి ప్రతి ఒక్కరు మంచి మార్కులు తీసుకురావాలని తెలియజేశారు ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు నరసింహమూర్తి పాఠశాల సిబ్బంది ఇరువురికి శాలువా కప్పి సన్మానించడం జరిగినది ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## అంగన్వాడి సెంటర్‌ను ఆకస్మిక తనిఖీ



నల్లమాడ, మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన నల్లమాడ లో ఎస్సీ కాలనీలో ఉన్న అంగన్వాడి సెంటర్ ను గురువారం ఎంపిడిఓ గజ్జల శ్రీనివాసులరెడ్డి, డిప్యూటీ ఎంపిడిఓ హాజీ వలి ఆకస్మికంగా అంగన్వాడి సెంటర్ ను తనిఖీ చేశారు. పిల్లల హాజరు శాతం, రికార్డులు పరిశీలన, ప్రభుత్వం సరఫరా చేస్తున్న నాణ్యమైన ఆహారాన్ని అంగన్వాడి సెంటర్ లోని పిల్లలకు మెనూ ప్రకారం ఆహారం అందిస్తున్నారా? లేదా? అన్న విషయాలను అడిగి తెలుసుకున్నారు. కిషోర్ బాలికలకు అందిస్తున్న పౌష్టికాహారాన్ని వారికి సకాలంలో చేరుతున్నాయా? లేదా? అన్న విషయాలను కిషోర్ బాలికలతో అడిగి తెలుసుకున్నట్లు వివరించారు. ఈ సందర్భంగానే కుటుంబ సర్వే నిర్వహణ సచివాలయ సిబ్బంది పనితీరును పరిశీలించారు. ప్రభుత్వం నిర్దేశించిన గడువులని కుటుంబ సర్వే పూర్తి చేయాలని సచివాలయ సిబ్బందికి సూచించారు. ఇటు వంటి తప్పులు లేకుండా ఇంటింటికి తిరిగి కుటుంబ సభ్యుల పేర్లు వివరాలను అడిగి నమోదు చేయాలని సిబ్బందికి సూచించినట్లు తెలిపారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది అంగన్వాడి కార్యకర్తలు ఉన్నారు.

## గ్రామ కమిటీల సమావేశం

### పాల్గొన్న వైఎస్ఆర్సిపి మండల చింతకుంట కృష్ణారెడ్డి



తలుపుల, మేజర్ న్యూస్: మండలంలోని గొల్లపల్లితాండ, పంచాయతీ గొల్లపల్లితాండ నందు డికె బాబు పర్యటించారు. అదే విధంగా గొల్లపల్లి తాండ పంచాయతీ నందు సంబంధించిన కొత్త వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీలను ప్రకటించారు. పార్టీ నిర్మాణాన్ని మరింత పటిష్టంచేస్తూ, భవి ష్యత్తు పోరాటాలకు సిద్ధంగా ఉండాలని కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు కుర్లి శివారెడ్డి, శ్రీని వాసులునాయక్, రాజా నాయక్, విజయ్ కుమార్, ప్రేమ్ కుమార్ నాయక్, పిరే నాయక్, నాను నాయ క్, గోపాల్ నాయక్, పవన్ నాయక్, నాగేంద్రనాయక్, మనోహర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## కొండమీద రాయుని దర్శించుకున్న డి.ఎల్.పి.ఓ



బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని దేవరకొండ పై ఉన్న శ్రీ కొండమీద రాయున్ని డి.ఎల్.పి.ఓ విజయ్ కుమార్ ,కుటుంబ సభ్యుల తో దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు చాగంటి సురేష్ ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందించారు. అనంతరం ఆలయ కమిటీ గౌరవపూర్వకంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మేజర్ పంచాయతీ సర్పంచ్ పార్వతి, గ్రామ కార్యదర్శి పెద్ద శ్రీనివాసులు, సిబ్బంది యాగ్రకొండప్ప,సుధాకర్ పాల్గొన్నారు.

## శివాలయంను శుద్ధి చేస్తున్న టిడిపి నాయకులు



ఎన్ పికుంట, మేజర్ న్యూస్ : తిరుపతి దేవస్థానం కల్తీ నెయ్యి చేసిన పట్టుబడిన వ్యక్తులు నిజనిర్ధారణ కమిటీ కల్తీ జరిగిందని తేలడంతో గురువారం మండల కేంద్రంలో శివాలయంలో టిడిపి నాయకులు శుద్ధి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రవిశంకర్ క్లస్టర్ ఇంచార్జ్ దండే రవిశంకర్, మండల కన్వీనర్ శ్రీరాములు నాయుడు, పాలగిరి భాష చమన్, నరసింహులు, రవి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించండి

**- అధికారులకు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశం**
**- అంగన్వాడీ కార్యకర్తలకు పదోన్నతి పత్రాలు అందజేత**



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** మహిళల ఆర్థికాభివృద్ధికి భిన్నమార్గాలున్నాయని.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక పథకాలు అమలు చేస్తున్నాయని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. అనంతపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో డీ.ఆర్.డి.ఏ అధికారులతో సమావేశం నిర్వహించారు. డీ.ఆర్.డీ.ఏ ద్వారా మహిళల ఆర్థిక పరిస్థితులు మెరుగుపరచడం కోసం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. వ్యవసాయ, పాడితో పాటు ఇతర రంగాల్లో మహిళలకున్న అవకాశాల గురించి వివరించాలన్నారు. మునగపంట సాగు, మునగ ఆకు అమ్మడంపై రైతులకు అవగాహన కల్పించి ఆదాయం చేకూర్చే విధంగా చూడాలన్నారు. ఉదయ్ ఆక్వా కల్చర్ ద్వారా కొర్రమీను చేపల పెంపకాన్ని ప్రోత్సహించాలని, ప్రధానమంత్రి ఫార్మలైజేషన్ ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్ప్రైజెస్ (పీఎంఎఫ్ఎంఈ) ప్రధానమంత్రి ఎంప్లాయ్మెంట్ జనరేషన్ ప్రోగ్రాం (పీఎంఈజీపీ) రుణాల ద్వారా మహిళా ఎంటర్ ప్రెన్యూర్ లను ఎక్కువ మందిని తయారు చేసి వారి ఆదాయాన్ని పెంచేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. రైతు ఉత్పత్తి సంఘాల ద్వారా కష్టమైరింగ్ సెంటర్లను ఏర్పాటు చేసి వ్యవసాయ పని ముట్లు అనగా ట్రాక్టర్ కు సంబంధించిన టిల్లరు, గొర్రు, గుంటక మొదలగు వాటిని మంజూరు చేయాలన్నారు. ఈ కార్యక్రమం అనంతరం అనంతపురం ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని 10మంది అంగన్వాడీ ఆయాలకు కార్యకర్తలుగా పదోన్నతి పత్రాలు అందజేశారు. ఐసీడీఎస్ క్లస్టర్ లో మినీ అంగన్వాడీ కార్యకర్తలకు ప్రధాన అంగన్వాడీ కార్యకర్తలుగా పదోన్నతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే పిల్లలను సొంత బిడ్డల్లా చూసుకోవాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలన్నది.. పిల్లలకు ఇది తొలి పాఠశాల అని, ఇక్కడ వారికి విద్యా బుద్ధులతో పాటు క్రమశిక్షణతో మెలిగే విధంగా తీర్చిదిద్దాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పీడీ శైలజ, ఏపి, ఐసిడిఎస్ సిడిపిఓ, ఆయా శాఖల ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పేదల పక్షాన నిలిచేది
# కూటమి ప్రభుత్వమే!!

**- సీఎంఆర్ చెక్కుల పంపిణీ లో పరిటాల శ్రీరామ్**





**శ్రీసత్యసాయిజిల్లాప్రతినిధి మేజర్ న్యూస్:** పేదలకు ఆరోగ్యం విషయంలో ఏ కష్టం వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు ఎంతో ఉదారంగా స్పంది స్తున్నారని.. ధర్మవరం నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. నియోజకవర్గంలోని పలువురికి ఆయన సీఎం ఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ధర్మవరం టీడీపీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయా మండలాల నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు. మొత్తం 34మందికి 17.10లక్షల రూపాయల చెక్కులను అందజేశారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు పరిటాల శ్రీరామ్, ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ కొన్ని సార్లు ఎన్టీఆర్ వైద్య సేవలు అందనివారు ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్సలు పొంది ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇలాంటి వారిని ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చంద్రబాబు ఆదుకుంటున్నారన్నారు. ఇప్పటి వరకు ధర్మవరం నియోజకవర్గంలో గతంలో ఎప్పుడూ లేని విధంగా సీఎం ఆర్ఎఫ్ కింద సాయం చేశారన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కమతం కాటమయ్య సందా రాఘవ, మహేష్ చౌదరి, ఫనికుమార్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# సీఐ ఆధ్వర్యంల్ రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం




**శింగనమల,మేజర్ న్యూస్ :**రోడ్డు సేఫ్టీ మిషన్ లో భాగంగా జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాల మేరకు సీఐ కౌలుట్లయ్య ఆధ్వర్యంలో హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ లో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నియంత్రణలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ముఖ్యంగా యువత ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం, నాలుగు చక్రాల వాహనదారులు సీటుబెల్ట్ వినియోగించడం ఎంతో అవసరమని తెలిపారు.మద్యం సేవించి వాహనం నడపడం, అధిక వేగంతో డ్రైవింగ్ చేయడం ప్రమాదాలకు దారితీస్తుందని హెచ్చరించారు. విద్యార్థులు రోడ్డు భద్రతా నియమాలను తెలుసుకొని తమ కుటుంబ సభ్యులకు, స్నేహితులకు కూడా అవగాహన కల్పించాలని కోరారు.అనంతరం ద్వాచక్ర వాహనదారులకు హెల్మెంట్లు పంపిణి చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో స్కూల్ యాజమాన్యం మరియు సిబ్బంది, విద్యార్థులు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# డ్రగ్స్‌తో జీవితాలు నాశనం చేసుకోవద్దు : ఎస్ఐ




**కుందుర్పి మేజర్ న్యూస్** యువత డ్రగ్స్ కు బానిసై జీవితాన్ని నాశనం చేసుకోవద్దని ఎస్ఐ మహేష్ పిలుపునిచ్చారు. మండలకేంద్రంలోని రుషి డిగ్రీ కళాశాల లో కళాశాల ప్రిన్సిపల్ అరుణ అధ్యక్షతన డ్రగ్స్ వాడకంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్సై మహేష్, మండల విద్యాశాఖ అధికారులు లక్ష్మీదేవి, తిప్పేస్వామిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఎస్ఐ మహేష్ మాట్లాడుతూ నేటి కంప్యూట ర్ సమాజంలో అనేకమంది యువకులు డ్రగ్స్ కు బానిసలై తమజీవితాలను నాశనం చేసుకుంటున్నారని, డ్రెస్ కు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు.డ్రగ్స్ తీసుకోవడంవల్ల ప్రజలకు అత్యంత కీలకమైన విద్యా, వైద్యం క్షీణిస్తుందన్నారు. డ్రగ్స్ వల్ల కలిగే అనార్థాలపై కళాశాల విద్యార్థులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ సూర్యనారా యణ, కళాశాల ఎన్ఎస్ఎస్ పిఓ నరేష్, మణికంఠ, కళాశాల విద్యార్థుల విద్యార్థులు పాల్గొన్నారు

# గ్రంథాలయాలకు రూ.33.18 కోట్ల బడ్జెట్

**ఆమోదముద్ర వేసిన జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు వెంకటనారాయణ..**



అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి ఉమ్మడి అనంతపురం జిల్లా గ్రంథాలయాలకు సంబంధించిన 2026---27 ఆర్థిక సంవత్సర వార్షిక బడ్జెట్కు సర్వసభ్య సమావేశంలో ఆమోదం లభించింది. జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు బి. వెంకటనారాయణ కార్య దర్శి పి.రమ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో సుమారు రూ.33.18 కోట్ల బడ్జెట్ను ఆమోదించారు. ఇందులో సిబ్బంది వేతనాలు, పెన్షన్లు, ఆర్.ఆర్.ఆర్ ఎల్ ఎఫ్ ఖర్చులు, గ్రంథాలయాల అభివృద్ధి వ్యయాలు ఉన్నాయి. వివిధ శాఖల అధికారులు, సభ్యులు పాల్గొన్నారు.

# ధర్మవరం సిడిపిఓ డిప్యూటేషన్‌పై బదిలీ

**- సోమందేపల్లి అదనపు సిడిపిఓ గా నియామకం**
**- నల్లచెరువుకు కోఆర్డినేటర్ నరేందర్రెడ్డి బదిలీ**

**శ్రీసత్యసాయిజిల్లాప్రతినిధి మేజర్ న్యూస్:** ధర్మవరం స్త్రీ శిశు సంక్షేమ శాఖ సిడిపిఓ కేవైలక్ష్మి నీ డిప్యూటేషన్ పై సోమందేపల్లి సిడిపిఓ కార్యాలయానికి అదనపు అధికారిగా నియమించారు. అదేవిధంగా ధర్మవరంలో బ్లాక్ కోఆర్డినేటర్ గా పనిచేస్తున్న నరేందర్ రెడ్డిని నల్లచెరువు సిడిపిఓ కార్యాలయానికి బదిలీ చేశారు. ఈ మేరకు బుధవారం రాత్రి జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఉన్నతాధికారులు సిడిపిఓపై కక్ష కట్టి లేనిపోని ఆరోపణలు చూపిస్తూ బదిలీ చేయడం ద్వారా తమ పంతాను నెగ్గించుకున్నారన్న విమర్శలు సత్య సాయి జిల్లా వ్యాపితంగా వినిపిస్తున్నాయి. అయితే ఆమెపై కొన్ని ఆరోపణలు ఉన్నందువల్ల విచారణ నిమిత్తం కొద్దిరోజుపాటు డిప్యూటేషన్ పై సోమందేపల్లికి బదిలీ చేసినట్లు అధికార వర్గాలు పేర్కొంటున్నాయి. మహిళలపై అసభ్యంగా ప్రవర్తిస్తూ వారి నుంచి భారీగా డబ్బులు వసూలు చేస్తున్నారన్న ఆరోపణల మీద ధర్మవరం సిడిపిఓ కార్యాలయంలో బ్లాక్ కోఆర్డినేటర్ గ పనిచేస్తున్న నరేందర్ రెడ్డిని కూడా నల్లచెరువు సిడిపిఓ కార్యాలయానికి బదిలీ చేశారు. వీరిద్దరూ బదిలీన స్థానాల్లో బాధ్యతలు తీసుకోవాలని ఆదేశాలిచ్చారు. అయితే సిడిపిఓ లక్ష్మి ప్రస్తుతం సెలవులో ఉన్నట్లు సమాచారం.

## తాడిమర్రిలో ఘనంగా
# కన్యకా పరమేశ్వరి విగ్రహ ప్రతిష్ట దినోత్సవం



**తాడిమర్రి మేజర్ న్యూస్ :-** గ్రామంలోని శ్రీ కన్యకా పరమేశ్వరి దేవాలయంలో గురువారం విగ్రహ ప్రతిష్ట దినోత్సవాన్ని ఆర్యవైశ్యులు భక్తిశ్రద్ధలతో, ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి ఉత్సవ వాతావరణంలో పూజా కార్యక్రమాలు చేపట్టారు. ఉత్సవాల ప్రారంభంగా అందంగా అలంకరించిన పల్లకిలో ఉత్సవమూర్తిని ఉంచి గ్రామంలో ఊరేగింపుగా తీసుకెళ్లారు. గ్రామ వీధులన్నీ భక్తుల నినాదాలు, మంగళ వాయిద్యాల మధ్య ఆధ్యాత్మిక వాతావరణంతో మారుమోగాయి. అనంతరం వీరభద్ర స్వామి దేవాలయం నుంచి పవిత్ర కళాశాల వరకు భక్తులు ఊరేగింపుగా వెళ్లి పవిత్ర జలాన్ని తీసుకువచ్చారు. ఆ జలంతో అమ్మవారికి అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి మూలవిరాట్‌కు పంచామృతాభిషేకం నిర్వహించి, పలు రకాల పుష్పాలతో శోభాయమానంగా అలంకరించారు. అనంతరం ప్రత్యేక పూజలు, మహా మంగళహారతి, కుంకుమార్చన కార్యక్రమాలను భక్తులు శ్రద్ధాభక్తులతో నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరంఆర్య వైశ్యులకు తీర్థ ప్రసాదాలను ఆలయ కమిటీ సభ్యులు అందజేశారు. అదేవిధంగా కోసం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

# మద్యం మత్తులో డ్రైవింగ్ ప్రాణాంతకం.

**-అవగాహన కల్పించిన ఎస్సై మహేష్**




**కుందుర్పిమేజర్ న్యూస్** మద్యం మత్తులో ప్రయాణం ప్రాణాంతకరమని అలాంటి ప్రయాణాలు చేయొద్దని ఎస్ఐ మహేష్ ప్రజలకు అవగాహన కల్పించారు. మండల కేంద్రంలో స్థానిక బ్యాంక్ సర్కిల్లో గురువారం మత్తులో డ్రైవింగ్ పై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మద్యం మత్తులో ప్రయాణం చేయడం ప్రమాదం మరియు ప్రాణాంతకరమన్నారు. మద్యం సేవించి వాహనాల నడపడం వల్ల మనతోపాటు రోడ్డుపై తిరిగే వాహనదా రులకు,పాదాచారులకు ప్రమాదాలు వాటిలే ప్రమాదం ఉందన్నారు.జిల్లా ఎస్పీ, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఫిబ్రవరి 1 నుండి హెల్మెట్ ఉన్న వాహనదారు లకు మాత్రమే పెట్రోల్ బంకుల్లో పెట్రోల్ వేస్తారన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు వాహనాదారులు,ప్రజలు పాల్గొన్నారు

## తమ స్వలాభం కోసం భక్తుల మనోభావాలు

# దెబ్బతీసి నిసిగ్గుగా సమర్ధన

ముదిగుబ్బ మేజర్ న్యూస్ : గత పాలకులు తమ స్వార్థం,స్వలాభం కోసం ఆగమ శాస్త్ర విధానాలకు విరుద్ధంగా కోట్లాది భక్తులు అత్యంత పవిత్రంగా భావించే వెంకటేశ్వర స్వామి లడ్డు ప్రసాద ములో కల్తీ నెయ్యి వినియోగించి ని సిగ్గుగా సమర్పించు కోవడం హిందువుల మనోభావాలను కించపరచడమే అని తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ మనోహర్ తెలిపారు. చేసిన తప్పుఒప్పుకోకపోగా సమర్ధించుకుంటున్నగత పాలకుల వైఖరికినిరసనగా గురువారం స్థానిక దేవాలయంలో నీటితో శుద్ధిచేసి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ వారి స్వార్థం స్వలాభం కోసం భక్తులు అత్యంత పవిత్రంగా భావించి లడ్డు ప్రసాదాల తయారీకి అవసరమైన నెయ్యి కొనుగోలులో నిబంధ నలు సడలించి, కల్తీనెయ్యి కొనుగోలు చేసి అత్యంత పవిత్రమైన లడ్డు ప్రసాదాలను అపవిత్రం చేశారన్నారు. స్వామివారి ప్రసాదాలకు వినియో గించి నెయ్యి అంద జేసే సంస్థలకు ఉండాల్సిన అర్హతలను, నిబద్ధతను తొలగించి అర్హత లేని అనామక సంస్థల ద్వారా నెయ్యి కొనుగోలు చేశారని పెద్ద ఎత్తున ఆరోపణలు రాగా కోర్టు సైతం ప్రాథమిక ఆధారాల మేరకు దర్యాప్తును ఆదేశించడం జరిగిందన్నారు. నెయ్యి కొనుగోలులో పెద్ద ఎత్తున అవినీతి అక్రమాలు జరిగినట్లు దర్యాప్తు సంస్థ తెలుపుతున్న, తమ అవినీతి ఆరోపణలను సమర్ధించుకోవడం సమర్ధించుకోవడం, సమాజంలో వర్గ వైశ్యామ్యాలు కలిగేలా ప్రకటనలు ప్రకటనలు చేస్తున్నారన్నారు, తమస్వలాభం స్వార్థ రాజకీయాల కోసం



దేవాలయాలను వాటి పవిత్రతను ప్రజల విశ్వాసాలను తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు. తిరుమల పవిత్రతను, పాలక మండలి ప్రతిష్టను దెబ్బతీసేలా తిరుమలలో కాళీ మద్యం బాటిళ్లు ఉంచడం వారి భాగోతం బయటపడడం జరిగిందన్నారు. తాము చేసిన తప్పులను ఒప్పుకొని సన్మార్గంలో నడుచుకోవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. జిల్లా కిషన్ మోర్చా అధ్యక్షులు సోమల ప్రకాష్ మాట్లాడుతూ తిరుమల తిరుపతి పవిత్రత, భక్తుల మనోభావాలు దెబ్బతీయాలని ఆలోచనతో గతంలో అనేక విధాలుగా ప్రయత్నించారని, నాస్తికుడిని తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్గా నియమించడం, అన్య మతస్తులకు చోటు ఇవ్వడం, రాష్ట్రవ్యాప్తంగా దేవతా విగ్రహాలు, రథాలను ధ్వంసం చేసిన వారిని శిక్షించకపోవడం చేశార న్నారు. రాజకీయాలు, పదవుల కన్నా హిందూ ధర్మ పరిరక్షణ గొప్ప బాధ్యతగా అందరూ భావించా లన్నారు. తర్యాప్తులో తాము చేసిన అవినీతి అక్రమాలు బయటపడతాయని ఆలోచనతో ప్రజలను తప్పు దోవ పట్టించడానికి అసత్య ప్రచారాలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు రామకృష్ణ, నారాయణ స్వామి, రామాంజనే యులు, చికెన్ చంద్ర, చికెన్ తిరుపాలు, గోపాల్, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## పదోన్నతి పొందిన ఎడిసిలకు సన్మానం



కదిరి, మేజర్ న్యూస్: కదిరి ఆర్టీసీ డిపో నందు ఎడిసిలు గా పనిచేయుచున్న శ్రీనివాసులు, గోపాల్ నాయక్ లకు డిపో క్లర్క్, ట్రాఫిక్ సూపర్వైజర్ గ్రేడ్ 3 లుగా పదోన్నతులు పొందిన శుభ సందర్భంగా కదిరి డిపో నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ నాయకులు ఘనంగా గ్యారేజ్ నందు దృశ్యాలు కప్పి పూలమాల లు వేసి సన్మానించారు. అసోసియేషన్ కృషి ఫలితంగా ఉద్యోగులకు చాలా కాలం తదుపరి పదోన్నతులు పొందారని, ఇందులో గోపాల్ నాయక్‌కు కదిరి డిపో ఇవ్వగా, శ్రీనివాసులుకు పుట్టపర్తి కి పదోన్నతి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎన్.వి. రమణ, అధ్యక్షుడు రామక్రిష్ట, బైరి శెట్టి, రహిమాన్, నాగప్ప, రహంతుల్లా, గంగి రెడ్డి, భాస్కర్ రెడ్డి, రవీంద్ర, మల్లికార్జున, ఆదినారాయణ, సంజీవరెడ్డి, రామ్మోహన్ పాల్గోన్నారు.

## టికెట్ తనిఖీ అధికారిగా కే.శ్రీనివాసులుకు పదోన్నతి



కదిరి, మేజర్ న్యూస్: కదిరి డిపో నందు అసిస్టెంట్ డిపో క్లర్క్ గా విధులు నిర్వహిస్తున్న కొండకమర్ల శ్రీనివాసులకు ట్రాఫిక్ సూపర్వైజర్ గా పదోన్నతి కల్పించి, పుట్టపర్తి జిల్లా ప్రజా రవాణా అధికారి కార్యాలయం లో టికెట్ చెకింగ్ ఆఫీసర్ గా నియమించారు. ఈ మేరకు అనంతపురం రీజినల్ మేనేజర్ శ్రీలక్ష్మీ, పర్సనల్ ఆఫీసర్ చంద్రాయుడు ఉత్తర్వులు చేశారు. చెకింగ్ ఆఫీసర్ గా పోస్టు సాధించిన శ్రీనివాసులకు నేడు తదుపరి పదోన్నతి రావడం పట్ల నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ నాయకులు ఎన్.వి.రమణ, హరి మోహన్, బైరిశెట్టి, ఉత్తన్న, జయసింహ, రహిమాన్, రవీంద్ర, అశ్వర్థమయ్య, ఆది నారాయణ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## వివాదాస్పద స్థలంలో హెచ్చరిక బోర్డు ఏర్పాటు

### తాసిల్దార్



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : పట్టణ శివారులోని కేజీబీవీ పాఠశాల సమీపానగల వివాదాస్పద స్థలంలో న్యాయస్థానాల ఆదేశాల మేరకు గురువారం హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేసినట్లు తాసిల్దార్ నారాయణ స్వామి తెలిపారు. స్థానిక కేజీబీవీ సమీపానగల సర్వే నెంబర్ 1190-1 లో గల మూడు ఎకరాల 24 సెంట్ల స్థలం వివాదం ప్రస్తుతం కోర్టు పరిధిలో ఉన్నందున, తదుపరి ఉత్తర్వులు అందే వరకు ఎవరు ఎటువంటి నిర్మాణాలు చేపట్టరాదని, దీనిని ఉల్లంఘించిన కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

## ఆర్థిక అక్షరాస్యతపై విద్యార్థులకు అవగాహన



తలుపుల, మేజర్ న్యూస్: మండల కేంద్రం లో ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు గురువారం ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో నాబార్డ్ వారి సౌజన్యంతో విద్యార్థులకు కళా బృందం వారిచే ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాం కు మేనేజర్ బాలకృష్ణ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థికి బ్యాంకు నందు ఖాతా ఉండాలని సూచించారు. సైబర్, ఏపీ వై పాలసీ పిఎం జేజే వై, పీఎం ఎస్బివై, చైల్డ్ మ్యారేజ్‌లపై అవగాహన కల్పించారు. విద్యార్థులకు బహుమ తులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## డ్రోన్‌తో పోలీస్ నిఘా




ఓడి చెరువు, మేజర్ న్యూస్: పుట్టపర్తి ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు నల్లమాడ సర్కిల్ పరిధిలో పగలు, రాత్రి డ్రోన్ తో నిఘా ఉంచుతున్నట్లు నల్లమాడ సీఐ శ్రీనివాసులు తెలియ జేశారు. బుధవారం రాత్రి మండల కేంద్రమైన ఒడిసిలో నైట్ విజన్ డ్రోన్ తో చుట్టుపక్కల పరిసరాలు పరిశీలించినట్లు తెలిపారు. మండలంలో ఎవరైనా అసాంఘిక కార్యక్రమాలు, ఎవరైనా గుంపులు గుంపులుగా ఉండి ప్రజలకు ఇబ్బందులు కలిగించిన వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై మల్లికార్జున్ రెడ్డితో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పాడి రైతులకు మందులు పంపిణీ

ఓడిచెరువు, మేజర్ న్యూస్ : మండలంలోని గౌనిపల్లి గ్రామంలో ఓ డి చెరువు పశు వైద్యాధికారి ప్రవీణ్ కుమార్ ఆదేశాల మేరకు గురువారం పశుఆరోగ్య శిబిరం నిర్వహించారు. పశు రైతులకు పశువుల పట్ల ముందస్తు జాగ్రత్తలు వ్యాధులపై అవగాహన కార్యక్రమాలు రైతులకు తెలియజేశారు. గ్రామంలో రైతులను సందర్శించి పాడిఆవుల పెంపకాల గురించి వివరించారు. అనంతరం ఉచిత మందులను అందించారు. ఈ కార్యక్రమం లో ఏహెచ్ఏలు కాల్యాణి, పూజిత, జోష్ణ, నిఖిల్, మమత, హారి, గోపాల్ మిత్రు రామక్రిష్ణ,రైతులు ,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతాలలో గ్రామసభలు నిర్వహించిన సీఐ మారుతి శంకర్

### సైబర్ క్రైమ్ డ్రంక్ అండ్ డ్రైవ్, ట్రాఫిక్ ఫోక్సో చట్టాల గురించి అవగాహన



కొత్తచెరువు మేజర్ న్యూస్ : శ్రీ సత్య సాయి జిల్లా కొత్తచెరువు మండలం గుంటిపల్లి గ్రామంలో కొత్తచెరువు సీఐ మారుతి శంకర్ మరియు వారి సిబ్బందితో కలిసి గ్రామసభ నిర్వహించడం జరిగింది గ్రామంలోని పెద్దలకు మరియు మహిళలకు చట్టాల గురించి అవగాహన నేపథ్యంలో సైబర్ క్రైమ్ కు సంబంధించి కంప్యూటర్లు నెట్వర్కు లేదా స్మార్ట్ ఫోన్లు ఉపయోగించి చేసే చట్ట విరుద్ధమైన పనులను సైబర్ నేరాలు అంటారు ఇది ఆర్థిక మోసాలు దొంగతనం హ్యాకింగ్ మరియు వ్యక్తిగత గోప్యతను భగ్నం చేయడం వంటి రూపాల్లో ఉంటాయి ఇంటర్నెట్ ఆధారంగా జరిగే ఈ నేరాలు వ్యక్తిగత వ్యాపార మరియు ప్రభుత్వ భద్రతకు తీవ్ర ముప్పు కలిగిస్తాయని అలాగే డ్రంక్ అండ్ డ్రైవ్ అతిగా మద్యం సేవించి మత్తు పదార్థాల ప్రభావంతో వాహనాన్ని నడపడం చట్ట విరుద్ధం మరియు తీవ్రమైన నేరం ఈ చర్య రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణం మరియు ప్రాణాపాయం కలిగించవచ్చు భారతదేశ చట్టం ( మోటార్ వాహనాల చట్టం -1988 సెక్షన్ 185) ప్రకారం ఇది జైలు శిక్ష మరియు భారీ జరిమానాకు దారితీస్తుంది అలాగే ఫోక్సో చట్టం గురించి కూడా అందరూ తెలుసుకోవాలని ఫోక్సు చట్టం 18 సంవత్సరాల లోపు బాల బాలికలను లైంగిక వేధింపులు మరియు అశ్లీలత నుండి రక్షించడానికి రూపొందించబడిన కఠినమైన శిక్ష అని చిన్నపిల్లల పైన తీవ్రమైన లైంగిక దాడికి పాల్పడితే 20 ఏళ్ల నుండి జీవిత ఖైదు వరకు శిక్ష విధించవచ్చు అని గ్రామాలలో శాంతి భద్రతలకు భంగం కలిగించే ఎటువంటివారినైనా వదిలి పెట్టేది లేదని సిఐ మారుతి శంకర్ వివరించారు ఈ కార్యక్రమంలో సిఐ మారుతి శంకర్ తో పాటు వారి సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## ఫిబ్రవరి 5న ఎర్రదొడ్డి గంగమ్మ ఆలయం వద్ద బహిరంగ వేలం

కదిరి రూరల్, మేజర్ న్యూస్ : కదిరి రూరల్ మండలంలోని అమ్మవారి దేవస్థానం వద్ద వివిధ హక్కుల కోసం బహిరంగ వేలంపాటను ఫిబ్రవరి 5న ఉదయం 11 గంటలకు దేవాదాయ ధర్మా దాయ శాఖ అధికారుల సమక్షంలో వేలంపాట నిర్వహిస్తున్నట్లు కార్యనిర్వహణ అధికారి బి. నరసింహారాజు తెలిపారు. వేలంపాటలో టెంకాయలు, పూజా సామాగ్రి, పూలహారాల విక్రయానికి, కూల్ డ్రింక్స్, చిల్లర దుకాణం విక్రయించుకొనే హక్కు, గాజులు, ఐస్ క్రీమ్స్, చెరుకు రసం, బొమ్మలు తదితర విక్రయాల కోసం ఈ వేలంపాట నిర్వహించడం జరుగుతుందన్నారు. వేలం పాట కాలు పరిమితి 2026 మార్చి 1 నుండి, 2027 ఫిబ్రవరి 28వ తేదీ వరకు ఉంటుందని తెలిపారు. వేలంలో పాల్గొనేవారు రూ.50 వేలు డిపాజిట్ చెల్లించి పాల్గొన వచ్చని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు అమ్మవారి ఆలయం వద్దనున్న కార్యాలయంలోసంప్రదించవచ్చని ఆయన తెలిపారు.

## ఉమ్మడి వనరులపై అవగాహన సదస్సు



అమడగూరు, మేజర్ న్యూస్ : మండలం కేంద్రంలోని ఫౌండేషన్ ఫర్ ఎకలా జికల్ సెక్యూరిటీ సంస్థ సహకారంతో గురువారం మండల స్థాయి ఉమ్మడి వనరుల అభివృద్ధి వేదిక నిర్వహించారు. ఉమ్మడి వనరుల పరిచయం, వాటి యాజమాన్యం, ప్రస్తుత పరిస్థితులు, వాటిని చట్టబద్ధంగా రక్షించుకొనే విధానం, గ్రామ కమిటీలు బలోపేతం, వాటిని పునరాభివృద్ధి చేయడం, మొదలగు విషయాలపై అమడ గూరు మండల గ్రామ వ్యవస్థల సభ్యులు అందరూ కలిసి చర్చించారు. ప్రతి రెండు నెలలకు ఒకసారి ఎమ్మెల్సీ డిఎఫ్ మీటింగ్ నిర్వహించుకోవాలని తీర్మానం చేశారు. ఉమ్మడి ఆస్తులు వివరాలు కచ్చితంగా పిఓబి రిజిస్టర్ నందు నమోదు చేయాలని తీర్మానించుకోవడం జరిగింది.ఈ కార్య క్రమంలో టిడిపి అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ గుర్రంకొండ తిరుపాల్ టిడిపి సీనియర్ లీడర్ అమర మాట్లాడుతూ ప్రభుత్వ ఉమ్మడి ఆస్తులపైన గ్రామంలో నివసిసున్న వ్యవసా య కూలీలకు పలసా య వనరులు సద్వి నియోగం చేసుకో వాలని, చెరువులు వాగులు, వంకపరంపోగు, స్మశాన వాటికలపై అవగాహన కలిగి ఉండాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ఫర్ ఎకలాజికల్ సెక్యూరిటీ సంస్థ నుంచి క్లస్టర్ కోఆర్డినేటర్లు చంద్రశేఖర్, హను మంతు, శాంతి,పాల్గొన్నారు.

### సందేశ యాత్రలో ప్రజలతో మమేకమై భోజనం చేసిన మాజీ మంత్రి..



మడకశిర రూరల్ న్యూస్:మాజీ మంత్రి నీలకంఠాపురం రఘువీరారెడ్డి చేపట్టిన మహాత్మా గాంధీ సందేశ యాత్రలో భాగంగా సత్యసాయి జిల్లా మడకశిర మండలం బుల్ల సముద్రం గ్రామంలో త్రివర్ణ పథకాన్ని ఎగరవేసి మహాత్మా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించి అనంతరం బుల్లసముద్రం గ్రామంలోని ప్రజలతో కలిసి అందరూ సమానమే మనమంతా హిందువులమే అంటూ భేద భావాలు లేకుండా అందరితో కలిసి భోజనం చేయడం జరిగినది అనంతరం తిరిగి పాదయాత్రను ప్రారంభించారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని సందేశ యాత్రకు సంఘీభావం తెలియజేశారు.

# పెట్రోల్ బంక్ అక్రమాలపై గుట్టుగా విచారణ

**భాధితుడిని సైతం పిలవకుండా విచారణ**
**పెట్రోల్ బంకులో లోపాలు లేవంట!!**
**మరీ రూ.70వేలు ఫైన్ ఎందుకేశారు?**
**రహస్య విచారణ చక్రం తిప్పిన కూటమి నాయకుడు**



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** అక్రమాలు జరుగుతున్నఅన్యాయానిపై బాధితుడు ఎదురు తిరగగా అతనికే సమాచారం ఇవ్వకుండా గుట్టుగా విచారించి మమ అనిపించారు అన్నది జోరుగా ప్రచారం సాగుతావుంది. జరుగుతున్న ప్రచారం మేరకు ఈ నెల 17న కదిరి హిందూపూర్ రోడ్డు రహదారి ప్రక్కన వున్నా హెచ్ పి పెట్రోల్ బంక్ లో వాహనంకు పెట్రోల్ తక్కువ వేస్తూ అడ్డంగా దొరికిపోయిన వ్యవహారాం వెలుగు చూడడం జరిగింది. సంబదించిన అంశంపై రెవిన్యూ తూనికలు కొలతల శాఖ వారు అధికారులు కలసి గుట్టుగా తనిఖీ చేసి మమ అనిపించారన్న చర్చ నడుస్తుంది. మరో పక్క పెట్రోల్ బంక్ లో గుట్టు విచారణ చేస్తూనే పెట్రోల్ బంక్ నిర్వాహకునికి రూ.70వేలు జరిమాన విధించినడం పై సంబదించిన అధికారులు సమాధానం చెప్పాల్సిన బాధ్యత ఉంది. సందట్లో సడెమియా అంటూ పెట్రోల్ బంక్ లో జరిగిన అక్రమాలు విచారణ నివేదిక అంశాలు బయట బయటపడకుండా అధికారులతో ఒప్పించి భవిష్యత్తులో ఎలాంటి సమస్య లేకుండా చేస్తానంటూ కూటమి పార్టీలోని ఓ నాయకుడు భరోసా ఇస్తూ పెట్రోల్ బంక్ ఓనర్ తో లోపాయికరా ఒప్పందం చేసుకున్నట్లు ప్రచారం జరుగుతుంది. పెట్రోల్ బంక్ అక్రమాలకు సంబందించిన వ్యవహారం తనిఖీ చేసిన అధికారులు వాటి వివరాలు స్థానిక తహసీల్దార్ గాని అక్రమాలు జరుగుతున్నట్లు బయట పెట్టిన బాధితుడు మహమ్మద్ కూడా తెలియకుండానే విచారణ అధికారులు పెట్రోల్ బంక్ లో తూతూ మంత్రాంగ విచారణ చేయడం పై బంక్ లో అన్ని సక్రమంగా ఉన్నాయి. ఇంకా లోపాలు ఉన్నాయా అంటూ అనుమానాలు ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. దీనిపై సంబంధిత రెవిన్యూ తూనికలు కొలతల శాఖలా అధికారులు వివరణ కోరగా హెచ్ పి పెట్రోల్ బంక్ ను తనిఖీ చేశామని పెట్రోల్ బంక్ నిర్వహకునికి రూ.70వేల రూపాయలు సైతం జరిమాన వేసినట్లు లీగల్ అండ్ మెట్రాలజీ అధికారి శంకర్ తెలిపారు. అయితే లీగల్ అండ్ మెట్రాలజీ అధికారి పెట్రోల్ బంక్ లో ఎలాంటి లోపాలపై జరిమానా వేశారో అన్న విషయాలు తెలియవలసి ఉంది.

# ఓటిపిఆర్ఐలో సైబర్, శక్తి యాప్ పై అవగాహన



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** జేఎన్టీయూఏ ఓటిపిఆర్ఐ లో జిల్లా పోలీసు అధికారులు మహిళా విద్యార్థులకు సైబర్ నేరాలు, శక్తి యాప్ ప్రయోజనాల గురించి గురువారం విస్తృత అవగాహన కల్పించారు. స్థానిక జేఎన్టీయూఏ అనుబంధ తైల సాంకేతిక మరియు ఔషధ పరిశోధనా సంస్థ వారి జాతీయ సేవా పథకం భాగం వారు కళాశాల మహిళా విద్యార్థులకు సైబర్ నేరాలు, శక్తి యాప్ వినియోగం మీద అనంతపురం జిల్లా పోలీస్ అధికారులచే విస్తృత అవగాహన కార్యక్రమాన్ని జేఎన్టీయూఆర్ఐ డైరెక్టర్ ఆచార్య జీవీ సుబ్బారెడ్డి నేతృతంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లాకు చెందిన పోలీస్ అధికారులు బి. శాంసన్, అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, పి సుభద్ర, మహిళా అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, ఏ రాజశేఖర్ పోలీస్ కానిస్టేబుల్, యు. అనితమ్మ మహిళా పోలీస్ కానిస్టేబుల్ తదితరులు విచ్చేసి విద్యార్థినిలు తమ చుట్టూ ఉన్న ప్రపంచంలో జరిగే సైబర్ నేరాలు మరియు అనేక ఆకృత్యాలను నివారించడంలో తీసుకోవలసిన పలు జాగ్రత్తల గురించి స్త్రీ శక్తి యాప్ ద్వారా ఎలా వివిధ ప్రభుత్వ అధికారులను సంప్రదించాలో అన్ని విషయాలు వివరించారు. ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి గోపీనాథ్, డిప్యూటీ రిజిస్ట్రార్ సిబి దుర్గాప్రసాద్, సూపరింటెండెంట్ ఎండి నాగభూషణం, మహిళ బోధన బోధనేతర సిబ్బంది విద్యార్థినులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని జేఎన్టీయూ ఓటిపిఆర్ఐ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎస్ లహరి పర్యవేక్షించారు.

# టెన్త్, ఇంటర్మీడియట్ పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించేలా దృష్టి సారించండి

**- జిల్లా సాంఘిక సంక్షేమ వార్డెన్ల సమావేశంలో డిడి కుష్బూ కొఠారి**





**- అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** త్వరలో ప్రారంభం కానున్న టెన్త్, ఇంటర్మీడియట్ పరీక్షలలో, జిల్లాలోని సాంఘిక సంక్షేమ హాస్టల్స్ విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించేలా ఏ ఎస్డబ్ల్యూ ఓ లు, వార్డెన్లు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా సాంఘిక సంక్షేమ డిడి కుష్బూ కొఠారి సూచించారు. గురువారం స్థానిక బీసీ స్టడీ సర్కిల్ కార్యాలయంలో నిర్వహించిన ఏఎస్ డబ్ల్యూ ఓలు, వార్డెన్ లతో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిడి కుష్బూ కొఠారి మాట్లాడుతూ జిల్లాలో సాంఘిక సంక్షేమ వసతి గృహాలను వార్డెన్లు పరిశుభ్రంగా ఉంచాలని, విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వారికి నాణ్యతమైన ఆహారం, వసతి, సురక్షిత తాగునీరు అందించాలని సూచించారు. వార్డెన్లు క్రమం తప్పకుండా హాస్టల్లో ఉండి... రికార్డులను పక్కాగా నిర్వహించాలని, విధులలో నిర్లక్ష్యం వహించవద్దని, ఇప్పటికే రాష్ట్ర అధికారులు ఐ విఆర్ఎస్ ద్వారా ప్రజాభిప్రాయ సేకరణ జరుగుతోందని, నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. హెచ్విటిఎస్ యాప్ లో ఎప్పటికప్పుడు హాస్టల్స్ ఫోటోలు, వివరాలను అప్లోడ్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ డబ్ల్యూ ఓలు రామ్మోహన్, శ్రీనివాసులు, రాము నాయక్, వార్డెన్లు పాల్గొన్నారు.

# కళాకారుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో సంగీత విభావరి



**హిందూపురం మేజర్ న్యూస్:-** కళాకారుల ఐక్య వేదిక ఆధ్వర్యం లో స్థానిక పట్టణం లోని కెవిఆర్ ఫంక్షన్ హాల్ లో కళాకారుల ఐక్యవేదిక అధ్యక్షులు డాక్టర్ పూల తోట శివకుమార్ ఆధ్వర్యంలో గురువారం సంగీత విభావరి ఘనంగా నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కన్నడ నటుడు హీరో డాక్టర్ పద్మనాభన్, అక్షయా చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ అధ్యక్షులు, హైకోర్టు న్యాయవాది శాంతమ్మ , స్నేహ సంజీవిని, సంస్థ ఫౌండర్ అధ్యక్షురాలు వర్ష, హిందూపురం మున్సిపల్ చైర్మన్ రమేష్ కుమార్ , బిజెపి రాష్ట్ర నాయకులు చలపతి ,ఎంవి త్యాగరాజు పాలిటెక్నిక్ అధ్యాపకులు, హాజరైనారు సినీ నటుడు డాక్టర్ వీకే నరేష్ బిజీగా ఉన్నందువలన హాజరు కాలేకపోయారు. వీడియో కాల్ లో అందరినీ పలకరించారు. కళాకారుల ఐక్యవేదికవేదిక అధ్యక్షులు పూలతోట శివకుమార్ ను ఘనంగా సన్మానించారు .గాయకులు పాడిన దేశభక్తి గేయాలు ,గీతాలు అందరిని ఆదరించాయి. కార్యక్రమంలో పూల తోట శివకుమార్, దేవాంగం శంకరప్ప, ఏ ఎస్ ఐ మల్లేష్ దయానంద్ ,రాజు మెలోడీస్ సుబ్బరాజు, ఎర్రప్ప, సంపూర్ణమ్మ, ఎస్సార్ విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

జనం కోసమే
నేటి దినపత్రిక సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

# హనుమద్ వాహనంపై రంగనాధుడు



**గుత్తి, మేజర్ న్యూస్ :** మండలంలోని తొండపాడు రంగనాధ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం నాల్గోవ రోజు రంగనాధుడు సింహ వాహనం పై దర్శినిమించారు. ఈ సందర్భంగా శ్రీదేవి భూదేవి సహిత రంగనాధుడి ఉత్సవ విగ్రహాలను పుష్పాలతో ప్రత్యేకంగా అలం కరించి చిన్న రథంలోసింహ వాహనంపై ఉంచి జమ్మిచెట్టు వరకు ఊరేగింపు చేశారు. అలయ అర్చకులు రవికుమార్, చేతన్ వర్మ, లిఖిల్ వర్మ, ఉదయ్ కుమార్ లు వేకువజామున నుంచి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాదాయశాఖ అధికారిని శోభ, అలయ. కమిటీ మాజీ చైర్మన్ రంగస్వామి రెడ్డి యాదవ్, మండలం కన్వీనర్ లక్ష్మీ రంగయ్య, సిబ్బంది రామకృష్ణ, బాలుమేహన్ లు బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు పరిశీలించారు. సిఐ రామారావు, ఎస్ఐ సురేష్, తిరుపాలు సిబ్బందితో బందోబస్తును ఏర్పాటు చేశారు.

# అభివృద్ధి పనులకు అహుడ నిధులు..

**అనాథరైజ్డ్ లేఔట్లపై కఠిన చర్యలు చేపట్టండి..**
**గ్రీవెన్స్ లో పలు అర్జీలను స్వీకరించిన చైర్మన్ టీసీ వరుణ్, వైస్ చైర్ పర్సన్ జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్**



**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి** హిందూపురం, పెను గొండ ప్రాంతాల్లో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు మంజూరు చేస్తున్నట్లు అహుడ చైర్మన్ టిసి వరుణ్ తెలిపారు. గురువారం అహుడ కార్యాలయంలో చైర్మన్ టిసి వరుణ్, వైస్ చైర్పర్సన్, జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్ గ్రీవెన్స్ కార్యక్రమాన్ని నిర్వహించి, వివిధ సమస్యలపై పలు అర్జీలను స్వీకరించారు. గ్రీవెన్స్ కు వచ్చే ప్రతి సమస్య పరిష్కారం కావాలని వారు అధికారులను ఆదేశించారు. అనంతరం కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో వారు రెవెన్యూ, ప్లానింగ్, ఇంజనీరింగ్, అకౌంట్స్ విభాగాలకు చెందిన అధికారులకు పలు సూచనలు చేశారు. పంచాయతీ కార్యదర్శులకు లక్ష్యాలను నిర్దేశించి అనధికార లే అవుట్ లు, అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అహుడ ఎం ఐ జి లేఔట్లలో మిగిలిన ఫ్లాట్లకు త్వరలోనే ఈ యాక్షన్ నిర్వహించేలా ప్రణా ళిక సిద్ధం చేయాలన్నారు. ప్రతి లేఔట్ లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేయాలని చైర్మన్ టిసి వరుణ్ ఆదేశించారు. కార్యక్రమంలో అహుడ కార్యాలయ అదికారులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరణ చేయాలి..



**కూడేరు మేజర్ న్యూస్:**-కూడేరు మండలం యందు గురువారం ఎంపీడీవో కార్యాలయం ఆవరణంలో ఉన్న అంబేద్కర్ విగ్రహం దగ్గర ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం కృష్ణమూర్తి ఆధ్వర్యంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరణ చేయాలని, కష్టజీవుల పొట్టలు కొట్టే.వి బి జీ రాంజీ చట్టాన్ని రద్దు చేయాలని ఫిబ్రవరి 2వ తేదీన అనంతపురం నగరంలోని వీకే మెమోరియల్ హాల్ హెచ్.ఎల్.సి ఆఫీస్ ఎదురుగా జరిగే రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని కరపత్రాలు విడుదల చేయడం జరిగింది.

ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం కృష్ణమూర్తి మాట్లాడుతూ ఫిబ్రవరి 2వ తేదీన జరిగే రాష్ట్రస్థాయి సదస్సుకు అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం ఆలిండియా ప్రధాన కార్యదర్శి బి వెంకట్ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి వి వెంకటేశ్వర్లు, మహిళా వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కన్వీనర్ వీ శివ నాగరాణి,రాష్ట్ర కమిటీ సభ్యులు వివిధ జిల్లాల నుండి ముఖ్యమైన నాయకులు వ్యవసాయ కూలీలు ఉపాధి హామీ కార్మికులు ఈసదస్సు లో పాల్గొంటారు అన్నారు. ముఖ్యంగా 2006 ఫిబ్రవరి 2వ తేదీన అనంతపురం జిల్లాలో నార్పల మండలం బండ మీద పల్లిగ్రామంలోఎంతోప్రతిష్టాత్మకంగా ఈ చట్టాన్ని ప్రారంభించి అనంతపురం జిల్లా లాంటి వెనుకబడిన జిల్లాలకు వ్యవసాయ కార్మికులకు ఉపాధి హామీ కూలీలకు ఉపాధి హామీ చట్టం ఒక వరము లాగా ఉన్నదని ఈ చట్టం వచ్చిన తర్వాత వ్యవసాయ కార్మికులను పేదలలోనూ చాలా మార్పులు వచ్చాయని, అభివృద్ధి జరిగిందని వలసలు ఆత్మహత్యలు తగ్గాయని, రైతుల పొలాల్లో ఉద్యాన పంటలు హార్టికల్చర్ బాగా డెవలప్ అయిందన్నారు, కేంద్ర ప్రభుత్వ లెక్కల ప్రకారం మన రాష్ట్రంలో 71 లక్షలు మంది ఈ పథకం ద్వారా లబ్ధి పొందుతున్నారు అన్నారు. అత్యధిక మంది కూలీలు పేద రైతులకు ప్రయోజనం కలిగే ఈ చట్టంలో సమాన పనికి సమాన వేతనం అమలవుతున్న ఏకైక చట్టం ఉపాధి హామీ చట్టం మాత్రమే అన్నారు ఇలాంటి చట్టాన్ని మరింత పటిష్టంగా అమలు పరచాల్సినది పోయి కేంద్రంలో ఎన్డీఏ కూటమి బిజెపి ప్రభుత్వం రెండవసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ చట్టాన్ని ఎత్తేయాలని అనేక మార్పులు తీసుకువచ్చి మహాత్మా గాంధీ పేరు మీద ఉన్న చట్టాన్ని విబిజీ రామ్ జీ అనే పేరుతో మార్పు చేసి రాష్ట్రాలకు అదనంగా ఉపాధి నిధులలో 40 శాతంపెంచి సంవత్సరములు రెండు నెలలు పనులు పెట్టకూడదని నిబంధనలు తీసుకురావడం చాలా దుర్మార్గమని, వ్యవసాయ కూలీలు పని అడిగే హక్కును కోల్పోతారని ఈ కొత్త చట్టం రాష్ట్రానికి భారం, కార్పొరేట్లకు లాభంలో ఉన్నదని అందుకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 2వ తేదీన వీకే మెమోరియల్ ఆల్ నందు రాష్ట్ర స్థాయి సదస్సు నిర్వహిస్తున్నామని ఈ సదస్సుకు మండలం లోని ఉపాధి హామీ కూలీలు వ్యవసాయ కార్మికులు ఉపాధి హామీ మెట్లు చిన్న సహకార రైతులు పేదలు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారుఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు కరీం సాబ్, రాధాకృష్ణ, నాగేష్,సంగప్ప, రామాంజినేయులుతదితరులు పాల్గొన్నారు.

# ఐసిడిఎస్ కోఆర్డినేటర్ నరేంద్ర రెడ్డి పై చర్యలు తీసుకోవాలి..

**-తక్షణమే సస్పెండ్ లేదా డిస్మిస్ చేయాలి**
**-బహుజన్ సమాజ్ పార్టీ ధర్మవరం నియోజకవర్గ ఇన్చార్జ్ సాకే. వినయ్ కుమార్ డిమాండ్**



శ్రీసత్యసాయిజిల్లాప్రతినిధి మేజర్ న్యూస్:శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం పట్టణంలోని ఐసిడిఎస్ కార్యాలయంలో కోఆర్డినేటర్ గా పనిచేస్తున్న నరేంద్ర రెడ్డి పై పూర్తిస్థాయిలో విచారించి తక్షణమే సస్పెండ్ లేదా డిస్మిస్ చేయాలని బీఎస్పీ ధర్మవరం నియోజకవర్గ ఇన్చార్జ్ సాకే వినయ్ కుమార్ డిమాండ్ చేశారు. గత వారం రోజులుగా జరుగుతున్న పరిణామాల అనుగుణంగా జిల్లా కలెక్టర్ తీసుకున్న బదిలీ చర్యలను బహుజన్ సమాజ్ పార్టీ స్వాగతించిందన్నారు. అయితే మహిళా ఉద్యోగులపై ఆరోపణలు నేపథ్యంలో కఠినమైన చర్యలు తీసుకోకపోతే భవిష్యత్తులో మరింత రెచ్చిపోయే అవకాశాలు ఉంటాయని ఆయన పేర్కొన్నారు. సీడీపీఓ పై ఎటువంటి విచారణ లేకుండానే చర్యలు తీసుకోవడం వెనుక భారీ ముతలబు జరిగిందని ఆయన ఆరోపించారు..ధర్మవరం సీడీపీఓ ఎర్రిలక్ష్మిని ఏసీడీపీఓగా సోమందేపల్లి ప్రాజెక్టుకు బదిలీ చేశారు.గతంలో పిడిగ పని చేసిన శ్రీదేవి విచారణలో జరిపి క్లీన్ చిట్ ఇచ్చింది,మరియు అర్జెడి విచారణ నిమిత్తం రెండు నెలల ముందు ఎటువంటి అక్రమాలు లేవని తెల్పిందన్నారు. శనివారం పీడీ ప్రమీల విధానంలో తీసుకున్న నిర్ణయాల వెనుక ఉన్న కారణాలను విశ్లేషించి పిడి పై తగు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. శనివారం ఆర్జెడి వస్తున్న నేపథ్యం లో ఈ యొక్క చర్యలు తీసుకున్నారు. ఈ చర్యలపై స్థానిక ఎమ్మెల్యే సత్య కుమార్ యాదవ్ కూడా స్పందించి ఉంటే బాగుండేదన్నారు. నిజాయితీగా పనిచేసే అధికారులను బదిలీ చేయించి తిమింగలాలను ధర్మవరానికి బదిలీ చేయడం చూస్తుంటే ఇక్కడ కూటమి ప్రభుత్వం కూడా తిమింగలాలతో చేతులు కలిపారా అన్న అనుమానాలు రేకెత్తిస్తున్నాయని ఆయన ఆరోపించారు. నరేందర్ రెడ్డిని సస్పెండ్ లేదా డిస్మిస్ చేసే విధంగా చర్యలు చేపట్టాలని అదేవిధంగా మంత్రికి పిడి ప్రమీల పైన ఫిర్యాదులు ఆధారాలతో సహ సమర్పించినప్పటికీ చర్యలు తీసుకుపోవడంలో ఆంతర్యం ఏముందో? వారికే తెలియాలని సాకే వినయ్ కుమార్ విమర్శలు చేశారు

# యువతి అదృశ్యం..

**పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు..**

**రామగిరి మేజర్ న్యూస్:** మండల పరిధిలోని ఎం.సి. పల్లి గ్రామానికి చెందిన ఓ యువతి అదృశ్యమైనట్లు రామగిరి పోలీసులు తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి.ఎం.సి. పల్లి గ్రామానికి చెందిన హరిజన అంజారప్ప (46) తన కుటుంబంతో కలిసి గత నాలుగేళ్లుగా బెంగళూరులో నివాసముంటూ స్వీపర్ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. వారు అప్పుడప్పుడు తమ స్వగ్రామమైన ఎం.సి. పల్లికి వచ్చి వెళ్తుంటారు. ఈ క్రమంలోనే జనవరి 27న కుటుంబ సభ్యులందరూ గ్రామానికి వచ్చారు.

**పెళ్లి ప్రస్తావనే కారణమా?**

అంజారప్ప తన కూతురు నాగవేణి (21) కి వివాహం చేయాలని నిశ్చయించి, ఆ విషయమై ఇంట్లో చర్చలు జరుపుతున్నారు. అయితే, గురువారం తెల్లవారుజామున సుమారు 3 గంటల ప్రాంతంలో నాగవేణి ఎవరికీ చెప్పకుండా ఇంటి నుండి బయటకు వెళ్లిపోయింది. కుటుంబ సభ్యులు గ్రామ పరిసరాల్లోనూ, బంధువుల ఇళ్లలోనూ గాలించినప్పటికీ ఆమె ఆచూకీ లభించలేదు.దీనిపై తండ్రి అంజారప్ప రామగిరి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి, నాగవేణి ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

# గాంధీ మార్గమే దేశానికి దారి

**- గాంధీ సందేశ్ యాత్రకు తలారి రంగయ్య సంఘీభావం**



**కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్:**- పట్టణం నుంచి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త, మాజీ ఎంపీ తలారి రంగయ్య గురువారం భారీ కాన్వాయ్ తో బయలుదేరి మాజీ మంత్రి ఎన్ రఘువీరారెడ్డి నీలకంఠాపురం నుండి హిందూపురం వరకు చేపట్టిన మహాత్మా గాంధీ సందేశ్ యాత్రకు అగ్రంపల్లి వద్ద మాజీ మంత్రిని కలిసి శ్రీశైలం మల్లన్న ప్రసాదాలు అందజేసి, సంఘీభావం తెలిపిన కళ్యాణదుర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త, మాజీ ఎంపీ తలారి రంగయ్య, ఈ సందర్భంగా తలారి రంగయ్య మాట్లాడుతూ గాంధేయ మార్గంలో సాగుతున్న ఈ యాత్ర నిర్విఘ్నంగా సాగాలని, ప్రజల్లో శాంతి సందేశాన్ని నింపాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళ్యాణదుర్గం నియోజకవర్గ వైఎస్సీపీ నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# పరిటాల సునీతమ్మ సహకారంతో పేరూరు గ్రామంలో సిసి రోడ్డు నిర్మాణ పనులకు శ్రీకారం



**రామగిరి మేజర్ న్యూస్:** పరిటాల సునీతమ్మ సహకారంతో పేరూరు గ్రామంలో సిసి రోడ్డు నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టడం శుభపరిణామం అని గ్రామ కమిటీ అధ్యక్షులు వడ్డే సుబ్బు తెలిపారు.రాప్తాడు నియోజకవర్గ మాజీ మంత్రి, ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ సహకారంతో, రామగిరి మండలం పేరూరు గ్రామం నుండి కురుగుంట కాలనీ వరకు నూతనంగా నిర్మించనున్న సిసి రోడ్డు పనులకు గురువారం భూమి పూజ ఘనంగా నిర్వహించారు.గ్రామస్తుల చిరకాల కోరికను మన్నించి, రవాణా సౌకర్యాలను మెరుగుపరిచే దిశగా ఈ రోడ్డు నిర్మాణాన్ని చేపట్టారు. చాలా కాలంగా పెండింగ్ లో ఉన్న ఈ రోడ్డు పనులను ప్రారంభించడం పట్ల పేరూరు గ్రామం మరియు కురుగుంట గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొని శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బూత్ ఇంచార్జ్ శ్రీనివాసులు, తెలుగు యువత రామాంజనేయులు, సుబ్రహ్మణ్యం,నాగరాజు, బాబు, కిష్టప్ప, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# రామగిరిలో ఘనంగా పత్రికా దినోత్సవం

**సీనియర్ జర్నలిస్టులకు సన్మానం**



**రామగిరి, మేజర్ న్యూస్** సమాజ హితం కోరే వార్తలతో ప్రజలను చైతన్యపరచడంలో జర్నలిస్టుల పాత్ర అమోఘమని పలువురు వక్తలు కొనియాడారు. జాతీయ పత్రికా దినోత్సవాన్ని పురస్కరించుకొని రామగిరి మండల కేంద్రంలో విలేకరుల సన్మాన కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది.

**ప్రసాద్, సుబ్బరాయుడులకు ఘన సన్మానం:**

ఈ సందర్భంగా రామగిరి మండల ఆంధ్రజ్యోతి సీనియర్ రిపోర్టర్ ప్రసాద్ మరియు వార్త రిపోర్టర్ సుబ్బరాయుడులను వారి సుదీర్ఘ సేవలకు గుర్తింపుగా శాలువాలతో ఘనంగా సన్మానించారు. వృత్తి పట్ల వారు చూపిస్తున్న నిబద్ధత యువ జర్నలిస్టులకు స్ఫూర్తిదాయకమని ఈ సందర్భంగా వక్తలు పేర్కొన్నారు.

**పాల్గొన్న ప్రముఖులు:**

ఈ కార్యక్రమంలో తోటి పాత్రికేయులు ఏబీఎన్ టీవీ రిపోర్టర్ నరేష్, సూర్య రిపోర్టర్ మధుసూదన్ గౌడ్, ఆంధ్రప్రభ రిపోర్టర్ వీర తదితరులు పాల్గొన్నారు. వీరు మాట్లాడుతూ.. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా సత్యం వైపు నిలబడి వార్తలు అందించడమే జర్నలిజం యొక్క పరమార్థమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, వివిధ పత్రికల ప్రతినిధులు మరియు ప్రజా సంఘాల నేతలు పాల్గొని రిపోర్టర్లకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి శివ చందు స్టూడియో ఫోటో గ్రాఫర్ శంకర్ శ్రీనివాసులు రవికుమార్ పాత్రికేయుని అభినందించారు

# ఏపీ వడియ రాజుల సంక్షేమ సంఘం రాష్ట్ర యువజన అధ్యక్షులుగా మంజుల సత్యనారాయణ నియామకం




**ధర్మవరం రూరల్ మేజర్ న్యూస్** ఆంధ్రప్రదేశ్ వడ్డెర/ వడియ రాజుల సంక్షేమ సంఘం రాష్ట్ర యువజన అధ్యక్షులుగా మంజుల సత్యనారాయణ అలియాస్ మహమ్మద్ సలీం నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షులు హైకోర్టు అడ్వకేట్ వేముల బేబీ రాణి పేర్కొన్నారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ ఈ అవకాశాన్ని కల్పించినందుకు రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షురాలు వేముల బేబీ రాణి కి, రాష్ట్ర ఉపాధ్యక్షులు సాతర్ల మంజునాథ్ కి ధర్మవరం నియోజకవర్గ అధ్యక్షులు మల్లెల నారాయణస్వామికి ధర్మవరం నియోజకవర్గ ఉపాధ్యక్షులు మల్లెల దివాకర్ కి, మల్లెల సుధాకర్ మల్లెల శ్రీనివాసులు కుంచపు చెంద్రాయుడు, బాటప్పకు కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలను అర్హులకు ఉండేలా కృషి చేస్తానని తెలిపారు.

## కల్తీ నెయ్యి దోషులపై

# కఠిన చర్యలు తీసుకోవాలి

**- టిడిపి నాయకుల డిమాండ్**

తనకల్లు, మేజర్ న్యూస్ :తిరుమల శ్రీవారికి సంబంధించిన లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వినియోగించారన్న ఆరోపణలపై బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలుగుదేశం పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. 68 లక్షల కిలోల కల్తీ నెయ్యితో సుమారు 20 కోట్లలడ్డూలు తయారు చేసి భక్తులకు పంపిణీ చేయడం ద్వారా హిందువుల మనోభావాలు దెబ్బతిన్నాయని ఆరోపించారు.ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఆదేశానుసారం గురువారం మండల పరిధిలోని బాలసముద్రం శివాలయాన్ని శుభ్రపరిచే తమ నిరసన వ్యక్తం చేసి నట్టు టిడిపి మండల కన్వీనర్ రెడ్డి శేఖర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వ కాలంలో దేవాలయాల పరిపాలనలో అనేక జరిగాయని ప్రపంచ ప్రసిద్ధిగాంచిన తిరుమల తిరుపతి దేవస్థానాల ప్రతిష్టను దిగజార్చే విధంగా నిర్ణయాలు తీసుకున్నారని ఆరోపించారు. టీటీడీ నెయ్యి టెండర్ల వ్యవహారంలో వారి అనుకూల కంపెనీలకు కాంట్రాక్టులు కట్టబెట్టా రని, ఈ కుంభకోణం లో సుమారు రూ.235 కోట్ల స్వామివారి నిధుల దుర్వినియోగం జరిగిందని ఆరోపించారు. గత ఐదేళ్లలో హిందూ దేవాలయాలపై దాడులు, ఆలయ ఆదాయాల దుర్వినియోగం,కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామివారి సేవలో నిర్లక్ష్యం



లేదా అపచారం జరిగి ఉంటే బాధ్యులు తప్పించుకోలేరని, ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపి నిజానిజాలు బయట పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ రెడ్డి శేఖర్ రెడ్డి, మాజీ కన్వీనర్ శంకర్ నాయుడు, మాజీ సింగల్ విండో అధ్యక్షుడు బాగేపల్లి చలపతి, మండల మహిళా అధ్యక్షురాలు తోట సరోజమ్మ, మండల ప్రధాన కార్యదర్శి కుంచె నాగేంద్ర ప్రసాద్, మాజీ సర్పంచ్ గోవిందు, మధుకర్ నాయుడు, క్లస్టర్ ఇంచార్జ్ పీజీ మల్లికార్జున, సొసైటీ డైరెక్టర్ ఉత్తన్న నాయక్, మాజీ ఎంపిటిసి రమణయ్య, వెంకట రమణ, ఎంపీటీసీ అమర్ కార్తికేయ, సుంకర మురళి, ఉపేందర్ రెడ్డి,వార్డు మెంబర్ దామోదర, పులి కంటి నరసింహులు, కుళ్లాయప్ప, రమణమ్మ, రవి, రెడ్డప్ప రెడ్డి, రమణ తదితరులు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్లు జాగ్రత్తలు పాటించాలి

**ఆటో డ్రైవర్లు ప్రయాణికులను సురక్షితంగా చేర్చాలి**
**వాహనాలపై పోలీసులు ప్రత్యేక దృష్టి**
**- గుంతకల్లు డిఎస్పి శ్రీనివాసులు**
**40మంది ఆటో డ్రైవర్లకు**
**మండల టిడిపి నాయకులు యూనిఫామ్ వితరణ**




**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** రోడ్డు ప్రమాదాలు అరికట్టడానికి లక్ష్యంగా జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాలు మేరకు రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా గురువారం గుంతకల్లు డీఎస్పీ ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డిఎస్పి శ్రీనివాసులు ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రత గురించి వివరించారు. రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరగడానికి ప్రధాన కారణాలు అతివేగం, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్లు ధరించక పోవడం, అలాగే సీట్ బెల్ట్ లు వాడకంలో నిర్లక్ష్యం, మద్యం సేవించి వాహనాలు నడపడం, రాస్ డ్రైవింగ్ చేస్తూ, మొబైల్ ఫోన్లలో మాట్లాడడం ప్రమాదకరమన్నారు. వాహనదారులు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే ప్రమాదాల నివారించవచ్చునని తెలిపారు. ఆటో డ్రైవర్లు పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోరాదన్నారు. చిన్న పాటి నిర్లక్ష్యం కూడా ప్రాణాంతకమే అన్నారు. ఆటోలకు తప్పనిసరిగా ఇన్సూరెన్స్, డ్రైవర్లకు డ్రైవింగ్ లైసెన్స్, యూనిఫాం లు తప్పనిసరి, లేని పక్షంలో చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా టిడిపి నాయకులు మల్లికార్జున, పెద్దతిప్పయ్య వారి ఆధ్వర్యంలో వారి సొంత ఖర్చులతో (ఉచితంగా 40 మంది) వారు పాల్గొని, ఆటో డ్రైవర్లకు యూనిఫామ్ లను డీఎస్పీ, ఎస్సై మరియు నాయకులు వారి చేతుల మీదుగా అందజేశారు. ఇందులో భాగంగా పోలీస్ స్టేషన్ ను గుంతకల్ డిఎస్పి శ్రీనివాస్ తనిఖీ నిర్వహించారు. అనంతరం రికార్డులను పరిశీలించి పెండింగ్లో ఉన్న కేసులను త్వరగా పూర్తి చేయాలని ఎస్ఐ శివకు సూచించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ మల్లికార్జున, పోలీసులు నాగరాజు, నగేష్, మోహన్, మహమ్మద్, తదితరులు పాల్గొన్నారు.

## దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి



**కదిరి, మేజర్ న్యూస్:** దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు ఫిబ్రవరి 12న తలపెట్టిన సార్వత్రిక సమ్మెకు మద్దతుగా గురువారం కదిరి మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ కిరణ్ కుమార్ కు సమ్మె నోటీసు ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు సమ్మె నోటీస్ ఇచ్చారు.ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై కార్మిక సంఘాలు ఫిబ్రవరి 12న తలపెట్టిన సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేయాలని, హైయిర్ అండ్ ఫైర్ విధానం రద్దు, 8 గంటల పని దినం అమలు, విద్యుత్ సవరణ బిల్లు 2025 రద్దుకై, ప్రభుత్వ రంగ పరిశ్రమల పరిరక్షణకు, కనీస వేతనాల పెంపుకై మతోన్మాద కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున కార్మిక చట్టాలు కేంద్ర ప్రభుత్వం తుంగలో తొక్కి కార్మిక హక్కు లను కాలరాస్తూ కొమ్ముగాస్తూ కార్పొ రేట్లకు అనుకూలమైన విధానాలను అమలు చేస్తూ కార్మిక రంగాన్ని మోసం చేస్తున్న కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా 12న కార్మికులందరూ సార్వత్రిక సమ్మెలో పాల్గొనాలని కోరారు. అన్ని రంగాల్లో ఉన్న కార్మిక, కర్షక, కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు ప్రతి కార్మికుడు సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి మధు నాయక్, కదిరి మున్సిపల్ యూనియన్ నాయకులు, నాగరాజు, సూరి తదితరులు పాల్గొన్నారు.

# రామాలయాన్ని శుద్ధి చేసిన టిడిపి నాయకులు



తలుపుల, మేజర్ న్యూస్ :కదిరి నియోజకవర్గ శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ ఆదేశాల మేరకు తలుపుల మండల కమిటీ ఆద్వర్యంలో తలుపుల రాములుస్వామి దేవాలయం వద్ద శుద్ధి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మండల టీడిపి కన్వీనర్ మేడశంకర్, బిసి సెల్ గంగరాజు,మాజీ కో కన్వీనర్ రాజారెడ్డి మాట్లాడుతూ గత 2019 - 24 మధ్య తిరుమలలో లడ్డూ ప్రసాదాన్ని కల్తీ చేయడం నిజమే అని సుప్రీంకోర్టు నియమిం చిన సిబిఐ సిట్ నిర్ధారించడం జరిగిందని, గత వైసిపి పరిపాలన మొత్తం అవినీతితోనే సాగిందని, ప్రస్తుతం 11సీట్లకు పరిమితం అయిన గాని వైసీపీ నాయకులకు జ్ఞానం రాలేదని తెలియజేస్తూ ఇలాంటి అవినీతితో కూడిన, చట్టం అంటే కనీస అవగాహన గౌరవం లేని ప్రతిపక్షం అంటే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మాత్రం అని తెల్పుతూ ఇలాంటి ప్రతిపక్షం వుండడం మన దురదృష్టం అని ఇప్పటికైనా వైసీపీ నాయకులకు మంచి బుద్ధి ప్రసాదించాలని దేవుని వేడుకోవడం జరిగింది.కార్యక్రమంలో తలుపుల మండల కన్వీనర్ మేడా శంకర్, మాజీ మండల కన్వీనర్ ముబారక్, మండల ప్రధాన కార్యదర్శి కొమ్మెర క్రిష్ణ,క్లస్టర్ ఇంచార్జ్ లు గంగరాజు, నారాయణ రెడ్డి, మాజీ కో కన్వీనర్ రాజా రెడ్డి,మాజీ మండల ప్రధాన కార్యదర్శి జయచంద్ర,జిల్లా బీసీ సెల్ గంగరాజు, సర్పెంచ్ శ్రీరామిరెడ్డి, బిజెపి వెంకటేష్, చౌదయ్య మార్కెట్ యార్డ్ డైరెక్టర్ రఘునాథ్ రెడ్డి, కొత్తచెర్వు చెర్మెన్ రాజారెడ్డి, విశ్వేశ్వర్ రెడ్డి, యూనిట్ ఇన్చార్జి రామాంజనే యులు,మాజీ తెలుగు యువత పూల లోకేష్, శ్రీశైలం రమణ, సాంబ, రాధ కృష్ణ, శంకర్ రెడ్డి, రామ్మోహన్, ఖాదర్ బీ,పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించిన ఎస్ఐ మల్లికార్జున్ రెడ్డి



ఓడిచెరువు, మేజర్ న్యూస్ :మండలంలోని తంగే డుకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారంశ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీఎస్. సతీష్ కుమార్ ఆదేశాలమేరకు ఎస్ఐ బి. మల్లికార్జున్ రెడ్డి విద్యార్థులకు చట్టా లపై అవగాహన కల్పించారు. పోక్సో చట్టం, బాల్య వివా హాలు, మహిళలపై జరిగే నేరాల పట్ల విద్యార్థులకు అవ గాహన కల్పించారు.

అత్యవసర నంబర్లుఆపద సమయంలో డయల్ 100/112, మహిళా హెల్ప్‌లైన్ 181, చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 మరియు సైబర్ క్రైమ్ ఫిర్యాదుల కోసం 1930 నంబ ర్లను సంప్రదించాలని సూచించారు. సురక్షిత యాప్‌లు 'శక్తి యాప్' ప్రాధా న్యతను వివరిస్తూ, ప్రతి విద్యార్థిని మొబైల్‌లో భద్రత కోసం ఈ యాప్‌ను కలిగి ఉండాలని తెలిపారు. సోషల్ మీడియా వినియోగంలో జాగ్రత్తలు, మంచి స్పర్శ చెడు స్పర్శ (గుడ్ టచ్– బ్యాడ్ టచ్) వంటి అంశాలపై సమగ్రంగా వివరించారు.విద్యార్థినులు చట్టాల పట్ల అవ గాహన కలిగి ఉంటేనే ఆత్మరక్షణతో పాటు సామాజిక నేరాలను అరికట్టవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ లోకేషన్,శంకర్, మహిళా పోలీస్ జయశ్రీ, ఉపాధ్యాయులు ,విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం పాఠశాల చదువుతున్న పదవతరగతి విద్యార్థులకు దాత కార్పెంటర్ లక్ష్మీ నారాయణ, ఎస్ఐబి మల్లికార్జున్ రెడ్డి చేతుల మీదుగా అట్టలు, పెన్నులు అందజేశారు. పలు సేవా కార్యక్రమం లో పాల్గొని దాతలు నుంచి విద్యార్థులకు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న మల్లెల రమేష్ ను ఎస్ఐ మల్లికార్జున్ రెడ్డి అభినందించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, ఉపాధ్యాయబృందం తిరుపాలు, పి ఈటి రాజేష్, మద్దక వారిపల్లి కిష్టప్ప, గౌనీపల్లి యువ సేవకులు మల్లెలరమేష్ తదితరులు పాల్గొన్నారు.





## కెనరా బ్యాంక్ సేవలను రైతులు, ప్రజలు సద్వినియోగం చేసుకోండి

**జిఎం పాండురంగ మితంత్య**

బెలుగుప్ప, మేజర్ న్యూస్ : కెనరా బ్యాంక్ సేవలను రైతులు ప్రజలు ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలని తిరుపతి సర్కిల్ జనరల్ మేనేజర్ పాండురంగ మితంత్య పేర్కొన్నారు. మండల పరిధిలోని నరసాపురం గ్రామంలో గురువారం కెనరా బ్యాంకు ను కొత్త బిల్డింగ్ లోకి మార్చడంతో నూతన బ్రాంచ్ ను జనరల్ మేనేజర్ మరియు అనంతపురం అసిస్టెంట్ జనరల్ మేనేజర్ శ్రీనివాసులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంకు సేవలను ప్రతి ఒక్కరు సద్విని చేసుకోవాలన్నారు. అలాగే రైతులకు క్రాప్ లోన్లు అందజేస్తామన్నారు. రైతులు ప్రజలకు బంగారు ఆభరణాల మీద తక్కువ వడ్డీతో రుణాలు అందజేస్తామన్నారు. ఖాతాదారు లు నగదును డిపాజిట్ చేసేవారు అలాగే బంగారు పై లోన్లు తీసుకున్న వారికి లాకర్లను కూడా భద్రంగా ఏర్పాటు చేశామన్నారు. కావున రైతులు, గ్రామ ప్రజలు కెనరా బ్యాంకును సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కెనరా బ్యాంక్ మేనేజర్ మురళీకృష్ణ, సిబ్బంది భాస్కర, మారెప్ప, టిడిపి నాయకులు ప్రసాదు, నరిగన్న గ్రామ పెద్దలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## ఉత్తమ అవార్డు గ్రహీతకు ఘన సన్మానం
# చేసిన ఎమ్మార్పీఎస్ నాయకులు

### ఆర్డీవో వసంత బాబు అంకితభావంతో పని చేస్తారు... ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

**కళ్యాణ్ దుర్గం రూరల్ మేజర్ న్యూస్ :** ఉత్తమ అవార్డు గ్రహీత కళ్యాణదుర్గం డివిజన్ ఆర్డిఓ వసంత బాబు కు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుల్లాయప్ప, చిన్ని కృష్ణయ్య, రఘు ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శి కుల్లాయప్ప మాట్లాడుతూ.... కళ్యాణదుర్గం ఆర్డీవో వసంత బాబు ప్రజలకు ప్రజా ప్రతినిధులకు,వారిదిగా ఉంటూ, అంకిత భావంతో తన వృత్తి పట్ల ప్రజలకు సేవలు అందించడంతో ప్రభుత్వం గుర్తించి ఉత్తమ అవార్డు ఇవ్వడం గర్వకారణమన్నారు. ప్రతి సోమవారం జిల్లా కలెక్టర్ ఆదేశాలను తూచా తప్పకుండా ఆర్డీవో వసంత్ బాబు గ్రీవెన్స్ డే ను నిర్వహించి, ఎన్నో సమస్యలతో వచ్చిన ప్రజలకు ప్రతి సమస్యను అధికారుల ద్వారా పరిష్కరించేందుకు ఆర్డిఓ వసంత బాబు కృషి చేశారని ఎమ్మార్పీఎస్ నాయకులు కొనియాడారు. అనంతరం ఆర్డీవో కార్యాలయంలో వసంత బాబుకు ఘన సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రాణాపాయ స్థితిలో ఉన్న ట్రాక్టర్ మెకానిక్‌కి సిమ్స్‌లో
# అరుదైన శాస్త్ర చికిత్స




**అనంతపురం, మేజర్ న్యూస్ జనవరి 29:** అనంతపురం జిల్లా కేంద్రంలో నూతనంగా బళ్లారి రోడ్ లో సిండికేట్ నగర్ రచనపల్లి లోనిర్మించిన సిమ్స్ (సాయినాథ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్) ఆసుపత్రిలో సర్జికల్ గ్యాస్ట్రోఎంట్రాలజీ వైద్యులు ఎన్ .మహమ్మద్ షాహిద్ అరుదైన క్రిటికల్ ఆపరేషన్ నిర్వహించారు. గుంతకల్ పట్టణానికి చెందిన రిజ్వాన్ వృత్తిరీత్యా ట్రాక్టర్ మెకానిక్ రిజ్వాన్ గత ఐదు సంవత్సరాలుగా తాగుడుకు బానిసై అతనికి క్లోమాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. ఈ విషయమై రిజ్వాన్ గతంలో కర్నూల్ లో శస్త్ర చికిత్స చేయించుకున్నాడు. అయినప్పటికీ అతని క్లోమం చుట్టూ కుళ్ళిన ద్రవం పేరుకుపోయి ఇన్ఫెక్షన్కు దారితీసింది. అనంతపురంలోని అనేక ఆసుపత్రిలో రిజ్వాన్ వైద్యం కోసం అక్కడికి వెళ్ళగా వైద్యం చేయడం కష్టమని అనేక ఆసుపత్రికి చెందిన వైద్యులు ఆపరేషన్ మరోసారి చేసేందుకు ముందుకు రాలేదు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న రిజ్వాన్ అనంతపురంలోని బళ్లారి రోడ్ లో నూతనంగా నిర్మించిన సిమ్స్ ఆసుపత్రి వైద్యులు అయినటువంటి సర్జికల్ గ్యాస్ట్రోఎంట్రాలజిస్ట్ ఎన్ మహమ్మద్ షాహిద్ డాక్టర్ సంజన డాక్టర్ విజయ్ కుమార్, అరుణ్ తదితరులను సంప్రదించగా ఇది కష్టతరమైన ఆపరేషన్ చేయాల్సి ఉందని క్లోమం చుట్టూ కుళ్ళిన ద్రవం పేరుకుపోయి ఇన్ఫెక్షన్ పూర్తిగా వ్యాప్తి చెందిందని రిజ్వాన్ ప్రాణానికి భరోసా ఇవ్వలేమని చెప్పారు.ఏది ఏమైనా ఆపరేషన్ నిర్వహించమని రిజ్వాన్ బంధువులు కోరగా కష్టతరమైన శాస్త్ర చికిత్స నిర్వహించేందుకు డాక్టర్ మహమ్మద్ షాహిద్ క్రిటికల్ కేర్ వైద్యుల బృందం డాక్టర్ ఏ .సంజన రెడ్డి, డాక్టర్ విజయ కుమార్ , అరుణ్,ముందుకు వచ్చారు. ఈనెల 14న ఈ కష్టతరమైన శస్త్ర చికిత్సను విజయవంతంగా నిర్వహించారు. రిజ్వాన్ న్ ప్రాణాపాయ స్థితి నుంచి బయటపడి ఈనెల 20న డిశ్చార్జ్ అయ్యారు. సాధారణంగా క్లోమం ఆపరేషన్ నిర్వహించాలంటే 10 లక్షల పైగా అయ్యేదని కానీ సిమ్స్ ఆసుపత్రిలో అరుదైన శస్త్ర చికిత్సను రెండు లక్షల కే నిర్వహించడం జరిగిందని రిజ్వాన్ కుటుంబ సభ్యులు పేర్కొన్నారు.

## న్యాయవాదుల హక్కుల కోసం
# రాజీలేని పోరాటం

### తొలి ప్రాధాన్యత ఓటు మాకే వేయండి
### బార్ కౌన్సిల్ ఎన్నికల్లో చలసాని అజయ్ కుమార్ పిలుపు



**కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్:** న్యాయవాదుల సంక్షేమం, హక్కుల పరిరక్షణే ధ్యేయంగా పోరాడతామని బార్ కౌన్సిల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఎన్నికల అభ్యర్థి, ఐఏఎల్ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర అధ్యక్షులు చలసాని అజయ్ కుమార్ స్పష్టం చేశారు. ఫిబ్రవరి 13న రాష్ట్రవ్యాప్తంగా జరగనున్న బార్ కౌన్సిల్ ఎన్నికల్లో తనకు తొలి ప్రాధాన్యత ఓటు వేసి కౌన్సిల్ సభ్యుడిగా గెలిపించాలని ఆయన న్యాయవాదులను కోరారు. ఈ సందర్భంగా గురువారం అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం బార్ అసోసియేషన్ పరిధిలో న్యాయవాదులతో కలిసి విస్తృత ప్రచారం నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 40,000 మంది న్యాయవాదులు 27 మంది సభ్యులను ఎన్నుకోనున్నారని, అందులో ఏడుగురు మహిళా సభ్యులు ఉండనున్నట్లు తెలిపారు. మొత్తం 143 మంది అభ్యర్థులు బరిలో ఉన్న ఈ ఎన్నికల్లో న్యాయవాదుల హక్కుల కోసం నిజాయితీగా పోరాడే వారికే తొలి ప్రాధాన్యత ఓటు వేయాలని పిలుపునిచ్చారు. న్యాయవాదులపై జరుగుతున్న దాడులు ఆందోళనకరమని, వారి భద్రత, రక్షణ కోసం ప్రత్యేక చట్టం అవసరమని ఆయన డిమాండ్ చేశారు. లైబ్రరీ సదుపాయాల కొరత, గదుల సమస్య, న్యాయమూర్తుల కొరత, పెండింగ్ కేసుల భారం వంటి సమస్యలతో న్యాయవాదులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. న్యాయవాదులకు హెల్త్ ఇన్సూరెన్స్, హౌసింగ్ స్కీమ్, కుటుంబ సభ్యుల పరిరక్షణ వంటి అంశాలపై గతంలో కార్యాచరణతో నిరూపించామని, భవిష్యత్తులో కూడా న్యాయవాదుల వెన్నంటే ఉంటామని అజయ్ కుమార్ భరోసా ఇచ్చారు. ఈ ప్రచార కార్యక్రమంలో ఐఏఎల్ మాజీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఐ.రవీంద్రనాథ్, ఐఏఎల్ జిల్లా అధ్యక్షుడు రసూల్, జిల్లా కార్యదర్శి ఎం.వేణుగోపాల్, జిల్లా ఉపాధ్యక్షులు కరణం తిప్పేస్వామి, కార్యవర్గ సభ్యులు ఎం.డి.సంజీవప్ప, సభ్యులు మల్లికార్జున, రమేష్, న్యాయవాదులు హరి చక్రవర్తి, ఎర్రిస్వామి, పట్టాభి తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ సందేశ్ యాత్రకు
# అడుగడుగునా సంఘీభావం

### పరిగి మండలంలో వెల్లువెత్తిన పార్టీలకతీత సంఘీభావం



**పరిగి మేజర్ న్యూస్ :** దేశ స్వాతంత్ర్యానికి మార్గదర్శకుడైన మహాత్మా గాంధీ ఆశయాలను నేటి తరానికి చేరవేయాలనే ఉన్నత లక్ష్యంతో మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, గాంధీయవాది డాక్టర్ ఎన్. రఘువీరా రెడ్డి చేపట్టిన మహాత్మా గాంధీ సందేశ్ యాత్ర పరిగి మండలంలో అపూర్వమైన ఆదరణను సొంతం చేసుకుంది. పార్టీలకతీతంగా ప్రజలంతా యాత్రకు సంఘీభావం తెలుపుతూ, గాంధీ ఆశయాల పట్ల తమ నిబద్ధతను చాటుకున్నారు. గురువారం ఉదయం మడకశిర మండలం బుల్లసముద్రం గ్రామంలో ప్రారంభమైన ఈ పాదయాత్ర, సాయంత్రానికి పరిగి మండలం అగ్రంపల్లి గ్రామం వద్ద మండలంలోకి ప్రవేశించింది. యాత్ర సాగిన మార్గమంతా సమీప గ్రామాల ప్రజలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో తరలివచ్చి పూల వర్షంతో స్వాగతం పలికారు. గ్రామ గ్రామాన గాంధీ జయంతి వాతావరణాన్ని తలపించేలా ఉత్సాహం వెల్లివిరిసింది. ఈ యాత్రలో



భాగంగా ధనాపురం ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో ప్రత్యేకంగా గాంధీజీ సందేశ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ సీనియర్ నాయకులు, రాజ్యసభ సభ్యులు తులసి రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ, “మహాత్మా గాంధీ శాంతి, అహింస అనే ఆయుధాలతోనే భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించారు. గాంధీజీ ఆశయాలు భారతీయుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయాయి. నేడు ఆ ఆశయాలను బలహీనపర్చే ప్రయత్నాలు జరుగుతున్నాయి. అటువంటి పరిస్థితుల్లో గాంధీ మార్గాన్ని కొనసాగించే బాధ్యత ప్రతి భారతీయుడిపై ఉంది. ముఖ్యంగా విద్యార్థులు గాంధీజీ జీవితం, సిద్ధాంతాలను లోతుగా తెలుసుకోవాలి” అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ సభ్యులు మురళీమోహన్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే సుధాకర్, కాంగ్రెస్ నాయకులు కేటీ శ్రీధర్ తదితరులు పాల్గొని పాదయాత్రలో డాక్టర్ రఘువీరా రెడ్డికి అండగా నిలిచారు. వారి ప్రసంగాలు యాత్రకు మరింత ఉత్సాహాన్ని నింపాయి. పాదయాత్ర ముగింపు సందర్భంగా సాయంత్రం కోడిగినహళ్లి గ్రామంలోని సేవ మందిర స్వచ్ఛంద సంస్థ ఆవరణలో యాత్ర బృందం రాత్రి బస చేసింది. శుక్రవారం ఈ యాత్ర హిందూపురం కి చేరుకుంటుంది, గాంధీ ఆశయాలను ప్రజల మధ్యకు తీసుకెళ్లే ఈ యాత్ర, సామాజిక చైతన్యానికి నూతన ప్రేరణగా నిలుస్తూ పరిగి మండలంలో చిరస్థాయిగా గుర్తుండిపోయే ముద్ర వేసింది.

## బ్రహ్మసముద్రం ఎస్సీ బాలుర హాస్టల్లో
# వసతుల కరువు, విద్యార్థుల జీవనం దుర్భరం



**అనంతపురం, మేజర్ న్యూస్ జనవరి 29:** మండల కేంద్రంలో ఉన్న ఎస్సీ బాలుర వసతి గృహంలో చదువుకుంటున్న విద్యార్థులు కనీస మౌలిక వసతులు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వము ఉచిత విద్య వసతి సౌకర్యాల పేరిట హాస్టల్ ఏర్పాటు చేసిన, క్షేత్రస్థాయిలో పరిస్థితి మాత్రం దయనీయంగా మారిందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. హాస్టల్లో తాగునీరు, పరిశుభ్రత, మరుగుదొడ్ల నిర్వహణ, నిద్రకు సరిపడా బెడ్లు, లైటింగ్ వంటి కనీస వసతులు కూడా పూర్తిస్థాయిలో లేవని విద్యార్థులు వాపోతున్నారు. ముఖ్యంగా మరుగుదొడ్ల పరిస్థితి అత్యంత దారుణంగా ఉండడంతో ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సరైన





నీటి సరఫరా లేక రోజు వారి అవసరాలకే ఇబ్బంది పడాల్సి వస్తుందని చెబుతున్నారు. చదువుపై దృష్టి పెట్టాల్సిన విద్యార్థులు వసతుల సమస్యలతో మానసిక ఒత్తిడికి గురి అవుతున్నారని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పేద కుటుంబాల నుంచి వచ్చిన పిల్లలు మంచి భవిష్యత్తు కోసం చదువుకుంటున్నారు. కానీ హాస్టల్లోని దయనీయ పరిస్థితులు వారి ఆశలకే అడ్డంకిగా మారుతున్నాయి అని వారు అంటున్నారు. సంబంధిత అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసిన సమస్యలు పరిష్కారం అవలేదని విద్యార్థుల ఆరోపణ, వెంటనే హాస్టల్లో తనిఖీ చేసి మౌలిక వసతులు కల్పించడంతోపాటు, విద్యార్థులకు ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకుంటారా?, లేక విద్యార్థుల కష్టాలు అలాగే కొనసాగుతాయి? అన్న ప్రశ్నలు ప్రజల్లో ఉత్పన్నమవుతున్నాయి.



## సీసీ రోడ్డు నాణ్యతను పరిశీలించిన అధికారులు

**రాయదుర్గం రూరల్ మేజర్ న్యూస్:** రాయదుర్గం మండల పరిధిలో జుంజురాంపల్లి మల్లాపురం గ్రామాలలో కొత్తగా నిర్మించిన సిసి రోడ్లను గురువారం చూసి అధికారి లోకన్నా క్యూ సి జే ఈ ఓబుల దాస్ మరియు రాయదుర్గం మండల్ జేఈ మునిస్వామి ఆధ్వర్యంలో రోడ్ల నాణ్యతను పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2025 26వ సంవత్సరంలో ఉపాధి హామీ నిధులతో కొత్తగా నిర్మించిన ఐదు సిసి రోడ్లను పరిశీలించామని పరిశీలనలో నాణ్యత మెరుగుగా ఉందని ఏవి నాణ్యత లోపించలేదని ఆయన పేర్కొన్నారు

## సచివాలయ ఉద్యోగం త్యాగం ఫలించింది- గ్రూప్- 2 తో ప్రభుత్వ సేవలోకి రాఘవేంద్ర



**కళ్యాణదుర్గం రూరల్ మేజర్ న్యూస్:-** నిరంతర కృషి, పట్టుదల ఉంటే లక్ష్యం తప్పక సాధ్యమవుతుందనే విషయాన్ని కళ్యాణదుర్గం మండలం బోయలపల్లి గ్రామానికి చెందిన వై. రాఘవేంద్ర నిరూపించాడు. వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చిన అతడు సచివాలయంలో వార్డ్ అడ్మిన్‌గా పనిచేస్తూనే ఉన్నత లక్ష్యంతో ఆ ఉద్యోగాన్ని వదిలి పూర్తిస్థాయిలో ప్రభుత్వ ఉద్యోగాల సాధనకు అంకితమయ్యాడు. ఆరు సంవత్సరాల నిరంతర శ్రమకు ఫలితంగా గ్రూప్--2 ప్రభుత్వ ఉద్యోగాన్ని సాధించి, విజయవాడలో చీఫ్ ఇంజనీర్ కార్యాలయంలో పోస్టింగ్ పొందాడు. వై రాఘవేంద్ర మాట్లాడుతూ... ఒ సి అభ్యర్థులకు ప్రభుత్వ ఉద్యోగాలు రావడం కష్టం అంటూ చాలామంది నిరుత్సాహపరిచారు. అయినా తల్లిదండ్రుల ప్రోత్సాహంతో నోటిఫికేషన్లు ఆలస్యమైనా ఆత్మవిశ్వాసం కోల్పోకుండా సిద్ధమయ్యాను. చివరకు విజయం దక్కింది" అని తెలిపారు. ఇకపై గ్రూప్--1, గ్రూప్--2 ఎగ్జిక్యూటివ్ ఉద్యోగాలే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు చెప్పారు. ఈ విజయానికి తల్లిదండ్రులు గోపాల్ చౌదరి, వై సుశీలమ్మ ముఖ్య కారణమని ఆయన పేర్కొన్నారు. "ఆర్థిక ఇబ్బందులు ఉన్నా నా చదువుకు ఎక్కడా తగ్గకుండా అండగా నిలిచారు" అని భావోద్వేగంగా తెలిపారు. రాఘవేంద్ర సాధించిన విజయం ప్రాంత యువతకు స్ఫూర్తిగా నిలుస్తూ, ప్రభుత్వ ఉద్యోగాలపై ఆశ కోల్పోయిన అనేకమందిలో కొత్త ఉత్సాహాన్ని నింపుతోంది.

## బాధితులకు అండగా ప్రభుత్వం -పరిటాల శ్రీరామ్

**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** ప్రజా సంక్షేమం అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడుతున్న కూటమి ప్రభుత్వం, అన్ని విధాల దెబ్బ తిన్న బాధితులకు అండగా ఉంటుందని, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని ధర్మవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ తెలిపారు. గురువారం ధర్మారం లోని తన క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన చెక్కులను అందజేశారు. మండల పరిధిలోని ఎస్ బ్రాహ్మణపల్లి కి చెందిన గణపర్తి ప్రణయ్ సిద్ధార్థకు రూ.1,05,1 08లు, ముదిగుబ్బ ఎస్సీ కాలనీకి చెందిన పుష్పలత కు 43,734 రూపాయలు, ఎనుములవారిపల్లి చెందిన ప్రమీలకు 67, 579 రూపాయలు, చిత్రవారిపల్లికి చెందిన చిన్న రాజాకు రూ.1,06,624లు, జొన్నల కొత్తపల్లికి చెందిన ఆంజనేయులుకు రూ.30785లు, ముఖ్య మంత్రి సహాయ నిధి నుండి మంజూరు కాగా వాటి సంబంధించిన చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ మనోహర్, కొట్ల బాబి, జగన్, నారాయణస్వామి పలువురు తెలుగు దేశం నాయకులు పాల్గొన్నారు.



## గంజాయికి వ్యతిరేకంగా ఎస్ ఎఫ్ ఐ, డివైఎఫ్ఐ సైకిల్ యాత్ర ప్రారంభం

### సైకిల్ యాత్ర ప్రారంభించిన ప్రముఖ డాక్టర్ విశ్వనాథ్ రెడ్డి

**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** అనంతపురం జిల్లాలో గంజాయిని నివారించాలనే ఉద్దేశంతో జిల్లా వ్యాప్తంగా భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ, భారత ప్రజాతంత్ర యువజన సంఘం ఆధ్వర్యంలో స్థానిక టవర్ క్లాక్ సెంటర్ వద్ద సైకిల్ యాత్ర ప్రారంభమైంది. ఈ సైకిల్ యాత్రను ప్రముఖ మానసిక వైద్యులు డాక్టర్ విశ్వనాథ్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ విశ్వనాథ్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పరమేష్, జిల్లా అధ్యక్షులు తరిమెల గిరి మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా యువత, విద్యార్థుల జీవితాలను నాశనం చేయడానికి గంజాయి మహమ్మారిని అమ్ముతూ గంజాయి ముఠా ప్రయత్నిస్తున్నదన్నారు. అనంతపురం నగరంలో ప్రముఖ కళాశాలలు, పాఠశాలల్లో విద్యార్థులే లక్ష్యంగా చాక్లెట్ల రూపంలోనూ సిగరెట్ల రూపంలోనూ ఫెవికాల్ రూపంలోనూ గంజాయిని అమ్ముతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చదువుకొని ప్రయోజకులవ్వాల్సిన విద్యార్థులు, సమాజంలో భావి భారత పౌరులుగా ఉన్నతంగా బ్రతకాల్సిన యువత గంజాయి ముఠా కబంధహస్తాల్లో చిక్కి బలి పశువులవుతున్నారన్నారు. రాజకీయ పార్టీల అండదండలతో గంజాయి ముఠా విచ్చలవిడిగా చెలరేగిపోతున్నారన్నారు. పాఠశాలలు కళాశాలలే టార్గెట్గా గంజాయి ముఠా రెచ్చిపోతుంటే పోలీసు వ్యవస్థ



నిద్రావస్థలో ఉన్నారని ఉదాసీనంగా వ్యవహరిస్తున్న పోలీసు వ్యవస్థ నిర్వీర్యమయ్యారన్నారు. ఇటువంటి తరుణంలో గంజాయి రహిత అనంతపురం సాధించాలనే ఉద్దేశంతో భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ, భారత ప్రజాతంత్ర యువజన సంఘం డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులను చైతన్య పరచాలని ఆకాంక్షతో అనంతపురం జిల్లా వ్యాప్తంగా 29వ తేదీ నుండి సైకిల్ యాత్ర నిర్వహిస్తున్నామన్నారు. ఈ యాత్రలో భాగంగా మొదటి రోజు అనంతపురం నగరంలో మొదలై నగరంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు సదస్సు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు వంశీ,ఓం నాథ్, నాగభూషణ్, సాయి, నరసింహ, నిఖిల్, భాస్కర్,తరుణ్, అరవింద్, జయకృష్ణ,కుళ్లాయప్ప, గణేష్,ప్రవీణ్ కార్తీక్, తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో రోడ్డు భద్రతపై అవగాహన

### విద్యాసంస్థల సిబ్బందికి హెల్మెట్లు పంపిణీ..

**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** అనంతపురం జిల్లా సింగనమల మండలం లోలూరు క్రాస్ వద్ద ఉన్న హైదరాబాద్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఆధ్వర్యంలో గురువారం రోడ్డు భద్రత.. మా బాధ్యత కార్యక్రమం నిర్వహించారు. అనంతపురం జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాల మేరకు సింగనమల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జి. కౌలుట్లయ్య హైదరాబాద్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ యాజమాన్యానికి సిబ్బందికి రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ప్రతి రోజు స్కూల్‌కు వచ్చే వారు తప్పనిసరిగా రోడ్డు భద్రత నియమాలు పాటించాలని సిఐ కౌలుట్లయ్య సూచించారు. ద్విచక్ర వాహనాలు నడిపే వారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని తెలిపారు. నాలుగు చక్రాల వాహనాలు నడిపే వారు సీటుబెల్ట్ ధరించాలి కోరారు. అధిక వేగం మానుకోవాలని పేర్కొన్నారు. స్పీడ్ బ్రేకర్లు, మలుపులు, ప్రమాదకర ప్రాంతాల్లో ప్రత్యేక జాగ్రత్తలు పాటించాలని అవగాహన కల్పించారు. మన ప్రాణాలు మన చేతుల్లోనే ఉన్నాయని, మనం సురక్షితంగా ఉంటేనే మన కుటుంబం సంతోషంగా ఉంటుందని సిఐ కౌలుట్లయ్య సందేశం ఇచ్చారు. రోడ్డు ప్రమాదాల వల్ల ఎన్నో కుటుంబాలు



నష్టపోతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరూ బాధ్యతగా వాహనాలు నడపాలని ఈ సందర్భంగా సిఐ తెలిపారు. ఈ సందేశాన్ని అందరికీ తెలియజేయాలనే ఉద్దేశంతో హైదరాబాద్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ యాజమాన్యం ఇలాంటి మంచి కార్యక్రమాల నిర్వహణకు ముందుకు రావడం హర్షించదగ్గ విషయమని హైదరాబాద్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ యాజమాన్యం ప్రత్యేక చొరవతో నిర్వర్తిస్తున్న సామాజిక బాధ్యతను కొనియాడారు. స్కూల్ పిల్లల నుంచి తల్లిదండ్రుల వరకు అందరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలని ఈ సందర్భంగా సి.ఐ కౌలుట్లయ్య సూచించారు. హైదరాబాద్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ జి.ఎం రామ సుబ్బారెడ్డి, సి.ఏ.ఓ ప్రతాప్ రెడ్డి, ఏ.జి.ఎం. శంకర్ నారాయణ, ప్రిన్సిపాల్ ఉమా, పాఠశాల బోధన బోధనేతర సిబ్బంది ఈ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యం

### - ఉచిత వైద్య శిబిరంలో అర్బన్ సీఐ

**రాయదుర్గం , మేజర్ న్యూస్:** రోడ్డు సేఫ్టీ మిషన్ లో భాగంగా "రోడ్డు ప్రమాదాల నివారణే" లక్ష్యంగా ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నట్లు అర్బన్ సీఐ జయానాయక్ తెలిపారు. జిల్లా ఎస్పీ పి. జగదీష్ ఆదేశాల మేరకు, డీఎస్పీ రవిబాబు సమక్షంలో రాయదుర్గం సీఐ జయా నాయక్ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం ఆటో డ్రైవర్లకు ఉచిత వైద్య శిబిరం మరియు ఉచిత కంటి పరీక్షల శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు 100 మంది ఆటో డ్రైవర్లకు ఖాకీ యూనిఫార్ములను పంపిణీ చేశారు. అనంతరం ఆటో వాహనాలపై రోడ్డు సేఫ్టీ స్టిక్కర్లను అతికించారు. డ్రైవర్లు తప్పనిసరిగా పాటించాల్సిన రోడ్డు భద్రతా నియమాలు, ట్రాఫిక్ నిబంధనలపై పోలీసులు అవగాహన కల్పించారు. డ్రైవర్ల ఆరోగ్య పరిరక్షణ ద్వారా రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే ఈ కార్యక్రమ



ప్రధాన ఉద్దేశమని సీఐ తెలిపారు. వాహనదారులు అతివేగం తగ్గించి, తమపై ఆధారపడిన కుటుంబాల భద్రతను దృష్టిలో ఉంచుకుని జాగ్రత్తగా వాహనాలు నడపాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని హెచ్చరించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కారు డ్రైవర్లు సీట్ బెల్ట్ వినియోగించాలన్నారు. ట్రాఫిక్ నిబంధనలు జరిమానాల కోసం కాకుండా ప్రాణ రక్షణ కోసం అనే విషయాన్ని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చేర్మెన్ ఉండాల హనుమంత రెడ్డి , పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుపులేటి రాజు ,డాక్టర్ శ్రీరామ రెడ్డి , ఎస్ఐ ప్రసాద్ , ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

## రాగులపాడు కాలువకు బడ్జెట్లో నిధులు కేటాయించాలి

**గుంతకల్ అర్బన్, మేజర్ న్యూస్ :** రాగులపాడు కాలువకు బడ్జెట్లో నిధులు కేటాయించాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డి జగదీష్, హరినాథ్ రెడ్డి కోరారు. అమరావతి లోనే సచివాలయంలో ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవులను సిపిఐ నాయకులు గురువారం. కలిశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గుంతకల్లు, ఉరవకొండ నియోజకవర్గం లోని చెరువులకు నిరంధించేందుకుగాను రాగులపాడు మైన్ కెనాల్ నుండి కాలువకు నీరు అందించేందుకు గత కొన్ని సంవత్సరాల కిందటే అడ్మినిస్ట్రేషన్ అనుమతిని మంజూరు చేసినట్లు తెలిపారు. గత ప్రభుత్వం కాలువ పనులు చేపట్టుటకు ఫైనాన్స్ అప్రూవల్ ఇస్తూ టెండర్ కి కూడా పిలిచి కాంట్రాక్టర్కు పనులు కూడా అప్పగించినట్లు పేర్కొన్నారు. కానీ నిధులు మంజూరు చేయకపోవడం వల్ల పనులు జరగలేదని, గుత్తేదారులు పనులు ప్రారంభించలేదని తెలియజేశారు. కావున కాలువ పనులకు భూ సేకరణకు నిధులు ప్రస్తుతం ప్రవేశపెట్టబోయే బడ్జెట్లో మంజూరు చేయాలని కోరారు.





## రోడ్లు, డ్రైనేజీలు సౌకర్యాలతో
# మున్సిపాలిటీలో అభివృద్ధి జోరు

**కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్ :** శాసనసభ్యులు అమిలినేని సురేంద్రబాబు సహకారంతో గురువారం 15 వార్డులో మున్సిపల్ చైర్ మెన్ తలారి గౌతమి సోమశేఖర్ ఆధ్వర్యంలో డ్రైనేజీ పనులకు భూమి పూజ, అనంతరం మున్సిపల్ చైర్మన్ తలారి గౌతమి మాట్లాడుతూ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ శాసనసభ్యులు అమిలినేని సురేంద్రబాబు సహకారంతో ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడమే నా లక్ష్యం, నన్ను గెలిపించిన 15వ వార్డు ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా, వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శంగా తీర్చి దిద్దుతానని మున్సిపల్ చైర్మన్ తలారి గౌతమి సోమశేఖర్ స్పష్టం చేశారు. ఎన్నికల సమయంలో వార్డు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడమే తన ప్రథమ కర్తవ్యం అని, వార్డుల మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తున్నామని, డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచడం ద్వారా పారిశుద్ధ్య సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని, తనపై నమ్మకంతో గెలిపించిన ప్రజల రుణం అభివృద్ధి పనుల ద్వారా తీర్చుకుంటానని, ఈ సందర్భంగా ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వాల్మీకి రాష్ట్ర డైరెక్టర్ వై పి రమేష్, జిల్లా పార్లమెంట్ కార్యదర్శి కొలిమిషామీర్, మున్సిపల్ కమిషనర్ వంశీకృష్ణ భార్గవ్, వార్డు ప్రముఖ నాయకులు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా చైర్మన్ లక్ష్మీనారాయణ జన్మదిన వేడుకలు

మడకశిర, మేజర్ న్యూస్: స్థానిక పట్టణంలో ఉన్న ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద గురువారం ఆంధ్రప్రదేశ్ కుంచిటిగా వక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ జన్మదిన వేడుకలను నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. అనంతరం చైర్మన్ లక్ష్మీనారాయణకు వారు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకలలో భాగంగా స్థానిక పట్టణంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న రోగులకు గుండుమల మాజీ సర్పంచ్ చంద్రప్ప ఆధ్వర్యంలో నాయకులు రోగులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. అనంతరం ఆమిదాల గొంది గ్రామంలో ఉన్న శ్రీ వెంకటేశ్వర వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించి పండ్లను వృద్ధులకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి , గుండుమల మాజీ సర్పంచ్ శ్రీ చంద్రప్ప, తెదేపా నాయకులు, అభిమానులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి...
# మరొకరికి తీవ్ర గాయాలు..



**లేపాక్షి మేజర్ న్యూస్:-** లేపాక్షి పోలీస్ స్టేషన్ పరిధిలోగల చోళ సముద్రం గ్రామం వద్ద రోడ్డు ప్రమాదంలో ఫోటోగ్రాఫర్ మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది , స్థానికులు తెలిపిన వివరాల మేరకు లేపాక్షి వైపు నుండి హిందూపురం కు వెళ్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుందని తెలిపారు, ఎదురుగా వస్తున్న ట్యాంకర్ ను తప్పించబోయి శమీ 44 అనే ఫోటోగ్రాఫర్ అక్కడికక్కడే మృతి చెందాడు , గిరి కి తీవ్ర గాయాలు కాగా హైవే అంబులెన్స్ ద్వారా హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు, అక్కడినుండి మెరుగైన చికిత్స కోసం అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు సమాచారం, ఈ విషయమై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## రసరమ్యంగా సాగిన
# అష్టావధానం

**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి:** అష్టావధానం తెలుగు సాహిత్యంలో ఒక మకుటం లాంటిది. ఎనిమిది మంది ప్రశ్నించేవారు ఏకకాలంలో సమాధానపరుస్తూ.. అత్యున్నత ఏకాగ్రత, పాండిత్యంతో సాగే సాహిత్య ఆహ్లాద మనో రంజకంగా సాగే విన్యాసం. ప్రధానంగా భారతీయ సంస్కృతి, పురాణేతిహాసాలను ప్రతిబింబించే కళా రూపం. అనంతపురంలోని శారద నగర్ శ్రీ శృంగేరి శంకరమఠంలో వజ్రోత్సవ భారతి, ఆలయ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని అవధాన సప్తకము నిర్వహించారు. రెండు రోజులలో భాగంగా గురువారం ఉదయం 9 గంటలకు ప్రారంభమై రాత్రి 8 గంటల వరకు నాలుగు విభాగాలుగా అవధాన కార్యక్రమాలను, యాగశాలలో హోమాలు నిర్వహించారు. యాగశాలలో గణపతి పూజ, గోపూజ, గణపతి హోమం ను నిర్వహించారు. అవధానంలో ఉదయం డాక్టర్ బలుసు అపర్ణ, రాంబట్ల పార్వతీ శ్వర శర్మ, ఎర్రం శెట్టి ఉమామహేశ్వర్, విశ్వంత్, పాల్గొన్నారు. అవగాహన కార్యక్రమంలో విశిష్ట అతిథులుగా ఆచార్య శలాక



రఘునాథ శర్మ , మహాదేవ మణి, నరాల రామిరెడ్డి పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి డాక్టర్ మాడుగుల ప్రపుల్ల రాసిన ఆకాశవాణిలో నా వాణి పుస్తక ఆవిష్కరణ చేశారు. అవగాహన కార్యక్రమానికి శలాక రఘునాథ ఆధ్వర్యంలో అవధాన కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. అవధాని ఆశువుగా పద్యాలు పూరించడం, సమస్యా పూరణం, వర్ణన, నిషిద్ధాక్షరి వంటి వివిధ అంశాలను ఒకే సమయంలో ప్రదర్శిస్తూ అవధాన కార్యక్రమ ఆహుతలకు రంజింప చేస్తూ శ్రవణానందాన్ని కలగజేశారు. కార్యక్రమంలో శంకరమఠం బ్రాంచ్ హెడ్ సత్య ప్రసాద్, మేనేజర్ మోహన్ రావు, అర్చకులు లతోపాటు ఆత్మీయ అతిథులు నరసింహన్, అనిల్ కుమార్, శ్యామసుందర్ శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

## నిరాధారమైన వ్యాఖ్యలను
# ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మానుకోవాలి

### -వైఎస్ఆర్సిపి సమన్వయకర్త ఈరలక్కప్ప

**మడకశిర మేజర్ న్యూస్ :** వైయస్సార్ సిపి పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గత ఐదేళ్ల పాలనలో రాష్ట్రం అభివృద్ధి, ప్రజలకు సంక్షేమం అందించారని వైఎస్ఆర్సిపి నియోజకవర్గ సమన్వయకర్త ఈరలక్కప్ప తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక పట్టణంలో గురువారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బుధవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు నిర్వహించిన మీడియా సమావేశంలో గత వైసీపీ ప్రభుత్వంపై అదేవిధంగా మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి పై అసత్యపు ప్రచారాలు పదేపదే చెబుతూ ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు నియోజకవర్గ ప్రజలలో నమ్మకాన్ని పోగొట్టుకున్నట్టుగా వ్యవహరిస్తున్నారు... మడకశిర ప్రాంతాన్ని అభివృద్ధి పథంలో నడిపించినది ఎవరనేది నియోజకవర్గ ప్రజలకు తెలుసని,. హంద్రీనీవా నీటిని మొట్టమొదట మడకశిర ప్రాంతానికి తెచ్చిన ఘనత స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి అని నియోజకవర్గ ప్రజలందరికీ తెలుసన్నారు. దానిని విషమ వలయంగా మారుస్తూ నీవే తెచ్చినట్టుగా పదేపదే చెబుతున్నావన్నారు. మడకశిర ప్రాంత అభివృద్ధి అన్నది కేవలం వైఎస్ఆర్సిపి తోనే సాధ్యమైందని గంటాపథంగా చెబుతున్నానన్నారు. ఎమ్మెస్ రాజు తెలిపిన నిరాధారమైన అంశాల బహిరంగ చర్చకు మేము సిద్ధంగా ఉన్నామన్నారు. గత వైసిపి



ప్రభుత్వంలో ప్రతి పంచాయతీకి నిధులను వెచ్చించి గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రాలు, విలేజ్ క్లినిక్ లు ఏర్పాటు చేసి ప్రజలకు రైతులకు మెరుగైన సేవలు అందించిన ఘనత మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి కే దక్కుతుందన్నారు. గ్రామ సచివాలయం ద్వారా పంచాయతీ పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటిని సచివాలయం పరిధిలోనే ప్రజలకు మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి పరిష్కారం చూపారన్నారు.. సాక్షి విలేకరుని అసభ్య పదజాలంతో సంబోధించడం బాధాకరమన్నారు. పత్రికా విలువల గురించి మాట్లాడే నైతిక హక్కు ఎమ్మెల్యే ఎం ఎస్ రాజుకు లేదన్నారు. పాత్రికేయులకే విలువని ఇవ్వని ఎమ్మెస్ రాజు ఎవరికి విలువ ఇస్తారో సమాధానం చెప్పి తీరాలన్నారు, భేషరతుగా జర్నలిస్టులకు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.. ఎమ్మెస్ రాజు పద్ధతి,భాషను మార్చుకొని నీ విలువను కాపాడు కొనవలసినదిగా, ఇలాంటి ప్రవర్తన మంచిది కాదని ఈ సందర్భంగా ఆయన ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజును హెచ్చరించారు.

## హాస్టల్స్ నిర్వహణ, పరిశుభ్రతలో
# నిర్లక్ష్యం వద్దు

- విధుల నిర్వహణలో వార్డెన్లు బాధ్యత, పారదర్శకత తప్పనిసరిగా పాటించాలి
- బీసీ వార్డెన్ల సమావేశంలో డిడి కుష్బూ కొఠారి

– అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : వసతి గృహాల నిర్వహణ, విద్యార్థుల సంక్షేమం, పరిశుభ్రత, ఆహార నాణ్యత, విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహించవద్దని వార్డెన్లకు జిల్లా బీసీ సంక్షేమ శాఖ డిడి కుష్బూ కొఠారి సూచించారు. గురువారం జిల్లా బీసీ స్టడీ సర్కిల్ సమావేశంలో ఆమె ఏబిసి





డబ్ల్యు ఓలు, వార్డెన్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కుష్బూ కొఠారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం హాస్టల్స్ నిర్వహణ, విద్యార్థుల సంక్షేమం, పరిశుభ్రమైన తాగునీరు, వార్డెన్ల పనితీరుపై ఐ వీఆర్ఎస్ విధానం ద్వారా ప్రజాభిప్రాయ సేకరణ జరుగుతుందని, వార్డెన్లు ఎవరు విధి నిర్వహణలో బాధ్యత రాహిత్యంగా ఉండొద్దని, నిజాయితీ, నిబద్ధతతో విధులు నిర్వహించాలని సూచించారు. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా హాస్టల్ పరిస్థితిలపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన హెచ్చిటిఎస్ యాప్ లో వసతి గృహాలకు సంబంధించిన వివరాలను తప్పనిసరిగా అప్లోడ్ చేయాలని, అప్లోడ్ చేయబడుతున్న ఫోటోలు, సమాచారాన్ని కృత్రిమ మేధాస్సు (ఏఐ) ద్వారా పరిశీలించబడతాయని ఆమె తెలిపారు. త్వరలో పదవ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో విద్యార్థులు మంచి ఉత్తీర్ణత సాధించేలా తగిన చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు. ఈ సమావేశంలో ఏబిసి డబ్ల్యు ఓలు సుభాషిని, రంగమ్మ, గంగాద్రి, మస్తాన్, కార్యాలయ సూపర్డెంట్ ఆంజనేయులు, వార్డెన్లు పాల్గొన్నారు.

## రఘువీరా రెడ్డి మహాత్మ గాంధీ సందేశ్ యాత్రకు సిపిఐ మద్దతు...
### కార్యదర్శి కనిశెట్టిపల్లి వినోద్ కుమార్...



**హిందూపురం రూరల్ మేజర్ న్యూస్:-** మాజీ మంత్రి రఘువీరా రెడ్డి నీలకంఠాపురం నుండి హిందూపురం వరకు చేపట్టిన మహాత్మా గాంధీ సందేశ్ యాత్రకు సిపిఐ మద్దతు ఇస్తూ శుక్రవారం సేవామందిర్ నుండి హిందూపురం వరకు జరిగే మహాత్మా గాంధీ సందేశ్ యాత్రలో సిపిఐ నాయకులు, కార్యకర్తలు పాల్గొంటారని సిపిఐ హిందూపురం కార్యదర్శి కనిశెట్టిపల్లి వినోద్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ యాత్రకు సిపిఐ సత్యసాయి జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ హాజరవుతున్నట్లు ఆయన పేర్కొన్నారు.



## ఎక్సైజ్ ఎస్సై గ్రూప్ -2 ఉద్యోగి నారాయణ నాయక్ ను సన్మానించిన అధికారులు, తెదేపానాయకులు

**నల్లమాడ, మేజర్ న్యూస్ :** మారుమూల గ్రామంలోజన్మించి అనేక ఉద్యోగాలను సాధించి సత్తాచాటుతున్న మండలంలోని కుటాలపల్లితండాకు బోడికమ్మ, జయరాంనాయక్ల కూలి పనులు చేసి తమపుత్రుడు నారాయణ నాయక్ నుఉన్నత స్థాయికి చూడాలన్న సంకల్పముతో కూలీపనులు చేసి విద్యాభ్యాస చేయించి ఉన్నత స్థాయికి ఎదిగించిన తండా వాసులుగా ప్రస్తుతం కొనసాగుతోంది.మొట్టమొదటగా రైల్వే ఉద్యోగం సాధించి, తల్లిదండ్రులకు సంతోషపరిచి తదనంతరం పంచాయతీ సెక్రటరీ ఉద్యోగాన్ని సాధించి వివిధ ప్రాంతాలలో విధులు మొక్కవోని పట్టుదలతో గ్రూప్ -2 పరీక్షలు పాల్గొని అందులో విజయం సాధించి ఎక్సైజ్ ఎస్సైగా ఉద్యోగాన్ని సాధించి తల్లిదండ్రులకు గర్వ కారణంగానిలిపి ఉద్యోగం సాధిం చడంతో స్పందించిన ఎంపీడీవో కార్యాలయ గజ్జల శ్రీనివాస్ రెడ్డి, తెదేపా నాయకులు గురువారం ఎంపీడీవో కార్యాలయంలో గ్రూప్ -2లో ఉద్యోగం సాధిం చిన ఎక్సైజ్ ఎస్సై నారాయణ నాయక్ ను ఘనంగా దుశ్యాలవకప్పి, పూలమాలలు వేసి సన్మానించడం జరిగింది. యువత గొప్ప ఉద్యోగాలు సాధించి మండలానికి మంచిపేరు తీసుకురావాలని కోరారు. యువత అనుకుంటే ఏమైనా సాధించవచ్చునని తెలిపారు. కార్య క్రమంలో నాయకులు హాస్పిటల్ అభివృద్ధి కమిటీ నెంబర్ బుట్టి నాగభూషణం నాయుడు, సొసైటీ డైరెక్టర్ నాగేనాయక్, కే. కేశవ, ఎన్. నరసింహులు పల్లపు ప్రసాద్ బాబు, టైలర్ రవీంద్ర నాయక్, సేవే నాయక్. ఎస్ కేశవరెడ్డి, కె సోమ శేఖర్ తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

## రైతులు రబీ సాగు పంట నమోదు కార్యక్రమాన్ని త్వరగా నిర్వహించుకోండి

**– ఏవో అబ్దుల్ హక్**



**నల్లమాడ, మేజర్ న్యూస్ :** మండలంలోని ప్రస్తుతం రబీలో సాగుచేసిన రైతులు తమ పంట నమోదు కార్యక్రమాన్ని తప్పనిసరిగా చేసు కోవాలని వ్యవసాయశాఖ అధికారి అబ్దుల్ హక్ తెలిపారు. గురువారం వ్యవసాయ శాఖ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో రెడ్డిపల్లి, పాతబత్తలపల్లి, వంకరకుంట, ఎర్రవంకపల్లి తదితర గ్రామాల వ్యవసాయ శాఖ అనుబంధం సిబ్బందికి అవగాహన కల్పించారు. ప్రస్తుతం వ్యవసాయ శాఖ చేపడుతున్నటువంటి రబీ ఈ-క్రాప్ బుకింగ్ ప్రక్రియను మండల ఇందులో భాగంగా ఆయా రైతు సేవ కేంద్రాల సిబ్బందిని ప్రస్తుతం ఇంతవరకు ఎంత విస్తీర్ణం నమోదు చేశారు. ఇంకా ఎంత విస్తీర్ణం నమోదు చేయాలి తదుపరి వివరాలను అడిగి తెలుసుకుని రబీఈ-క్రాప్ బుకింగ్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన వివరించారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## లక్ష్యం ఒక్కటే...విజయం ఖాయం

**– గ్రూప్-2లో సాయిప్రతాప్ సత్తా**



**తనకల్లు, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని కొట్టువారిపల్లికి చెందిన రైతు శ్రీనివాసులు కుమారుడు సాయి ప్రతాప్ గ్రూప్--2 ఫలితాల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించారు. సాధారణ పరిపాలన శాఖలో అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ (ఏఎ స్ఓ) గా ఎంపికై గ్రామా నికి కీర్తి తీసుకొచ్చారు.సాధారణ కుటుంబం నుంచి వచ్చిన సాయి ప్రతాప్ పట్టుదల, కృషి తో ఈ విజయాన్ని అందుకోవడం విశేషం. ఇప్పటికే సచివాలయంలో విధులు నిర్వహిస్తున్న ఆయన, మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలనే లక్ష్యంతో గ్రూప్--2 పరీక్షలకు సిద్ధమై ర్యాంకు సాధించడం యువతకు స్ఫూర్తిదాయకంగా నిలిచింది.ఈ సందర్భంగా తండ్రి శ్రీనివాసులు మాట్లాడుతూ "రైతుగా పడ్డ కష్టాలకు నేడు ప్రతిఫలం లభించింది. మా కుమారుడు క్రమశి క్షణతో చదివి ఈ స్థాయికి చేరుకోవడం ఎంతోగర్వంగా ఉందన్నారు.గ్రామస్తులు, మండలవాసులు సాయి ప్రతాప్‌ను ఘనంగా అభినందిస్తూ ఆయన భవిష్యత్తులో మరింత ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. లక్ష్యసాధనకు కృషి, పట్టుదలే మూలమని సాయిప్రతాప్ మరోసారి నిరూపించారు.

## విచ్చలవిడిగా మట్టి దందా

**-- దోపిడీని ఎందుకు అరికట్టడం లేదు?**

**– బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి చిందనూరు నాగరాజు**





**రాయదుర్గం, మేజర్ న్యూస్:** నియోజకవర్గంలో విచ్చలవిడిగా మట్టిదందా జరుగుతోందని, అధికారులు ఎందుకు అరికట్టలేక పోతున్నారని, ఇందులో వారి భాగస్వామ్యం కూడా ఉన్నట్లు అనుమానం కలుగుతుందని బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి చిందనూరు నాగరాజు ఆరోపించారు. డి.హీరేహాళ్ మండలం హులికల్లు చెరువులో మట్టి తరలింపుపై ఆయన గురువారం మీడియా సమావేశంలో మాట్లాడారు. గత రెండు రోజుల నుంచి హులికల్లు చెరువులో హిటాచీలతో టిప్పర్లకు లోడ్ చేస్తూ మట్టిని తరలిస్తున్నారని ఆయన ఆరోపించారు. అలాగే అదే మండలంలోని మల్లికేతి చెరువు, ఓబుళాపురం చెక్ పోస్ట్ వద్దనున్న కొండలు, గుట్టల నుండి కర్నాటకకు మట్టిని తరలించారని ఆరోపించారు. అలాగే దొడగట్ట చెరువు, మల్లాపురం చెరువు, వేపరాళ్ల చెరువు ఇలా ప్రతి నిత్యం ఏదో ఒక చోట నుండి అక్రమంగా మట్టిని తరలిస్తున్నారని ఆయన విమర్శించారు. జలవనరుల శాఖ అధికారులు . రెవెన్యూ అధికారులు, మైన్స్ అండ్ జియాలజీ అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదని ఆయన ప్రశ్నించారు. కావున అధికారులు స్పందించి అక్రమ దందాలకు బ్రేక్ వేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఈ దందాలను రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లనున్నట్లు ఆయన హెచ్చరించారు.

## టూ టౌన్ పోలీస్ స్టేషన్ ను వార్షిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ



**హిందూపురం మేజర్ న్యూస్:-** హిందూపురం టూ టౌన్ పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్ గురువారం వార్షిక తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. టూ టౌన్ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన కేసుల్లో పెండింగ్ కేసులు వాటి స్థితిగతులు, నిందితుల అరెస్టు, కేసుల దర్యాప్తులు, వాటి పురోగతి పై కేసుల ఫైళ్ళను క్షుణ్ణంగా పరిశీలించారు. స్టేషన్ పరిసరాలతో పాటు లాకప్ గదులు, మహిళా హెల్ప్ డెస్క్ ,కంప్యూటర్ గదిని పరిశీలించారు.పోలీసు అధికారులకు పలు సూచనలు చేశారు.డ్రంకెన్ డ్రైవ్, ఒపెన్ డ్రింకింగ్ లపై ప్రత్యేక దృష్టి సారించి తనిఖీలు చేపట్టాలన్నారు. ప్రాపర్టీ కేసులను చేధించాలన్నారు. రికవరీలు చేయాలన్నారు. విజిబుల్ పోలీసింగ్ చేయాలన్నారు. రాత్రి వేళల్లో పట్టణంలో గస్తీలు పెంచి చోరీలకు అడ్డుకట్ట వేయాలన్నారు.డ్రోన్ కెమెరాలతో అసాంఘిక శక్తులపై దృష్టి సారించాలన్నారు.ప్రధానమైన ప్రాంతాలలో సీసీ కెమెరాలు ఏర్పాటుతో చేసి నిరంతరం నిఘా ఉంచాలన్నారు.బాధితులు పోలీసుస్టేషన్ ను ఆశ్రయించినప్పుడు వారి సమస్యలకు పరిష్కారం చూపాలన్నారు. గంజాయి, పేకాట వంటి వాటిపై దృష్టి సారించి ఎప్పటికప్పుడు వాటిని అరికట్టే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.సైబర్ నేరాల పై, మహిళల చట్టాల పై ప్రజలకు అవగాహన చేయాలన్నారు. పోలీసు సిబ్బంది యొక్క సంక్షేమశీ గురించి, వారి సమస్యలను ఆరా తీశారు.సిబ్బందికి సమస్యలు ఉంటే పరిష్కరిస్తామని జిల్లా ఎస్పీ తెలిపారు. జిల్లా ఎస్పీ తో పాటు, డీఎస్పీ కేవీ మహేష్ , సీఐ, కరీం, సిసి చిరంజీవి, ఎస్సైలు లింగన్న , నాగ ప్రసన్న, పోలీస్ సిబ్బంది ఉన్నారు.



## భాగవతం అంటే ఆనందం



**నార్పల మేజర్ న్యూస్:** చదివినా, విన్నా మోక్షం ప్రాప్తిస్తుంది : మాజీ రాజ్యసభ సభ్యులు తులసిరెడ్డి. మండల పరిధిలో ని బండ్లపల్లిలో జరిగిన భాగవత సప్తాహం కార్యక్రమంలో పాల్గొన్నారు. శ్రీలక్ష్మి చెన్నకేశవ స్వామి దేవస్థానంలో శ్రీ నార్పల తిక్కయ్య స్వామి భాగవత భక్త సమాజం వారిచే ఈ నెల 26 నుంచి ఫిబ్రవరి 2 వరకు భాగవత సప్తాహం కార్యక్రమం ఏర్పాటు చేసారు. గురువారం రాజ్యసభ మాజీ సభ్యులు, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త డాక్టర్ నరెడ్డి తులసి రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ భాగవతం, భారతం,రామాయణం పురాణ ఇతిహాసాలు భారతీయ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతిరూపాలని, సమాజానికి నిత్య దిక్సూచికలని అన్నారు. ఒక ఆదర్శ మానవుడు ఎలా ఉండాలో రామాయణ కావ్యం ద్వారా వాల్మీకి మహర్షి సమాజానికి తెలియ చేసాడన్నారు. రామాయణం ఒక ఆదర్శ గ్రంథం. ధర్మార్థ కామ మోక్షాలను తెలియచేసే ధర్మ శాస్త్రం, నీతి శాస్త్రం మహాభారతం. భారతంలో లేనిది ప్రపంచంలో లేదన్నారు. మహాభాగవతం ఒక మోక్ష శాస్త్రం శ్రీమన్నారాయణుని దశావతారాల వైభవ వర్ణనే శ్రీమద్భాగవతం ప్రహ్లాదుడు, ధ్రువుడు, ముచి కుందుడు, అంబరీషుడు, కుచేలుడు తదితర భాగవతోత్తముల కథల ద్వారా ఆధ్యాత్మిక జ్ఞానాన్ని అందించే మోక్ష శాస్త్రమన్నారు. ఇది ఒక అమృత భాండాగారం సంస్కృతంలో వ్యాసమహర్షి రచింపగా దీనిని రైతు కవి, సహజకవి, భక్తకవి అయిన బమ్మెర పోతనామాత్యుడు ఆంధ్రీకరించాడన్నారు. భాగవతాన్ని చదివినా, విన్నా మోక్ష ప్రాప్తి కలుగుతుందని ప్రతీతి కలియుగ ఆరంభంలో గంగా నది తీరాన అవధూత శ్రీ శుక మహర్షి అధ్యక్షతన పరీక్షిత్తు మహారాజు మొట్టమొదటి భాగవత సప్తాహాన్ని ఏర్పాటు చేశాడన్నారు. తద్వారా పరీక్షిత్తు మహారాజు మోక్ష ప్రాప్తి పొందాడని ప్రతీతి. ఆధునిక మానవుడు శాస్త్ర సాంకేతిక రంగాలలో సాధించిన అభివృద్ధి కారణంగా అద్భుతమైన ప్రగతి సాధించినప్పటికీ మరొకవైపు జాతి, మత, కుల, ఉపకుల, భాష,ప్రాంత, స్వార్థ అడ్డుగోడలు నిర్మించుకొని అశాంతితో అలమటిస్తున్నాడని తులసి రెడ్డి అన్నారు. అశాంతితో అలమటించే ఆధునిక మానవునికి ఆధ్యాత్మిక క్షేత్రాలు, ఆధ్యాత్మిక సన్నివేశాలు, ఆధ్యాత్మికవేత్తలతో కలిసిమెలిసి ఉండడం ప్రశాంతిని కలిగిస్తాయన్నారు. అటువంటి మంచి కార్యక్రమాన్ని బండ్లపల్లిలో ఏర్పాటు చేసినందుకు నిర్వాహకులను తులసి రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమానికి తీగల నారాయణరెడ్డి, అధ్యక్షత వహించగా, భాగవతులు శంకర్ రెడ్డి, పెద్దిరెడ్డి, మీడియా ఇంచార్జ్ బాలకృష్ణారెడ్డి, సూర్యనారాయణ రెడ్డి, వెంగమన్ రెడ్డి, సుబ్బిరెడ్డి, అమర్నాథరెడ్డి, నామ వినయ్ తదితరులు పాల్గొన్నారు.



## మెప్మా సిబ్బందికి పదోన్నతులు కల్పించాలి

**హిందూపురం మేజర్ న్యూస్:-** మెప్మా సిబ్బందికి పదోన్నతులు కల్పించాలని ఏపీ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం మెప్మా ప్రాజెక్ట్ మిషన్ డైరెక్టర్ కరుణను ,ప్రిన్సిపల్ సెక్రటరీ సురేష్ కుమార్ ను విజయవాడలో మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా మెప్మా సిబ్బంది అందరిని పర్మినెంట్ చేయాలని అన్ని కేడర్ల సిబ్బందికి పదోన్నతులు కల్పించాలని, 60 నుంచి 62 సంవత్సరాలకు వయో పరిమితిని పెంచాలని కోరడం జరిగినది.ఇందుకు ఆమె సానుకూలంగా స్పందించి తప్పక మీరు కోరినవి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మెప్మా ఏపీ అసోసియేషన్ అధ్యక్షులు గంగులయ్య ప్రధాన కార్యదర్శి పెంచలయ్య , ట్రెజరర్, మహిళా ఉద్యోగులు తదితరులు ఉన్నారు.



## నూతన ఎమ్మార్పీఎస్ జిల్లా యూత్ అధ్యక్షుడు
# నరసయ్యకు ఘన సన్మానం

మడకశిర,,మేజర్ న్యూస్: శ్రీ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశం మేరకు ఎమ్ ఆర్ పి ఎస్ జాతీయ అధ్యక్షులు డా. సామ్రాట్ మధు, రాష్ట్ర అధ్యక్షుడు రుద్రపోగు, సురేష్ జిల్లా అధ్యక్షుడు పలక ఆంజనేయులు, సత్య సాయి జిల్లా ఎమ్ ఆర్ పి ఎస్ యూత్ యువ నాయకుడు, యువజన యూత్ అధ్యక్షుడిగా నరసయ్యను ఎమ్మార్పీఎస్ నాయకులు, అన్ని మండలాల అధ్యక్షులు ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు.. అదేవిధంగా జిల్లా గౌరవ అధ్యక్షులు నరసింహులు సలహాలతో ఐదు మండలాల అధ్యక్షులు మరియు ఎమ్మార్పీఎస్ నాయకులు అందరూ కలిసి జిల్లా యువ నాయక అధ్యక్షునిగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నియోజకవర్గం లోని ఐదు మండలాల అధ్యక్షు లు గంగాధర్, మంజునాథ్, నరసింహప్ప, భీమ్రాజ్, సురేష్, శివ కుమార్, గోవిందప్ప అదేవిధంగా దళిత సీనియర్ నాయకుడు భీమ్రాజ్, ఎమ్మార్పీఎస్ యువ నాయకుడు ఆలదపల్లి నరసింహప్ప మరియు ఎమ్మార్పీఎస్ నాయకులు ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు నరసయ్యకు శాలువాలు కమిటీ పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు.



## తిరుమల లడ్డు పై విష ప్రచారం మానుకోవాలి

- కూటమి ప్రభుత్వానికి మంచి బుద్ధి ప్రసాదించాలి
- వెంకటేశ్వర స్వామికి వైసీపీ నాయకులు ప్రత్యేక పూజలు

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : భక్తుల మనోభావాలకు భంగం కలిగించే విధంగా కూటమి ప్రభుత్వం తిరుమల లడ్డు పై విష ప్రచారం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ ... కూటమి ప్రభుత్వానికి మంచి బుద్ధి ప్రసాదించాలని కోరుతూ గురువారం నగరంలోని శ్రీకంఠం సర్కిల్ లో ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి గుడిలో వైయస్సార్ సీపీ శ్రేణులు ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం స్వామివారికి టెంకాయలు సమర్పించారు. వైసీపీ నాయకులు మాట్లాడుతూ తిరుమల లడ్డులో నెయ్యి కల్తీపై .. చంద్రబాబు, అండ్ కో దుష్ప్రచారం చేస్తూ... వైసీపీ నీ బాధ్యులను చేయడం దుర్మార్గమని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి శైలజానాథ్, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి బీసీ రమేష్ గౌడ్, వైసీపీ నగర అధ్యక్షులు సోమశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతున్న కార్యకర్తలు
# పరామర్శించిన టిడిపి నేత ధర్మతేజ్





కుందుర్పి(మేజర్ న్యూస్) జిల్లా కేంద్రంలో వేరు వేరు హాస్పిటల్లో చికిత్స పొందుతున్న తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను కళ్యాణదుర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు ధర్మతేజ గురువారం పరామర్శించారు. మండల పరిధిలోని బసాపురం గ్రామానికి చెందిన గోవిందప్ప నిచ్చెన మీద నుండి కిందపడి జిల్లా కేంద్రంలోని సవేరా హాస్పిటల్లో ఐసీయూలో చికిత్స పొందుతున్నారు,అలాగే వడ్డే పాళ్యెం ఫీల్డ్ అసిస్టెంట్ తండ్రి అనారోగ్యంతో జిల్లా కేంద్రంలోని మార్క్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న విషయాన్ని తెలుసుకుని ధర్మతేజ్ వారిని పరామర్శించి మెరుగైన వైద్యాన్ని అందించాలని డాక్టర్లకు తెలియజేసి,ధైర్యంగా ఉండాలని వారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి కార్యకర్తలు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

## ఉమ్మడి వనరుల
# అభివృద్ధి కార్యక్రమం

నార్పల మేజర్ న్యూస్: ఉమ్మడి వనరులు పునరుద్ధరణ మరియు జీవ వైవిధ్య పరిరక్షణ ప్రాజెక్టు అమలు లో బాగంగా బుధవారం ఉపాధి హామీ సిబ్బందికి స్థాయిలో ఉమ్మడి వనరుల అభివృద్ధి, ూవీజ ూ=ఖజుఖ=జూ పైన ఒక్క రోజు ఓరియంటేషన్ శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమం ఐటిసి, వై డి ఓ , ూూ=ఊ సంస్థ వారి అనుసంధానంతో ఏర్పాటు చేసి నిర్వహించడం జరిగిందని.ఈ శిక్షణా కార్యక్రమం లో మండల సంబంధించిన ఉమ్మడి వనరుల గ్రామాలలో, గుర్తించిన ఉమ్మడి వనరుల్లో 2025 26 సంవత్సరంనకు సంబంధించి వర్క్ ప్లానింగ్ డీటెయిల్ ప్రాజెక్టు రిపోర్ట్ లో పొందుపరిచిన వర్క్స్ పొందుపరచడంపై సమావేశంలో చర్చించడం జరిగింది, ఉమ్మడి వనరుల అభివృద్ధి మరియు సంరక్షణ ప్రస్తుతం ఎంత అవసరమని ప్రకృతిలో అనేక మార్పులు సంభవించుకుంటున్న సందర్భంగా ప్రకృతిని రక్షించుకొని జీవజాతిని రక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని



తెలియజేశారు, అదేవిధంగా ఇప్పటివరకు ఆరు మండలాల ఉమ్మడి వనరుల్లో నిర్వహించినటువంటి అభివృద్ధి కార్యక్రమాల పైన సమగ్ర సమాచారం డీటెయిల్స్ రిపోర్ట్ ఉపాధి సిబ్బందికి తెలియపరిచి సంబంధిత ఎన్ఆర్ఎం వర్క్స్ వివరాలు వారికి తెలియపరిచారు. ప్రాజెక్టు అమలులో భాగంగా జిల్లా స్థాయిలో పూర్తి సహాయసకారాలు అందిస్తామని తెలియజేశారు ఈ శిక్షణా కార్యక్రమంలోూూూ రామారావు ఎంపిడిఓ మమత దేవి డి.వి రావ్,అడ్వైసర్ ఎం.విజయలక్ష్మి,=. శ్రావణి ఐటిసి ప్రాజెక్టు ఇంజనీర్ ప్రాజెక్టు ఇంజనీర్ పి. క్రాంతి సాడ్స్ ప్రాజెక్టు, మండల ఏపీవో టెక్నికల్ అసిస్టెంట్లు ఈసీ మరియు సాడ్ సంస్థ కమ్యూనిటీ ఆర్గనైజర్ ా.రంగారెడ్డి, ూ. శ్రీనివాస్ దామోదర తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మంపల్లి శివాలయంలో
# వైభవంగా అన్న సంతర్పణ

- శివస్వాముల సేవలో ఐదుగురు (ఫైవ్ మెన్)కమిటీ సభ్యులు మల్లెల తిప్పేస్వామి



శెట్టూరు మేజర్ న్యూస్ : భక్తి భావంతో చేసే సేవే పరమాత్ముడికి చేరువ చేస్తుందని నిరూపిస్తున్నారు, లక్ష్మంపల్లికి చెందిన శివస్వాములు, మండలంలోని లక్ష్మంపల్లి శివాలయంలో శివ దీక్షల్లో ఉన్న స్వాములకు భీష్మ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని గురువారం శివాలయంలో శివ స్వాములకు ఐదుగురు (ఫైవ్ మెన్)కమిటీ సభ్యులు మల్లెల తిప్పేస్వామి అన్న సంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. లక్ష్మంపల్లిలోని గ్రామంలో ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు మల్లెల తిప్పేస్వామి ఐదుగురు (ఫైవ్) కమిటీ సభ్యులుకలిసి ప్రతి సంవత్సరం ఈ మహత్కార్యాన్ని నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది కూడా భీష్మ ఏకాదశి సందర్భంగా శివ స్వాములకు రుచికరమైన భోజనాన్ని వడ్డించి తమ భక్తి భావాన్ని చాటుకున్నారు. ?శివనామ స్మరణతో



మారుమోగుతున్న ఆలయ ప్రాంగణంలో, దీక్షా పరులైన శివస్వాములకు భక్తిశ్రద్ధలతో అన్నదానం చేయడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. అన్న సంతర్పణ అనంతరం శివస్వాములు అన్నదాతలను " అన్నదాత సుఖీభవ"అంటూ మనసారా దీవించారు. ? మల్లెల తిప్పేస్వామి మాట్లాడుతూ....ప్రతి ఏటా శివస్వాములకు సేవ చేయడం తమ అదృష్టమని, ఈ సంప్రదాయాన్ని ఇలాగే కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## సత్య సాయి జిల్లా శాఖ రెవెన్యూ
## ఉద్యోగుల నూతన కమిటీ ఎన్నిక

హిందూపురం మేజర్ న్యూస్ :- ఏపీ జెఏసి అమరావతి రాష్ట్ర కార్యవర్గం ఆదేశాల మేరకు శ్రీ సత్య సాయి జిల్లా బ్రాంచ్ పదవీకాలం ముగిసినందున గురువారం హిందూపురం తహసిల్దార్ కార్యాలయంలో మహబూబ్ పీరా రిటైర్డ్ తహసిల్దార్ ఎన్నికల అధికారి ఆధ్వర్యంలో జిల్లా కమిటీ ఎన్నికలు నిర్వహించడం జరిగింది. సదరు ఎన్నికలలో రెవెన్యూ శాఖ డిప్యూటీ తహసిల్దార్ మైనుద్దీన్ ని జిల్లా చైర్మన్ గా, ఆర్టీసీ శాఖ కదిరి డిపోకు చెందిన జివి పద్మనాభరావుని జనరల్ సెక్రటరీగా, కార్మిక శాఖకు ఎన్ వి రమణారెడ్డిని అసోసియేట్ చైర్మన్ గా, పెన్షనర్ అసోసియేషన్ కు చెందిన బి. లోకేష్ ని కోశాధికారిగా, బి సత్యనారాయణని, డి చౌడప్పని, కే శ్రీనివాసులు, రుక్మిణిను వైస్ చైర్మన్ లుగా, పి భార్గవ్ చౌదరి, సి షరీఫ్, టి మల్లికార్జున, సి రవీంద్రారెడ్డిను సెక్రటరీలుగా శ్రీ సత్య సాయి జిల్లా శాఖ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఎన్నికైన ఉద్యోగులను పట్టణ ప్రజలు అభినందించారు. జిల్లా కమిటీ చైర్మన్ మైనుద్దీన్ మాట్లాడుతూ ఏపీ జేఏసీ



అమరావతి ఆవిర్భావ దినోత్సవశీ సందర్భంగా ఫిబ్రవరి 5 వ తేదీ విజయవాడ లోని తుమ్మలపల్లి కళాక్షేత్రం లో జరుగబోయే ఏపీ జేఏసీ అమరావతి రాష్ట్ర మహా సభను జయప్రదం చేయండి . ఈ మహా సభకు ముఖ్య అతిధులుగా ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ , పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, వైద్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ లు పాల్గొంటారన్నారు.ఉద్యోగులకు రావల్సిన బకాయిలు, 12వ పీఆర్సీ, మధ్యంతర భృతి తదితర ఆర్థిక, ఆర్థికేతర సమస్యల పరిష్కారమే ఏపీ జెఏసి అమరావతి ముఖ్య ధ్యేయం అని పిలుపునిచ్చారు.జిల్లా కమిటీ ఎన్నికలో భాగంగా ఏపీజేఏసీ అమరావతి లోని అన్ని అనుబంధ సంఘాల ఉద్యోగులు హాజరు అవడం జరిగింది.

## పి.ఆర్.సి. కమిటీని వెంటనే వేయాలి.. ఎస్ టి యు డిమాండ్..




అనంతపురం విద్య మేజర్ న్యూస్ :: అనంతపురం ఎస్టియు జిల్లా కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు నీలూరు రమణారెడ్డి ప్రధాన కార్యదర్శి ఎస్.రామాంజనేయులు మాట్లాడుతూ.. ఎస్ టి యు రాష్ట్ర పిలుపు మేరకు12వ పి.ఆర్.సి. కమిటీ ఏర్పాటు,30 శాతం ఐ.ఆర్. మంజూరు,4 డి.ఏ. బకాయిల చెల్లింపు, సి.పి.ఎస్ రద్దు,పాత పెన్షన్ అమలు, పదవీవిరమణ అనంతరం మరుసటి రోజునే పెన్షన్ సౌలభ్యాలు చెల్లించాలన్నారు. తదితర మేనిఫెస్టో హామీల అమలు కోరుతూ దశల వారీ పోరాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, కరపత్రాలు పంపిణీ చేసి, సమస్యల సాధన కొరకు చేసే పోరాటంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉద్యమాన్ని మరింత బలపరచాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి జి.సూర్యుడు, రాష్ట్ర ఆర్థిక కమిటీ సభ్యులు రాజశేఖర్ రాష్ట్ర మున్సిపల్ కన్వీనర్ బి. ఫణి భూషణ్ జిల్లా ఆర్థిక కార్యదర్శి మల్లికార్జున, ఏపీ మోడల్ స్కూల్ జిల్లా అధ్యక్షులు శ్రీరాములు, నాయకులు మురళీకృష్ణ, రామకృష్ణ, నాగేంద్ర, వెంకటేష్, వెంకటపతి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా చైర్మన్ లక్ష్మీనారాయణ పుట్టినరోజు వేడుకలు

**అమరాపురం మేజర్ న్యూస్ జనవరి 29:** మడకశిర నియోజకవర్గంలో ఇటీవలి కాలంలో తనదైన శైలిలో ప్రజల మన్ననలు పొందిన ఏకైక నాయకుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ అంటూ ఆయన పుట్టినరోజు వేడుకలలో పాల్గొన్న అమరాపురం మండలం తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు నాగవనపల్లి మంజునాథ్ మరియు చెరువు ఆయకట్ట అధ్యక్షులు గురు సిద్ధప్ప పాల్గొని ఆయనకు పూలమాలలు వేసి శాలువాతో సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. వారు మాట్లాడుతూ ముందు ముందు ఉన్నత శిఖరాలను అవరోదించాలని వారు ఆకాంక్షిస్తున్నట్లు పేర్కొన్నారు. స్థానిక శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు మరియు మాజీ శాసనమండలి సభ్యులు గుండమల తిప్పే స్వామి ఆశీర్వాదంతో ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా చైర్మన్ పదవి అలంకరణ బాధ్యతలు తీసుకున్న సందర్భంలో ఈ శుభాకాంక్షలు తెలుపుతున్నామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గుండుమల సర్పంచ్ చంద్రప్ప, నాయకులు టిఎన్టియుసి కార్యదర్శి రామ్మూర్తి, వీర్లింగప్ప తదితర నాయకులు పాల్గొన్నారు.



## పేకాట స్థావరంపై మెరుపు దాడి 1,01,820/- 4 ద్విచక్ర వాహనాలు స్వాధీనం

**అమరాపురం మేజర్ న్యూస్ జనవరి 29:** మండల పరిధిలోని వి అగ్రహారం గ్రామ శివారులో పేకాట స్థావరంపై స్థానిక పోలీస్ స్టేషన్ ఎస్ఐ వారి సిబ్బందితో మెరుపు దాడి చేశారు. ఎస్సై ఒలి భాష తెలిపిన వివరాల మేరకు గురువారం వ ఉదయం 7.00 గంటలకు మండల పరిధిలోని అగ్రహారం గ్రామా శివారులలో వాల్మీకి క్రిష్ణ మూర్తి బీడు పొలము వద్ద డబ్బులు పణంగా పెట్టి మంగపత్త అను జూదము అడుచున్నారు. అని కచ్చితమైన సమాచారము మేరకు ఉదయము 8.00 గంటలకు సిబ్బంది ఏ ఎస్ ఐ రామాంజినేయులు, శ్రీనాథ్, శ్రీరంగప్ప, బి గంగాధర్ తో పాటు రైడ్ చేయడం జరిగిందని, ఆంధ్రప్రదేశ్ మరియు కర్ణాటక రాష్ట్రాలకు చెందిన 6 మంది జూదము ఆడు వ్యక్తులు వారివద్ద నుండి 1,01,820/- రూపాయిల డబ్బులు, 4 ద్విచక్ర వాహనాలను అమరాపురశీ ఎస్సై స్వాధీనం చేసుకున్నామని ఎస్ ఐ ఎస్ కే వలీ భాషా తెలిపారు.

## వైసిపి ఇంచార్జ్ దీపికా వేణు రెడ్డిల వివాహ వార్షికోత్సవ వేడుకలు

### శుభాకాంక్షలు తెలిపిన నాయకులు కార్యకర్తలు

**హిందూపురం రూరల్ మేజర్ న్యూస్:-** స్థానిక పట్టణం లోని వైసీపీ కార్యాలయంలో వైసీపీ నియోజకవర్గ ఇన్చార్జ్ దీపిక వేణు రెడ్డి ల వివాహ వార్షికోత్సవం పార్టీ నాయకులు అభిమానుల మధ్య గురువారం ఘనంగా జరుపుకున్నారు. నియోజకవర్గ పార్టీ శ్రేణులు నాయకులు కార్యకర్తలు అభిమానులు దీపికా వేణు రెడ్డిలకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ పరిధిలో 7 వ వార్డు వైసీపీ ఇంచార్జ్ అయుబ్ బేగ్ , పట్టణ కమిటీ సభ్యులు షేక్ బాబ్జాన్ సయ్యద్ ఇనై ఉల్లా , దీపిక వేణు రెడ్డి లకు పుష్పగుచ్చం అందజేసి వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.



## నూటికి నూరు శాతం నిజాయితీపరుడు

# మా ఎమ్మెల్యే ఎంఎస్ రాజు

**అమరాపురం మేజర్ న్యూస్ జనవరి 29:** మండల కేంద్రంలోని తెదేపా కార్యాలయంలో టిడిపి మండల కన్వీనర్ కృష్ణమూర్తి మరియు మండల తెదేపా శ్రేణులతో కలిసి మా శాసనసభ్యులు ఎమ్మెస్ రాజును విమర్శించే స్థాయి వైకాపా నాయకులకు అర్హత లేదని పత్రికా సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏదో చిన్నపాటి నేటి సమస్య ఉందని రోడ్డుపైకి వచ్చిన సందర్భాన్ని సాకుగా చేసుకుని మా నాయకులు ఎస్ రాజు పై అనుచిత వ్యాఖ్యలు చేయడం మీకు సమంజసం కాదని తెదేప శ్రేణులు మొండిపడ్డారు. నూటికి నూరు శాతం నిజాయితీ, నిబద్ధత కలిగిన నాయకులు మన శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు మరియు మాజీ శాసనమండలి సభ్యులు గుండుమల తిప్పే స్వామి లు అని మండల తెదేపాశ్రేణులు పునరుద్ఘాటించారు. ఇలాంటి మా నాయకులతో కలసి పనిచేయడం మాకు గర్వంగా ఉందని తెలియజేశారు. సాక్షి పేపర్ సాక్షి మీడియా అడ్డం పెట్టుకొని మూడు పదవులు అనుభవిస్తున్నారని ఎద్దేవ చేయడంపై తీవ్రంగా ఖండించారు. మూడు కాకపోతే ఇంకా మూడు పదవులు మా నాయకుడికి వచ్చి తీరుతాయని రాబోవు రోజుల్లో మా ఎమ్మెస్ రాజు వేగాన్ని వైకాపా నాయకులు తట్టుకోలేరని హెచ్చరించారు. గత వైకాపా పాలనలో నియోజకవర్గ వ్యాప్తంగా స్వీపర్ ఉద్యోగానికి కూడా బేరం పెట్టి అమ్ముకున్న విషయాన్ని వైకాపా నాయకులు మర్చిపోయారా అంటూ గుర్తు చేశారు. అలానే వైసిపి నాయకులు స్థానిక ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు చేస్తున్నటువంటి అభివృద్ధి పనులను ఓర్వలేక ఇలాంటి అసత్య ప్రసారాలు చేస్తున్నారన్నారు. ఇలాగే మా నాయకులు ఎమ్మెస్ రాజు మరియు గుండుమల తిప్పే స్వామి పైన ఆరోపణలు చేస్తే రాబోవు రోజుల్లో కఠిన చర్యలు



తీసుకోవడానికి కూడా వెనకాడబోమని హెచ్చరించారు. గత ఐదు సంవత్సరాలు వైసిపి అధికారంలో ఉన్నప్పుడు మడకశిర అభివృద్ధికి నోచుకోని ఆ కాలంలో సాక్షి పేపర్ కనీసం నోరు మెదపలేదు అని గుర్తు చేశారు. నేడు శరవేగంగా అభివృద్ధి పనులు జరుగుతుంటే తాగనీటి సమస్య తీవ్రత ఉంది అని సాక్షి పేపర్లలో సాక్షి టీవీలలో వైసీపీ నాయకులు రోడ్లు పైన కూర్చొని నిరసన వ్యక్తం చేయడం హాస్యాస్పదంగా ఉంది అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 18 నెలల్లో 216 త్రాగునీటి బోర్లను వేయించిన ఘనత మా నాయకులు మా కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని గుర్తు చేశారు. రాబోవు రోజుల్లో కూడా పారిశ్రామికంగా రైతుల అభివృద్ధి సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్న సంగతి తెలుసుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో తెదేపా జిల్లా ఉపాధ్యక్షులు కే నరసింహమూర్తి, జడ్పిటిసి స్వర్గ నరసింహమూర్తి, టిడిపి మాజీ మండల కన్వీనర్ శివ రుద్రప్ప, ప్రధాన కార్యదర్శి నాగరాజు, మాజీ సర్పంచులు చంద్రశేఖర్ గౌడ్, శకునప్ప, సింగల్ విండో డైరెక్టర్ దాదు, క్లస్టర్ కన్వీనర్ నవీన్, నియోజకవర్గ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు చెన్నప్ప టిడిపి సీనియర్ నాయకులు జయ కుమార్, మద్దనకుంట రఘు, డీలర్ సంఘం ఉపాధ్యక్షుడు హనుమంతరాయ, సోషల్ మీడియా భరత్ కుమార్, నాయకులు తదితరులు భారీగా పాల్గొన్నారు.

## హత్య కేసును

# చేదించిన పోలీసులు

### – నిందితుడు ఈరెగౌడ్ అరెస్ట్



మడకశిర, మేజర్ న్యూస్: మండల పరిధిలోని బి రాయపురం గ్రామంలో అన్నను చంపిన తమ్ముడు ఈరే గౌడును పోలీసులు గురువారం అరెస్టు చేశారు. రాధాకృష్ణ భార్య భాగ్యమ్మ ఫిర్యాదు మేరకు మడకశిర పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేశారు. ముద్దాయి ఈరేగౌడ్, వయస్సు 46 బి.రాయాపురం గ్రామం, మడకశిర మండలం ఇతన్ని గురువారం మధ్యాహ్నం, గొల్లపల్లి క్రాస్ వద్ద పోలీసులు అరెస్టు చేశారు. నిందితుడి నుండి వేట కొడవలిని అదేవిధంగా ద్విచక్ర వాహనాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక పట్టణంలో ఉన్న పోలీస్ స్టేషన్ వద్ద పోలీస్ అధికారులు గురువారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పెనుగొండ డిఎస్పి నరసింగప్ప మాట్లాడుతూ, మండల పరిధిలోని బి.రాయపురం గ్రామస్తుడు రాధాక్రిష్ణకు అదే గ్రామ పొలాలలో కళ్యామాను దిన్నె ఏరియాలో వ్యవసాయ భూమి కలదు. రాధాక్రిష్ణ భూమిలో రాధాక్రిష్ణ, అతని దాయాది ఈరేగౌడ్ కలిసి దాదాపు 10 సంవత్సరముల క్రితం బోరు బావి వేసినారు. ఆ బోరుబావి కై సుమారు ఒక లక్ష రూపాయలు ఖర్చు కాగా, అందులో రాధాక్రిష్ణ ఒక 50 వేల రూపాయలు, ఈరేగౌడ్ ఒక 50 వేల రూపాయలు ఖర్చు పెట్టారు.. తరువాత ఆ బోర్ బావి విషయంలో ఇరువురికి తగాదాలు ఏర్పడడంతో, ఆ విషయంలో ఈరేగౌడ్ రాధాక్రిష్ణ తో తరచుగా గొడవ పడుతూ ఉండేవాడు.. ఈ విషయంలో గ్రామస్తులు పంచాయతీ చేసి ఈరేగౌడ్ కు 50 వేల రూపాయలు వాపసు ఇవ్వమని, బోరును రాధాక్రిష్ణనే వాడుకోమని గ్రామస్తులు చెప్పి సమస్యను పరిష్కరించడంతో రాధాక్రిష్ణ 50 వేల రూపాయలను ఈరేగౌడ్ కు తిరిగి ఇచ్చాడు. బోరును రాధాక్రిష్ణ ఒక్కడే వాడుకుని బోరు నీళ్ళను తన పక్క పొలాల రైతులకు వదులుతూ ఉండేవాడు.. ఈరేగౌడ్ త్రాగుట, తిరుగుట, పేకాట ఆడుతూ తన జల్సా ఖర్చులకు డబ్బులు లేక మరియు తన కొడుకు ఎంబిబిఎస్ చదవడానికి ఫీజు డబ్బులు ఇబ్బంది అయ్యి డబ్బుల కోసం ఇబ్బంది పడుతూ ఉండేవాడు. అందుకు ఈరేగౌడ్ తనకు ఇంకా బోరు డబ్బులు ఇవ్వాలి అని రాధాక్రిష్ణను తరచూ అడిగి వేధించేవాడు. 'డబ్బులు ఇవ్వకపోతే నిన్ను చంపుతాను' అని రాధాక్రిష్ణను తరచూ బెదిరిస్తూ ఉండేవాడని, ఇదిలా ఉండగా ఈరేగౌడ్ రాధాక్రిష్ణ ను చంపి, ఆ బోరును తిరిగి తానే వాడుకోవాలని పథకం వేసి సమయం కోసం ఎదురు చూస్తూ ఉండి, 25వ తేదీ ఉదయం 10.00 గంటలకు తన మోటార్ సైకిల్ లో బి రాయాపురం గ్రామానికి దగ్గరలో ఉన్న హరేసముద్రం గ్రామానికి పోయి, కొలిమి సంజీవమ్మ వద్ద ఒక పదునైన ఇనుప కొడవలిని కొనుక్కొని వచ్చి, అదే రోజు సుమారు ఉదయం 10.30 గంటలకు రాయాపురం గ్రామంలో రాధాక్రిష్ణ ఇంటి వద్దకు పోయి, రాధాక్రిష్ణ భార్య భాగ్యమ్మతో నీ భర్త రాధాక్రిష్ణ ను నరికి చంపుతాను అని చెప్పి, ఈరేగౌడ్ తన మోటార్ సైకిల్ బ్యాగ్ లో కొడవలినీ పెట్టుకుని రాధాక్రిష్ణ పొలం వద్దకు పోయి, రాధాక్రిష్ణ తో గొడవ పడి నరుకుటకు పోయినప్పుడు రాధాకృష్ణ భయపడి ఈరేగౌడ్ ఎడమ చేతి చూపుడు వేలిని కొరికి, అతనిని క్రిందకు పడేయగా, వెంటనే ఈరేగౌడ్ రాధాక్రిష్ణ ను మెడ పైన, ఎడమ భుజం పైన మరియు ఎడమ చేతి మణికట్టు వద్ద విచక్షణారహితంగా, క్రూరంగా కొడవలితో దాడి చేయగా రాధాకృష్ణ తీవ్ర గాయాలతో అధిక రక్తస్రావం కారణంగా అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ విషయంలో రాధాక్రిష్ణ భార్య భాగ్యమ్మ ఫిర్యాదు మేరకు మడకశిర పిఎస్ లో కేసు నమోదు చేసి, నిందితుడు ఈరే గౌడ్ ను గురువారం పోలీసులు అరెస్టు చేశారు. ఈ హత్య కేసులో మహిళా ఎస్సైలావణ్య గ రిజిస్టర్ చేసి, తదుపరి విచారణ ను మడకశిర ఇన్చార్జ్ అయిన మడకశిర సర్కిల్ సిఐ సిఐ.రాజ్ కుమార్ చేపట్టి విచారణ చేసి తర్వాత మడకశిర ఇన్స్పెక్టర్ సుబ్రమణ్యం విచారణ చేసినారు. ఈ కేసులో త్వరితగతిన పురోగతి సాధించి నిందితుడిని అరెస్టు చేయడంతో స్థానిక పోలీస్ అధికారులను ఎస్పీ సతీష్ కుమార్ అభినందించారు.



## అమ్మవారిశాలను శుద్ధిచేసి.. ప్రత్యేక పూజలు



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** హిందువుల పవిత్రమైన తిరుపతి వెంకటేశ్వర స్వామి లడ్డులో కల్తీ నెయ్యి కలిసిందని కోర్టు నిర్ధారించడంతో.. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ ఆత్మకూరు మండల కేంద్రంలోని కన్యకా పరమేశ్వరి దేవాలయంలో టిడిపి మండల కన్వీనర్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు అమ్మవారి శాలను శుద్ధిచేసి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గత ప్రభుత్వం తిరుమల తిరుపతి దేవస్థానంలో లడ్డు తయారీలో గత ప్రభుత్వం లో జరిగిన దోషాన్ని తొలగించాలని రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని కూటమి ప్రభుత్వం తలపెట్టిన అన్ని కార్యాలు దిగ్విజయంగా నెరవేరాలని పూజలు నిర్వహించారు.

## ఘనంగా ఎస్సార్సీ చైర్మన్ పుట్టినరోజు వేడుకలు



**కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్ :-** అనంతపురం పట్టణంలోని ఎస్సార్సీ కార్యాలయంలో కళ్యాణదుర్గం శాసనసభ్యులు అమిలినేని సురేంద్ర బాబు ఆత్మీయ మిత్రుడు, బావమరిది, స్నేహశీలి, అందరిని ఆప్యాయంగ పలకరించే వ్యక్తి, ఎస్సార్సీ సంస్థను ముందుండి నడిపిస్తున్న నాయకుడు, ఎస్సార్సీఐడీపీఎల్ చైర్మన్ ముత్తినేని రాజగోపాల్ పుట్టినరోజు సందర్భంగా దేవినేని వెంకటేష్ , దేవినేని ధర్మతేజ వారి మిత్రులు, కార్యాలయ సిబ్బంది సమక్షంలో కేక్ కట్ చేసి వేడుకలు ఘనంగా నిర్వహించారు, రాజగోపాల్, ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో చేసుకోవాలని సుఖసంతోషాలతో ఎల్లప్పుడూ నవ్వుతూ ఉండాలని మనసారా కోరుకుంటూ అందరికి స్వీట్ పంచిపెట్టారు.



## శివాజీ మహారాజ్ విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ

హిందూపురం మేజర్ న్యూస్:- పట్టణంలోని మేళాపురం సర్కిల్ దగ్గరలో గురువారం భరతమాత ముద్దుబిడ్డ ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహం ఏర్పాటుకు భూమి పూజ నిర్వహించారు. బిజెపి రాష్ట్ర నాయకులు చలపతి ఆధ్వర్యంలో హిందూ సంఘాల నాయకులు, కూటమి నాయకులు విగ్రహ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. వేదమంత్రాలు నడుమ శివాజీ విగ్రహ ప్రతిష్టాపనకు భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. పురంలో శివాజీ విగ్రహాన్ని ప్రతిష్టించడం పట్ల హిందూ సంఘాల నేతలు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో హిందూ సంఘాల నేతలతో పాటు ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బార్ పాలసీ 2025,2028లో భాగంగా అనంతపురం, సత్యసాయి జిల్లాల్లో
# తొమ్మిది బార్లకు నోటిఫికేషన్

అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 2025,2028 బార్ పాలసీ ప్రకారం అనంతపురం జిల్లా మరియు సత్యసాయి జిల్లాల్లో మొత్తం తొమ్మిది బార్లకు దరఖాస్తులు ఆహ్వానిస్తూ నోటిఫికేషన్ విడుదలైంది. జిల్లా ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో గెజిట్ జారీ చేసి దరఖాస్తుల స్వీకరణ ప్రారంభించారు. అనంతపురం జిల్లాలో మొత్తం ఏడు బార్లకు గెజిట్ విడుదలైంది. ఇందులో అనంతపురం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మూడు బార్లు, గుంతకల్లు మున్సిపాలిటీలో రెండు బార్లు, తాడిపత్రి మున్సిపాలిటీలో ఒక బార్, రాయదుర్గం మున్సిపాలిటీలో ఒక బార్‌కు దరఖాస్తులు ఆహ్వానించారు. అదే విధంగా సత్యసాయి జిల్లాలో ధర్మవరం మున్సిపాలిటీ పరిధిలో రెండు బార్లకు గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసి దరఖాస్తులు స్వీకరించనున్నట్లు ఎక్సైజ్ అధికారులు తెలిపారు.

దరఖాస్తుల స్వీకరణకు చివరి తేదీ ఫిబ్రవరి 4గా నిర్ణయించారు. జిల్లాలోని అన్ని ఎక్సైజ్ స్టేషన్లలో దరఖాస్తులు స్వీకరించబడతాయని తెలిపారు. బార్ల కేటాయింపుకు సంబంధించిన లాటరీ ప్రక్రియ ఫిబ్రవరి 5న నిర్వహించనున్నారు.అనంతపురం జిల్లాకు సంబంధించిన బార్ల లాటరీ ప్రక్రియ జిల్లా ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి కార్యాలయం, విద్యుత్ నగర్ సర్కిల్ వద్ద జరగనుండగా, సత్యసాయి జిల్లాకు సంబంధించిన లాటరీ ప్రక్రియ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించనున్నారు. ప్రతి దరఖాస్తుకు ఐదు లక్షల రూపాయల అప్లికేషన్ రుసుం చెల్లించవలసి ఉంటుందని తెలిపారు. ఈ రుసుమును డిమాండ్ డ్రాఫ్ట్ లేదా చలానా రూపంలో ఆన్లైన్ లేదా ఆఫ్లైన్ విధానంలో చెల్లించవచ్చని స్పష్టం చేశారు. ప్రతి బార్‌కు లాటరీ విధానంలో ఎంపిక జరగాలంటే కనీసం నాలుగు దరఖాస్తులు నమోదు కావలసి ఉంటుందని అధికారులు తెలిపారు. మరిన్ని వివరాలకు సంబంధిత జిల్లా ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి కార్యాలయం లేదా సమీప ఎక్సైజ్ స్టేషన్‌ను సంప్రదించాలని సూచించారు.

విద్యుత్ ఉద్యోగుల క్యాలెండర్ ఆవిష్కరణ

## క్యాలెండర్ను ఆవిష్కరించిన
# విద్యుత్ శాఖ ఎస్ ఈ శేషాద్రి శేఖర్
### ఉద్యోగుల పక్షాన 1104 యూనియన్ కీలకం



అనంతపురం టౌన్ మేజర్ న్యూస్: విద్యుత్ శాఖ ఉద్యోగుల 1104 యూనియన్ విద్యుత్ ఉద్యోగుల క్యాలెండర్ విద్యుత్ శాఖ ఎస్ ఈ శేషాద్రి శేఖర్ గురువారం సాయంత్రం ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగుల పక్షాన 1104 విద్యుత్ ఉద్యోగుల యూనియన్ పోరాటాలు ఎంతో స్ఫూర్తిదాయకమని ఆయన తెలిపారు ఈ సందర్భంగా ఆయన వారికి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విజిలెన్స్ సిఐ విశ్వనాథ చౌదరి ఏవో రాజశేఖర్ ఎస్ ఏ ఓ రవికుమార్ జిటి శ్రీనివాసులు రవీంద్రారెడ్డి పరమేష్ వెంకటేశ్వర రెడ్డి ముత్తు అక్రమ్ తదితరులు పాల్గొన్నారు

## రోడ్డు భద్రతే ధ్యేయంగా జిల్లా వ్యాప్తంగా డ్రైవర్లకు సంక్షేమ, అవగాహన కార్యక్రమాలు

అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్. ప్రజల భద్రత, సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా చేసుకొని రోడ్డు భద్రతా మిషన్‌లో భాగంగా జిల్లా వ్యాప్తంగా విస్తృత స్థాయిలో డ్రైవర్లకు సంక్షేమ మరియు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లా పోలీసు శాఖ ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలో ఈ కార్యక్రమాలు ఒకేసారి చేపట్టారు. ఈ కార్యక్రమాలలో భాగంగా ఆటో, ట్యాక్సీ, లారీ తదితర వాణిజ్య వాహనాల డ్రైవర్ల కోసం ఉచిత కంటి పరీక్ష శిబిరాలు ఏర్పాటు చేశారు. అవసరమైన డ్రైవర్లకు యూనిఫాం పంపిణీ చేసి, వారి సంక్షేమానికి తోడ్పాటు అందించారు. ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించేందుకు వివిధ ప్రాంతాలలో కమ్యూనిటీ సమావేశాలు నిర్వహించారు. ముఖ్య కూడళ్లు, ఆర్టీసీ బస్టాండ్లు, జనసంచారం





అధికంగా ఉండే వాణిజ్య సముదాయాలు, మార్కెట్లు, ప్రజా ప్రదేశాలలో ఈ సమావేశాలు జరిగాయి. అలాగే పాఠశాలలు, కళాశాలల్లో ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన విద్యార్థుల తల్లిదండ్రులతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా అవగాహన కల్పించారు. ఈ అవగాహన కార్యక్రమాలలో రోడ్డు భద్రతా నిబంధనలు పాటించి సురక్షిత ప్రయాణం చేయాలని పోలీసులు సూచించారు. మైనర్ డ్రైవింగ్ ప్రమాదాలు, హెల్మెట్ మరియు సీట్‌బెల్ట్ వినియోగం అవసరం, ట్రిపుల్ రైడింగ్ వల్ల కలిగే అనర్థాలు, పాఠశాలలు మరియు కళాశాలల వద్ద ఆటోల్లో అధిక లోడ్ ప్రయాణం వల్ల వచ్చే ప్రమాదాలపై ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమాల ద్వారా ప్రజల్లో రోడ్డు భద్రతపై చైతన్యం పెంపొందించి, రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నట్లు పోలీసులు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన ఈ అవగాహన కార్యక్రమాలకు ప్రజల నుంచి మంచి స్పందన లభించింది.

## సురక్షిత ప్రయాణమే కుటుంబ సంతోషానికి మార్గం

### సింగనమల సర్కిల్ ఇన్స్పెక్టర్ జి. కౌలుట్లయ్య 'హైదరాబాద్ ఇంగ్లీష్ మీడియం స్కూల్'లో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం





గార్లదిన్నె మేజర్ న్యూస్: సురక్షిత ప్రయాణమే కుటుంబ సంతోషానికి మార్గం అన్ని సింగనమల సిఐ జి. కౌలుట్లయ్య సూచించారు. లోలూరు క్రాస్ వద్ద టయోటా షోరూం ఎదురుగా ఉన్న 'హైదరాబాద్ ఇంగ్లీష్ మీడియం స్కూల్'లో గురువారం 'రోడ్డు భద్రత.. మా భాధ్యత' కార్యక్రమం నిర్వహించారు. అనంతపురం జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాల మేరకు సింగనమల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జి. కౌలుట్లయ్య 'హైదరాబాద్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ యాజమాన్యానికి' సిబ్బందికి రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐకార్యక్రమం నిర్వహించారు కౌలుట్లయ్య మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు అప్రమత్తతతో ప్రతి ఒక్కరూ ప్రయాణాలు సాగిస్తే ప్రమాదాల సంఖ్య తగ్గుముఖం పడుతుందని అన్నారు. ప్రతి రోజు స్కూల్‌కు వచ్చే వారు తప్పనిసరిగా రోడ్డు భద్రత నియమాలు పాటించాలని సిఐ కౌలుట్లయ్య సూచించారు. రెండు చక్రాల వాహనాలు నడిపే వారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని తెలిపారు. నాలుగు చక్రాల వాహనాలు నడిపే వారు సీటుబెల్ట్ ధరించాలి కోరారు. అధిక వేగం మానుకోవాలని పేర్కొన్నారు. స్పీడ్ బ్రేకర్లు, మలుపులు, ప్రమాదకర ప్రాంతాల్లో ప్రత్యేక జాగ్రత్తలు పాటించాలని . ఈ సందేశాన్ని అందరికీ తెలియజేయాలనే ఉద్దేశంతో 'హైదరాబాద్ ఇంగ్లీష్ మీడియం స్కూల్' యాజమాన్యం ఇలాంటి మంచి కార్యక్రమాల నిర్వహణకు ముందుకు రావడం సంతోషంగా ఉందని 'హైదరాబాద్ ఇంగ్లీష్ మీడియం స్కూల్' యాజమాన్యం నికి కృతజ్ఞతలు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో హైదరాబాద్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ జి.ఎం రామ సుబ్బారెడ్డి, సి.ఏ.ఓ ప్రతాప్ రెడ్డి, ఏ.జి.ఎం. శంకర్ నారాయణ, ప్రిన్సిపాల్ ఉమా, పాఠశాల బోధన బోధనేతర సిబ్బంది ఈ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజుపై
# అనిచిత వ్యాఖ్యలు సరికాదు

### – ఈరలక్కప్ప పై మండిపడ్డ తెదేపా నాయకులు.

మడకశిర, మేజర్ న్యూస్ : కూటమి ప్రభుత్వంలో ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో జరుగుతున్న నియోజకవర్గ నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులను చూసి ఓర్వలేక ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు పై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నావని ఇది సరికాదని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కుంచిటిగా వక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక పట్టణంలో ఉన్న ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గురువారం నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జరిగిన అభివృద్ధి కార్యక్రమాల గురించి గతంలో మీ వైసీపీ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు జరిగిన అభివృద్ధికి బహిరంగ చర్చకు మేము సిద్ధంగా ఉన్నామన్నారు. వైఎస్ఆర్సిపి నియోజకవర్గ సమన్వయకర్త ఈరల కప్ప స్థానిక ఎమ్మెల్యే, తెదేపా జిల్లా అధ్యక్షులు ఎమ్మెస్ రాజపై చేసిన అనుచిత వ్యాఖ్యలను వారు తీవ్రంగా ఖండించారు.. మడకశిర నియోజకవర్గంలో సాక్షి పత్రికలో వచ్చిన కథనం మరియు సాక్షి విలేఖరి గత వైసీపీ ప్రభుత్వంలో అప్పటి వైసిపిఎమ్మెల్యే కు అనుకూలంగా వ్యవహరించడం వాస్తవమన్నారు., అప్పటి వైసీపీ ఎమ్మెల్యే సాక్షి విలేఖరితో డబ్బులు అడిగితే అదే సాక్షి మీడియా కి చెందిన విలేకరి ఫోన్పే ద్వారా డబ్బులు వేయించుకొని అప్పటి వైసీపీ ఎమ్మెల్యేకి ఇచ్చినది వాస్తవమని, అతను పోలీస్ స్టేషన్ లో కూడా కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వంలో ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు ఆధ్వర్యంలో మడకశిర నియోజకవర్గంలో అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు జరుగుతుంటే అది చూసి ఓర్వలేక నియోజకవర్గంలోని ప్రజలందరూ తెలుగుదేశం పార్టీ వైపే ఉంటారని ప్రజల్లో విలువలు కోల్పోతామని,, కనుమరుగైపోతామని అభద్రతాభావంతో ఈరోజు వైసిపి నాయకులు మాట్లాడడం మంచిది కాదన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో రైతులకు ట్రాన్స్ఫార్మర్ లు మంజూరు చేయాలంటే మీరు డబ్బులు కప్పం




కట్టించుకొని రైతులకు ట్రాన్స్ఫార్మర్ ఇవ్వడం జరిగిందని, కానీ కూటమి ప్రభుత్వంలో చేసుకున్న అర్హులైన ప్రతి రైతులందరికీ ఉచితంగా ట్రాన్స్ఫార్మర్లను పంపిణీ చేయడం జరిగిందన్నారు.. పదివేల మందికి ఇళ్ల పట్టాలను మంజూరు చేయించడం జరిగిందని, గత వైకాపా ఐదేళ్ల పాలనలో ఒక మీటరు తారు రోడ్డు వేయ లేదన్నారు. అధ్వానంగా గుంతల మయమైన రోడ్లను కూటమి ప్రభుత్వంలో శరవేగ వేయడం జరిగిందన్నారు. ఈర లక్కప్ప నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలన్నారు. మా నాయకుని నాలుక కోస్తాను అని అనవసరమైన మాటలు ఇంకొకసారి మాట్లాడితే తీవ్రమైన పరిణామాలు కఠిన చర్యలు ఉంటాయి జాగ్రత్తగా మాట్లాడాలని సూచిస్తున్నాము. గతం మీ వైసీపీ పార్టీ పరిపాలనలో మీడియా ద్వారా మాట్లాడిన కేసులు పెట్టించే మీరు. టిడిపి నాయకుల పై అనేక అక్రమ కేసులు బనయించిన మీరు సుపరిపాలనే ధ్యేయంగా కక్ష సాధింపు లేకుండా కేవలం నియోజకవర్గం అభివృద్ధి చెందే విధంగా మా నాయకులు పరిపాలన సాగిస్తున్నారు ఇది గుర్తుపెట్టుకోవాలన్నారు.. నాడు నేడు ద్వారా మడకశిర లో 750 బస్తాల సిమెంట్ ను మీ వైసీపీ ఎమ్మెల్యే అవినీతికి పాల్పడితే దాని మూలంగా అధికారులు చర్యలకు బలి కావడం జరిగిందన్నారు. ఇది నీకు కనపడలేదా లక్కప్ప. అప్పుడు నువ్వు ప్రత్యక్ష రాజకీయాల్లో ఉంటేనే కదా నీ అక్రమ మద్యం వ్యాపారంలో నువ్వు బిజీగా ఉండి అదృష్టవశాత్తు లక్కు తగిలి ఎమ్మెల్యే అభ్యర్థి అవకాశం వచ్చిన మాత్రాన నీకు ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే సహించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కుంచిటిగా వక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ, సింగిల్ విండో అధ్యక్షులు నరేష్ కన్నా, మండల తెదేపా అధ్యక్షుడు నాగరాజు, నాయకులు పాల్గొన్నారు.

బసివినీలకు గ్రీవెన్స్కు హాజరు పరిచేందుకు

# బాధ్యత వహించండి

ఎంపీడీవో

**గుమ్మగట్ట,మేజర్ న్యూస్:** కళ్యాణ్ దుర్గం రెవెన్యూ డివిజన్లో జరిగే బసవీణీలు డ్రైవ్ కార్యక్రమానికి మండలంలోని పంచాయతీ కార్యదర్శులు బాధ్యత వహించాలని ఎంపీడీవో జయ రాములు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గుమ్మగట్ట మండలంలో పనిచేయుచున్న పంచాయితీ అభివృద్ధి అధికారులు శుక్రవారం ఉదయం 10.00 గంటల కు కళ్యాణ దుర్గం రెవెన్యూ డివిజనల్ కార్యాలయము నందు బసవినీలకు స్పెషల్ గ్రీవెన్స్ నిర్వహిస్తున్నట్లు వివరించారు. కావున పంచాయతీ అభివృద్ధి కారులు సంబంధిత గ్రామము నందు బసీవినీల కు సమాచారం అందించాలన్నారు ఇందులో భాగంగా గ్రామాల్లో దండోరా వేయించి సమాచారం ప్రకటించాలని కోరారు.

# 12సార్లు ఉత్తమ సేవా వార్డు పొందిన సిఐ...

పోలీస్ శాఖ విధులు అంకితభావంతో సిఐ నీలకంటేశ్వర్

సీఐ నీలకంటేశ్వర్ కు ఘన సన్మానం చేసిన ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్



కళ్యాణదుర్గం రూరల్ మేజర్ న్యూస్ : పోలీస్ శాఖలో విధి నిర్వహణలో 12 సార్లు అత్యధిక ఉత్తమ అవార్డులు పొందిన రూరల్ సీఐ నీలకంటేశ్వర్ కు ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్ధే నాయక్, వారి బృందం ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దె నాయక్ మాట్లాడుతూ.. ప్రజాసేవే పరమవదిగ పనిచేస్తున్న రూరల్ సీఐ నీలకంటేశ్వర్ సేవలను ఉన్నతాధికారులు గుర్తించి 12సార్లు ఉత్తమ సేవా అవార్డులు పొందిన సిఐ కు సన్మానించడం ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ కు గర్వకారణమన్నారు. జిల్లా అధికారులకు, ప్రజా ప్రతినిధులకు, ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి పోలీస్ వృత్తిని దైవంగా భావించి అంకిత భావంతో పనిచేసినందుకు జిల్లా యంత్రాంగం గుర్తించి 12 సార్లు ఉత్తమ అవార్డులు సీఐ పొందడం పోలీస్ వ్యవస్థకు గర్వకారణమని ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దె నాయక్ హర్షం వ్యక్తం చేశారు. ఉత్తమ అవార్డు పొందడానికి ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు, జిల్లా అధికారులు సీఐ నీలకంటేశ్వర అత్యుత్తమ సేవలను గుర్తించి జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ చేతులు మీదుగా అవార్డు అందుకున్నందుకు సీఐకు ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ ఘన సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సీఐ నీలకంటేశ్వర మాట్లాడుతూ... జిల్లా ఎస్పీ జగదీష్, కళ్యాణదుర్గం డిఎస్పి రవిబాబు వారి కృషితో పోలీసు ఉద్యోగాన్ని ఇష్టంగా, దైవంగా పనిచేసినందుకు జిల్లా యంత్రాంగం, ప్రజలు ప్రజాప్రతినిధులు సహకారాలతో సేవలు చేస్తున్న నన్ను జిల్లా యంత్రాంగం గుర్తించి 12సార్లు ఉత్తమ అవార్డులు ఇవ్వడం గర్వకారణమని, జిల్లా అధికారుల కృషితో ఉత్తమ సిఐగా మెప్పు పొందానని, జిల్లా యంత్రాంగానికి, డీఎస్పీ రవి బాబుకు సీఐ నీలకంటేశ్వర కృతజ్ఞతలు తెలిపి, ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ సేవలు నియోజకవర్గంలో అభాగ్యులకు సేవలందించి, అధికారులు ప్రజలు ప్రజాప్రతినిధులు మన్నులను పొందిన ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్ కు సీఐ కృతజ్ఞతలు తెలిపారు.

రోడ్డు భద్రతపై

# విస్తృత అవగాహన

ఉరవకొండ సిఐ మహానంది, ఎస్సై జనార్ధన్ నాయుడు

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** రోడ్డు భద్రతపై ఉరవకొండ సిఐ మహానంది, ఎస్సై జనార్ధన్ నాయుడు విస్తృత అవగాహన కల్పిస్తున్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా సర్కిల్ పరిధిలో అన్నిచోట్ల అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. సీఐ మహానంది ఎస్సై జనార్దన్ నాయుడు, పోలీస్ సిబ్బందితో కలిసి గురువారం ఆటో డ్రైవర్లకు సమావేశం ఏర్పాటు చేసి రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కల్పించారు.



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎస్సై జనార్ధన్ నాయుడు




ఆటో డ్రైవర్లకు యూనిఫామ్ అందజేస్తున్న సీఐ మహానంది

పరిమితికి మించి ప్రయాణికులను తరలించరాదని సూచించారు. ప్రతి ఒక్కరూ లైసెన్స్ కలిగి ఉండాలని, మద్యం సేవించి ఆటో నడప రాదని హెచ్చరించారు. ఆటో డ్రైవర్లకు ఉచితంగా కొత్త యూనిఫామ్ అందజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ వెంకటస్వామి చౌదరి, డాక్టర్ రాజేష్ నాయక్ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లకు ఉచితంగా కంటి పరీక్షలు చేయించారు. అదేవిధంగా ఎస్సై జనార్దన్ నాయుడు పోలీస్ సిబ్బందితో కలిసి ఎస్.కె ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు రోడ్డు భద్రత నిబంధనలపై దిశా నిర్దేశం చేశారు. తల్లిదండ్రులు బడి పిల్లలకు వాహనాలు నడుపుకుండా జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, నాలుగు చక్రాల వాహనదారులు సీట్ బెల్ట్ లేకుండా ప్రయాణం చేయడం ప్రమాదకరమని సూచించారు. ముఖ్యంగా మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు చర్యలు తప్పవని ఎస్సై జనార్ధన్ నాయుడు హెచ్చరించారు.